ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
25-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 145 పేజీలు : 12 వెల : 8.00

విజయవాడ నడిరోడ్డుపై మహిళ దారుణ హత్య 2లో

మణిపూర్‌లో మంత్రి ప్రైవేటు గోదాము దగ్ధం



# రష్యాలో తిరుగుబాటు!

**అధ్యక్షుడు పుతిన్‌కు ఎదురుతిరిగిన ప్రైవేటు మిలిటరీ కంపెనీ చీఫ్ ప్రిగోజిన్**

**పలు మిలటరీ స్థావరాలు స్వాధీనం**

**మాస్కో, జూన్ 24:** ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించి తనదారికి తెచ్చుకు నేందుకు వినియోగించిన ప్రైవేటు సైన్యమే ఇపుడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఎదురుతిరిగింది. దీనితో పుతిన్ ఇపుడు తనవేలితో తానే కంటినిపొడుచుకున్నట్లుగా మారింది. రష్యాఅధ్యక్షుడు పెంచి పోషించిన వాగ్నార్‌ప్రైవేటు మిలిటరీ కంపెనీ చీఫ్ ఏకంగా రష్యా మిలిటరీ ప్రభుత్వంపై తిరుగు బాటును ప్రకటించారు. ఉక్రెయిన్ ప్రధాన నగరాలను స్వాధీనం చేసుకోవడంలో కీలకంగా పనిచేసిన వాగ్నార్‌సైన్యం తమకు సరైన ఆయుధ సామగ్రి, ≫4

# వైద్య పోస్టుల భర్తీకి చర్యలు

## ● ప్రజలకు విస్తృత సేవలు అందుబాటులోకి ● ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ.జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఆస్ప త్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయడానికి ప్రత్యేక కార్యచరణను చేపట్టింది. సిఎం వైఎస్ జగన్ వైద్యరంగంలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చారు. వైద్యం విషయంలో ప్రజలకు ఎప్పటికప్పుడు విస్తృత సేవలు అందుబాటులో ఉండాలని సిఎం జగన్ అధికారులకు మౌలికాదేశాలు జారీ చేసారు. ఈ సేవలకు ఎక్కడా అంతరాయం ఉండకూడదని సిఎం జగన్ అధికారులకు స్పష్టం చేసారు.గ్రామీణ స్థాయి నుంచి ఇంటి ముంగిటనే వైద్యసేవలు అందించాలని సిఎం జగన్ నిర్ణయం అందులో భాగంగానే విలేజీ క్లినిక్కులు ఏర్పాటు చేసారు.ఈ క్రమంలోనే వైద్యసేవలు నేరుగా ప్రజలకు అందాలంటే ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత ఉండకూడదన్నదే సిఎం జగన్ ఆలోచనా విధానం. అందులో భాగంగానే ఆయన ఎప్పటిక ప్పుడు ఆస్పత్రుల్లో ఖాళీలను గుర్తించి భర్తీ చేయాలని అధికారులను ఆదేశిస్తున్నారు.ఆ క్రమంలోనే వైద్యశాఖలో పోస్టుల భర్తీ కోసం ప్రత్యేకంగా ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు (ఎంఎస్ఆర్‌బి)ని ఏర్పాటు చేసారు.

ఈబోర్డుకు ప్రధానకార్యదర్శి చైర్మన్‌గా ఉంటారు, మెంబరు సెక్రటరీగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, మరో మెంబర్ జాయింట్ డైరెక్టర్‌గా వ్యవహ రిస్తారు. సమాచార,పౌరసంబంధాల శాఖ నుంచి లభించిన వివరాలను అనుసరించి ఈ బోర్డు కార్యకలపాలు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సిఎం జగన్ అధికారులకు వెల్లడించారు. డీహెచ్, ఏపీవీవీపీ, డిఎంఇ పరిధుల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్(సిఎఎస్),సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు (సిఎఎస్ఎస్), అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను రాష్ట్ర స్థాయిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో భర్తీ చేస్తారు.పదోన్నతుల ద్వారా డిప్యూటీ సివిల్ సర్జన్, సివిల్ సర్జన్, అసోషియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తుంటారు ఇప్పటి వరకు ఈ ప్రక్రియను సంబంధిత విభాగాధిపతుల కార్యాల యాలద్వారానే చేపడుతున్నారు. ఇకపై ఈ నియా మకాలను బోర్డు చేపడుతుంది. ఇందుకోసం ప్రత్యే కంగా వెబ్‌సైట్‌ను రూపొందించారు. ప్రస్తుతం వెబ్‌సైట్ ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. సెప్టెంబరు 1నుంచి ఈకళాశాలల్లో తరగ ≫2

## పలు జిల్లాల్లో కొత్తగా
# సబ్ డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటు

**భూముల రీసర్వే, పాలన, పౌర సేవలు, రిజిస్ట్రేషన్లు ప్రక్రియ కోసమే**

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని పలు జిల్లాల్లో కొత్తగా సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ కొత్త సబ్ డిస్ట్రిక్‌లను రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోకి వస్తాయి. భూముల రీసర్వే అనంతరం పాలన, పౌర సేవలు, రిజిస్ట్రేషన్లు ప్రక్రియ వేగంగా చేపట్టేలా కొన్ని జిల్లాల్లో ఈ సబ్ డిస్ట్రిక్ట్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.రిజిస్ట్రేషన్లు చట్టం 1908లోని సెక్షన్ 5 ప్రకారం ఈ కొత్త సబ్‌డిస్ట్రిక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.తూర్పు గోదావరి, కర్నూలు, ఏలూరు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, విజయనగరం, కడప, తిరుపతి, శ్రీకాకుళం, నెల్లూరు, పార్వతీపురం ≫2

# జనసేన జెండా ఎగరడం ఖాయం



**పి. గన్నవరంపై ప్రత్యేక దృష్టి: పార్టీ అధినేత పవన్**

**అమలాపురం,జూన్ 24, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేనపార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని,జన సైనికులు గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యత నివ్వకుండా జనసేన లక్ష్యాన్ని సాధిం ≫2

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా
# తేలేకపోయిన జగన్

**విభజన హామీలు విస్మరించిన బిజెపి: పిసిసి చీఫ్ గిడుగు**



శనివారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు

**కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:** విభజన హామీలను విస్మరించిన బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడంలో జగన్ సర్కార్ విఫలమైందని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కమిటీ సమా వేశాలకు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు గిడుగు రుద్ర రాజు హాజరైఅన్నారు. శనివారం స్థానికజిల్లా కాంగ్రెస్ ≫2




సమయానికి పేమెంట్ | ఇంటి వద్దే ఇవేల్యూయేషన్ | ఇబ్బందులు లేని డాక్యుమెంటేషన్

ఇతర వివరాల కోసం స్కాన్ చేయండి

వివరాల కోసం 1800 102 1800కి కాల్ చేయండి | www.marutisuzukitruevalue.com ని సందర్శించండి.

*Black glass on the vehicle is due to lighting effect. Creative visualization. Terms and condition apply.

**VISAKHAPATNAM:** VARUN MOTOR: 9966739777 | **MURALINAGAR:** VARUN MOTOR: 9885555857 | **SRIKAKULAM:** VARUN MOTOR - PEDDAPADU: 8886521999 | **VIZIANAGARAM:** JAYABHERI-BALAJI JUNCTION: 8886662205 | **RAJAHMUNDRY:** SB MOTOR: 9701681124 | VARUN MOTORS: 9885808444 | **KAKINADA:** SB MOTOR: 8886661920 | **JAYABHERI:** 8919907003, 7780636899 | **PENDURTHI:** VARUN MOTOR: 7799224440 | **GAJUWAKA:** VARUN MOTOR: 9642225148.

25-06Pg2exHMNWJQE:Layout 1 6/25/23 12:20 AM Page 1





శనివారం శ్రీనగర్‌లో 'బలిదాన్ స్తంభం' శంకుస్థాపన చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# తేలేకపోయిన జగన్

≫ పార్టీ కార్యాలయంలో సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎపికి ప్రత్యేక హోదా 10 సంవత్సరాల పాటు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశ రథసారధి రాహుల్ గాంధీ నాయకత్వంలో భారతదేశ జూడో యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నదని ఆయన తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని అదే రీతిలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని దీని ప్రభావం ఎపిలో కూడా కచ్చితంగా పడుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు, న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. జగన్ ప్రభుత్వం విఫలం చెందిందని కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్ల జగన్ మెతక వైఖరి అవలంభిస్తోందని విమర్శించారు. ఏపీకి న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు ముయ్యప్పన్, మీడియా ప్రతినిధి తులసిరెడ్డి, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాంధీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు, ఏఐసీసీ సభ్యులు బండి జకరయ్య, బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎస్సీ సత్తార్, మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు, డిసిసి ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి సుమంత్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్, సుశీల్, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు మామిళ్ల బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజవర్గాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటు

≫మన్యం, అనకాపల్లి, చిత్తూరు, కృష్ణా జిల్లాల్లో సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేస్తారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్టాంపులు- రిజిస్ట్రేషన్ల శాఖ తరుపున నోటిఫికేషన్ విడుదల చేసారు.ఈ సబ్‌డిస్ట్రిక్‌లు తక్షణం అమలులోకి వస్తాయి,కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ డిస్ట్రిక్ట్‌లలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటవుతాయని ప్రభుత్వం నోటిఫికేషన్‌లో వివరించింది,కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని కుడా ఉత్తర్వుల్లో పేర్కొంది. నోటిఫికేషన్‌ల్లో పేర్కొన్న గ్రామాలు నుంచి కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌ల పరిధిలోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ సేవల కోసం గ్రామ సచివాలయాల పరిధిని కుడా నోటిఫికేషన్‌లో పేర్కొంది.ప్రభుత్వ తాజా నిర్ణయంతో భూముల రీసర్వే అనంతరం పాలన, పౌర సేవలు, రిజిస్ట్రే షన్ల ప్రక్రియ ఇకపై సతర్వం జరుగుతుంది.ఆ దిశలో ఉత్తర్వులో స్పష్టం చేసారు.

# పోస్టుల భర్తీకి చర్యలు

≫ తులు ప్రారంభమగుతాయన్నారు. విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్టణం,రాజమండ్రి మెడికల్ కాలేజీల్లో ఆగస్టులో సీట్లు భర్తీ ప్రక్రియను చేస్తామన్నారు.కొత్తగా ప్రారంభమయ్యే ఈ అయిదు కాలేజీల నుంచి 750 సీట్లు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక్కటి చొప్పున వైద్యకళాశాల ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సిఎం జగన్ అన్నారు.రాష్ట్రంలో త్వరలో మరో 12కళాశాలలు అందుబాటులోకి రానునా న్నయన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగేళ్లలో వైద్యవిద్యలో పిజి సీట్లును 462కి పెంచినట్లు తెలిపారు.ఒక్కొక్క వైద్య కళాశాల ఏర్పాటుకు రూ.500కోట్లు ఖర్చు పెడుతున్నా మన్నారు.

ఆరోగ్యశ్రీ,104,108 వాహనాలు తదితరంశాలపై ప్రభుత్వం నిరంతరం దృష్టి పెట్టి పనిచేస్తోందన్నారు.ఆరోగ్యశ్రీ పథకం కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.3,336 కోట్లు కేటాయించిందదన్నారు. గత ప్రభుత ్వం కేవలం 1,059 ప్రోసీజర్లుకు మాత్రమే ఈ పథకం వర్తింపచేసిందన్నారు.అయినప్పటికి సేవలు అందించే విషయంలో పూర్తిగా విఫలమైంద న్నారు.తమ ప్రభుత్వం కొత్తగా మరో 2,446 ప్రోసీజర్‌లను చేర్చిందన్నారు.దీంతో ఏకంగా 3,225 ప్రోసిజర్లుకు వైద్యం ఉచితంగా ప్రజలకు అందుతోందన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏడాదికి రూ.1000 కోట్లు వరకు మాత్రమే ఖర్చు చేసేదన్నారు.తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం రూ.3వేలకోట్లుకుపైగా ఖర్చు చేస్తోందన్నారు. అదే విధంగా ఆరోగ్య ఆసరా కోసం రూ.445 కోట్లు,108 వాహనాల నిర్వహణకు రూ.187 కోట్లు, 104 వాహనాల నిర్వహణకు రూ.164 కోట్లు,ఈహెచ్‌ఎస్ కోసం రూ.140 కోట్లు చొప్పున ఖరు ్చ చేస్తోందన్నారు. ఏపీలో 2,061 ఆస్పత్రుల్లో,తెలంగాణాలో 132, కర్ణాటకలో 49, తమిళనాడులో 22 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సా ర్ ఆరోగ్య ఆసరా పథకం దేశంలోఎక్కడా లేదన్నారు.గతంలో ఎన్నడు జరుగునంతగా వైద్యశాఖలో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే 49వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసామని తెలిపారు.వైద్యానికి కావాల్సిన బడ్జెట్ పెంచామన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సె ప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.

రాష్ట్రంలో ఎక్కడ వైద్యసిబ్బంది కొరత ఉందని సమాచారం వచి ్చనా అక్కడ ఆ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు.విలేజీ క్లినిక్ వ్యవస్థ ఎంతగానో ప్రయోజనకర వైద్యసేవలను ప్రజలకు అత్యంత అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తోందన్నారు.రాష్ట్రంలో వంద ఏళ్లకు పూర్వం విశాఖలో తొలి వైద్యకళాశాల ప్రారంభమైందన్నారు.అనంతర కాలంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగేళ్లల్లో 17 వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ప్రజలందరికి మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు వైద్యసేవలు ఇంకా మెరుగ్గా చేయడానికి ఈ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసామన్నారు.కోవిడ్ కాలంలో అద్భుతమైన వైద్యసేవలు అందించారన్నారు.రోగికి సంతృప్తి చెందితే మన జగనన్న ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు.ప్రజలకు ప్రభుత్వాస్పత్రులలో సేవలు పెరిగాయన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రజలకు చాలా ఉపయోగకరంగా చేస్తున్నామని వెల్లడించారు. వైద్యశాలల్లో మెరుగైన సౌకర్యాలు,వైద్య సేవలు కల్పించేందుకు నిత్యం తపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు గొప్పసేవలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం అపర సంజీవనిలా మారిందన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.

24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు.1,149 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు నియా మకంగా పూర్తయిందని అధికారవర్గాల సమాచార మన్నారు. క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న క్యాన్సర్ మరణాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. విశాఖ, తిరుపతి, గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పెట్టాలన్నారు.





మణిపూర్‌లో హింస ఆగకపోవడంతో నిరసనల ప్రదర్శన జరిపిన పలు సంఘాలు

# జనసేన జెండా ఎగరడం ఖాయం

≫ చేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని జనసేనాని పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురంలో పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ ప్రజాప్రతినిధులు,జనసైనికులు,వీర మహిళలతో సమావేశమై దిశానిర్ధేశం చేసారు.మలికిపురం మండలం దిండి రిసార్ట్స్ వద్ద శనివారం సాయంత్రం జరిగిన సమావేశంలో పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యతనివ్వకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.వర్గాలపోరులో పడి జనసేనపార్టీని క్రిందకు లాగవద్దని హితవు పలికారు.పార్టీ అభివృద్ధికి కష్టించి పనిచేసే ప్రతీ జనసైనికుడిని తాను గుర్తిస్తానని పవన్‌కల్యాణ్ తెలిపారు.పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసే ప్రతీ కార్యకర్తకు నన్ను ప్రశ్నించే హక్కు ఉందన్నారు.పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్న పి.గన్నవరం నియోజకవర్గంలో వీర మహిళలు కూడా ఎక్కువగా ఉన్నారని,ఈ నియోజకవర్గం తన వ్యక్తిగత పర్యవేక్షణలో ఉంటుందని పవన్‌కల్యాణ్ జనసైనికులకు హామీనిచ్చారు.

2024లో జరగబోయే ఎన్నికల్లో పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేనపార్టీ జెండా ఎగుర వేస్తుందని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేసారు.వారాహి విజయయాత్రలో బాగంగా శుక్రవారం చేపట్టిన ర్యాలీలో అంబాజీపేట నుండి పి.గన్నవరం వరకు అడుగడుగునా హారతులు పట్టిన వీర మహిళలు,రోడ్డుకిరువైపులా ఉండి ఘనస్వాగతం పలికిన జనసైనికులకు,ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.

# వామపక్ష సీట్ల విషయం త్వరగా తేల్చాలి

## సిఎం కెసిఆర్ అప్పాయింట్‌మెంట్ కోరిన నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్24:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో వామపక్షాల నేతలు చర్చలు జరపాలని నిర్ణయించారు.

ఈనెల 21 మఖ్దూం భవన్‌లో సిపిఐ,సిపిఎం కార్యదర్శులు, ముఖ్యనేతలు సమావేశమై బిఆర్ఎస్‌తో చర్చలు జరపాలని ఏకాభిప్రాయానికి వచ్చారు.ఇందుకుగాను ఆ పార్టీ నేతలు సిఎం అప్పాయింట్‌మెంట్ కోరారు. ఒకటి,రెండు రోజుల్లో అప్పాయింట్‌మెంట్ ఖరారు చేస్తామని సిఎంవో సమాచారం ఇచ్చింది. అప్పాయింట్‌మెంట్ ఖరారు కాగానే ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సిపిఐ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం ఇతర నేతలు భేటీ కానున్నారు. ఎన్నికల్లో ఈ పార్టీలకు కేటాయించే సీట్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని బిఆర్ఎస్‌పై వామపక్ష పార్టీలు ఒత్తిడి తెస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండటంతో సీట్ల విషయం త్వరగా తేల్చాలని,ఆలస్యం చేస్తే మొదటికే మోసం వస్తుందనే భావనలో వామపక్ష నేతలు ఉన్నారు.

# విజయవాడలో నడిరోడ్డుపై మహిళ దారుణ హత్య

**విజయవాడ,జూన్24, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారులోని చనుమోలు వెంకట్రావు ఫ్లైవోవరు వద్ద నడిరోడ్డుపై అత్యంత కిరాతకంగా శనివారం రాత్రి సమయంలో హత్య చేసారు. జక్కంపూడి జెఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీకి చెందిన గోగులు నాగమణి రెండవ కుమార్తెతో అల్లుడికి నడుమ విబేధాలు తలెత్తాయి. ఈ వ్యవహారంలో కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది.ఈ క్రమంలో అత్తమామలపై కక్ష పెంచుకున్న అల్లుడు రాజేష్ పథకం వారితో మాట్లాడాలని ఫ్లైవోవర్ ప్రాంతానికి రావాలని పిలిచాడు. వారు వచ్చిన వెంటనే ద్విచక్ర వాహనంపై ఉన్న మామను నరికేందుకు ఉన్నట్లుండి ఆయనపై దాడికి ప్రయత్నించాడు.దాంతో బండి దిగి పక్కకు పరుగులు తీయగా, మామ అల్లునికి దొర్కకుండా తప్పించుకుని పారిపోయాడు. ఆ తరువాత రాజేష్ భయంతో పరుగులు తీస్తున్న అత్తపై వెంటాడి వేటాడి కత్తితో విచక్షణా రహితంగా దాడిచేసి పొడిచి చంపాడు. ఆమె మరణించిందని తెలుసుకున్న తరువాత ఆమె శవాన్ని కాలితో తన్నుతూ కొద్ది సేపు భయానక వాతావరణం సృష్టించాడు. అక్కడి నుంచి పరారయ్యాడు.ఘటన స్థలికి చేరుకున్న టూటౌన్ కొత్త పేట పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.శవాన్ని విజయవాడ జీజీహెచ్‌కు శవపంచనామా నిమిత్తం పంపించారు. రద్దీగా జనం రాకపోకలు సాగిస్తున్న కూడలిలో ఈ హత్య జరుగుతున్న ఎవ్వరు ప్రతిఘటించడంగాని పోలీసులకు సమాచారం ఇవ్వడంగాని చేయలేదు. హత్య చేస్తున్న వ్యక్తి చూస్తూ పక్క నుంచి సాదాసీదా నడిచివెళ్లినట్లు సమాచారం.

**వారం - వర్జ్యం**

25-6-2023 ఆదివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం

ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర

సప్తమి రా.08-13; పుబ్బ ఉ.07-16

వర్జ్యం మ.03-07 ల 04-51

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్మహూర్తం సా.4-24 ల 5-12

# సింగం కుయిల్ / లాటరీ ఫలితాలు

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:24/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 847265
2nd Prize Rs.7000/- 79649
3rd Prize Rs.3500/-
04669 05493 11904 18983 19038
20425 28301 32886 41139 47802
4th Prize Rs.200/-
2842 3599 4228 5396 5729 6696 7073
7182 8167 8396
5th Prize Rs.100/-
2666 3586 4045 5209 6330 6540 8380
8641 9454 9823
6th Prize Rs.50/-
0116 1379 2698 4199 5691 7886 8687
0128 1479 2722 4336 5774 7890 8822
0363 1480 2745 4405 5780 7905 8916
0423 1492 3124 4452 5929 7914 8929
0501 1829 3130 4458 6339 7926 9129
0502 1851 3157 4541 6472 7994 9478
0860 1997 3159 4553 7044 8048 9514
0936 2090 3270 4683 7100 8069 9525
0952 2253 3300 4692 7312 8115 9880
1075 2437 3313 4806 7313 8165 9908
1089 2451 3469 4837 7372 8182
1169 2553 3843 5373 7472 8235
1228 2580 3949 5554 7622 8277
1301 2585 4134 5562 7649 8370
1355 2611 4176 5679 7773 8609

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 252937
2nd Prize Rs.7000/- 57876
3rd Prize Rs.3500/-
06730 07473 11859 31508 45516
60008 61170 66886 78183 80222
4th Prize Rs.200/-
1377 2181 3983 5017 6437 8245 8472
8763 9037 9483
5th Prize Rs.100/-
2690 3349 4224 4324 4985 6337 6853
7425 7600 7627
6th Prize Rs.50/-
0051 1124 2891 4069 5460 6732 8381
0099 1183 2947 4113 5464 6857 8454
0216 1313 3071 4151 5674 6955 8980
0415 1408 3100 4164 5773 7000 8991
0426 1693 3253 4218 5818 7275 9045
0521 1750 3258 4285 5836 7368 9578
0836 1760 3374 4346 5947 7489 9677
0902 1884 3470 4457 6112 7492 9794
0947 2017 3616 4514 6126 7504 9817
0960 2047 3675 4601 6148 7623 9966
0973 2254 3754 4896 6149 8080
0996 2355 3801 4984 6178 8182
1087 2389 3994 5049 6218 8201
1118 2411 4034 5159 6369 8352
1123 2639 4063 5217 6597 8354

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:24/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 189754
2nd Prize Rs.7000/- 98309
3rd Prize Rs.3500/-
15498 19731 53717 57499 67225
75031 87546 88341 96628 97739
4th Prize Rs.200/-
0100 3970 4356 5038 5330 7759 7791
7867 7919 7991
5th Prize Rs.100/-
0102 2265 3675 3921 5354 6006 6296
8283 8729 9104
6th Prize Rs.50/-
0185 2056 3697 4584 6665 8147 8940
0474 2136 3749 4819 6751 8149 9143
0547 2225 3752 4823 6778 8154 9174
0567 2246 3810 4994 6855 8264 9293
0624 2366 3901 4996 7093 8286 9463
0637 2399 3955 5025 7129 8316 9587
1054 2706 4017 5232 7230 8493 9645
1254 2901 4070 5243 7293 8564 9686
1261 3330 4091 5387 7378 8590 9807
1345 3335 4228 5435 7454 8621 9984
1355 3337 4235 5564 7703 8657
1546 3352 4242 5661 7849 8781
1634 3471 4467 5887 7879 8858
1774 3546 4481 5968 8049 8860
1870 3676 4543 6233 8060 8883

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 687771
2nd Prize Rs.7000/- 35790
3rd Prize Rs.3500/-
04959 15256 40446 41611 52693
62931 70610 72901 76996 91064
4th Prize Rs.200/-
0721 1026 1935 3444 4361 4533 4878
7599 9370 9518
5th Prize Rs.100/-
0412 0770 1381 2214 2613 5482 5528
6282 8902 9569
6th Prize Rs.50/-
0418 2326 3728 4737 6084 7957 9215
0682 2425 3785 4849 6225 7978 9251
0910 2578 3834 4924 6285 8078 9470
1181 2899 3860 5014 6354 8103 9471
1197 3173 3916 5060 6408 8128 9513
1307 3276 3920 5118 6522 8272 9555
1430 3331 3966 5139 6542 8291 9842
1510 3343 4107 5199 6567 8419 9852
1622 3476 4183 5369 6570 8714 9860
1824 3536 4262 5377 6586 8834 9970
1893 3560 4341 5410 6639 8840
1972 3633 4365 5416 6725 8883
2012 3672 4513 5718 7107 8922
2070 3700 4537 5974 7310 9054
2109 3712 4591 6049 7898 9094

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:24/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 454942
2nd Prize Rs.7000/- 34040
3rd Prize Rs.3500/-
08624 11369 30085 54696 54936
62467 66370 76889 83172 92294
4th Prize Rs.200/-
0239 0316 0903 1954 2932 4874 5118
5414 8233 8968
5th Prize Rs.100/-
0862 1081 1101 1780 2812 2899 4998
8131 9384 9739
6th Prize Rs.50/-
0318 1826 3441 5681 7138 7949 9323
0373 1993 3442 6050 7170 7957 9387
0392 2016 3734 6205 7214 8018 9426
0501 2237 3984 6330 7226 8118 9465
0741 2359 4127 6354 7246 8124 9544
0815 2407 4179 6502 7306 8288 9561
0894 2451 4301 6514 7329 8333 9605
0911 2512 4495 6589 7388 8547 9672
0927 2590 4501 6662 7406 8580 9758
1083 2658 4570 6679 7479 8871 9786
1088 2720 4657 6751 7513 8911
1357 2857 4805 6757 7627 9054
1475 3038 5110 6758 7662 9055
1550 3164 5283 7064 7748 9073
1728 3381 5603 7086 7786 9151

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 331793
2nd Prize Rs.7000/- 48298
3rd Prize Rs.3500/-
01681 09408 14719 26018 29310
61951 74072 79599 84859 89759
4th Prize Rs.200/-
1569 1729 2981 4393 5872 6942 7529
8614 9181 9745
5th Prize Rs.100/-
0328 1327 1786 3159 3835 5850 6070
6594 8051 9903
6th Prize Rs.50/-
0045 1528 3003 4685 6055 7782 9041
0053 1580 3009 4846 6062 8034 9098
0115 1744 3049 5002 6209 8079 9180
0121 1797 3173 5071 6262 8151 9380
0124 1883 3213 5184 6264 8220 9464
0131 2106 3275 5337 6286 8272 9544
0169 2112 3284 5422 6358 8307 9639
0334 2172 3335 5498 6390 8321 9730
0502 2343 3615 5639 6732 8348 9772
0525 2344 3649 5648 7002 8440 9860
0741 2379 3693 5688 7130 8470
0883 2394 3870 5765 7166 8554
1002 2632 4113 5772 7363 8557
1137 2677 4190 5828 7399 8709
1139 2968 4350 5974 7701 8964

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:24/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 549719
2nd Prize Rs.7000/- 69395
3rd Prize Rs.3500/-
03189 25221 35849 37203 37429
53992 55029 72689 81376 93469
4th Prize Rs.200/-
0082 0266 1719 3559 3935 6160 6523
7394 7926 8394
5th Prize Rs.100/-
0015 0843 0939 1140 1316 2492 3222
6579 6895 7379
6th Prize Rs.50/-
0022 1664 3174 4858 6134 7547 8593
0533 1996 3305 4922 6222 7859 8623
0575 2150 3422 4939 6234 7892 8841
0740 2231 3460 4942 6264 7959 8958
0803 2235 3492 4946 6311 7991 9115
0818 2418 3498 5055 6358 8123 9317
0856 2503 3879 5121 6505 8161 9581
1133 2614 3984 5318 6516 8162 9645
1288 2709 4439 5509 6617 8164 9722
1347 2727 4475 5532 6757 8186 9783
1359 2748 4524 5623 7082 8220
1395 2758 4686 5799 7164 8374
1419 2919 4687 6025 7211 8422
1421 2991 4689 6038 7375 8444
1490 3136 4726 6049 7421 8524

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 548629
2nd Prize Rs.7000/- 97061
3rd Prize Rs.3500/-
00742 17464 42541 48638 49198
66798 68129 78002 78158 83460
4th Prize Rs.200/-
1629 2030 3937 5060 6640 7603 9030
9267 9449 9645
5th Prize Rs.100/-
0974 4387 6105 6720 6983 7193 7435
7807 7935 9927
6th Prize Rs.50/-
0107 1113 2791 5079 7589 8987 9681
0204 1117 2813 5116 7605 9141 9718
0206 1155 2911 5294 7630 9166 9743
0252 1247 2965 5319 7744 9184 9785
0253 1288 3160 5330 7929 9306 9792
0292 1312 3281 5351 7951 9384 9829
0303 1466 3303 5619 7976 9388 9872
0502 1585 3702 5873 8065 9470 9945
0698 1750 3710 5925 8082 9546 9955
0725 1864 4002 6338 8130 9551 9970
0738 2034 4364 6541 8209 9603
0762 2292 4542 6930 8422 9640
0792 2473 4668 6991 8527 9660
0835 2659 4795 7389 8787 9671
0865 2701 4954 7546 8937 9676

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:24/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 829564
2nd Prize Rs.7000/- 64924
3rd Prize Rs.3500/-
25043 29302 41146 42824 50096
64873 70753 76567 78816 87549
4th Prize Rs.200/-
0042 0689 0857 2023 2063 3579 3961
6622 7524 7745
5th Prize Rs.100/-
0589 0722 2586 3493 3742 5488 6537
7486 8778 9422
6th Prize Rs.50/-
0006 1250 2281 4295 6023 7110 9102
0060 1318 2339 4476 6311 7260 9163
0068 1443 2433 4488 6350 7377 9190
0107 1531 2898 4544 6380 7657 9248
0330 1738 2999 4545 6423 7718 9510
0401 1810 3143 4615 6464 7991 9513
0406 1969 3194 4718 6488 8097 9542
0499 1977 3262 4840 6590 8127 9619
0506 2048 3430 4947 6598 8268 9625
0611 2058 3725 4967 6795 8278 9711
0828 2089 3862 5431 6810 8353
0889 2091 4155 5675 6874 8671
0970 2208 4222 5818 6898 8789
1100 2253 4266 5981 6936 8905
1189 2274 4276 6021 7098 9038

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 256299
2nd Prize Rs.7000/- 36826
3rd Prize Rs.3500/-
02775 04892 20084 20551 24815
55423 68162 86559 88166 98871
4th Prize Rs.200/-
0062 0204 0524 1023 2240 2527 2593
3620 3757 6482
5th Prize Rs.100/-
0357 1490 2127 2177 2928 4241 4512
7728 8094 8280
6th Prize Rs.50/-
0052 1188 3007 4254 5692 7490 8849
0153 1191 3073 4259 5772 7624 9027
0157 1205 3074 4400 5815 7662 9214
0232 1328 3211 4425 5977 7750 9259
0328 1465 3257 4426 6019 7848 9486
0399 1647 3420 4518 6450 7856 9499
0574 1707 3427 4567 6572 7986 9599
0686 1770 3544 4569 6630 8090 9663
0759 1895 3571 4676 6715 8164 9731
0827 1980 3711 5058 6872 8298 9947
0928 2207 3748 5205 6887 8340
0937 2308 3854 5589 6892 8412
0940 2618 3941 5607 7077 8462
1067 2852 4230 5674 7156 8677
1083 2945 4240 5682 7201 8824

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:24/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 583627
2nd Prize Rs.7000/- 37436
3rd Prize Rs.3500/-
15434 26713 37858 48433 59748
61205 72922 83720 94414 94711
4th Prize Rs.200/-
0018 3597 3912 4333 5027 6144 7888
8161 8822 9116
5th Prize Rs.100/-
0419 0715 1670 1697 3531 5306 5910
5983 7691 9085
6th Prize Rs.50/-
0141 1223 2954 4250 5490 7412 8694
0208 1228 3030 4280 5752 7421 8737
0232 1264 3086 4293 5858 7441 8811
0256 1459 3128 4427 5873 7516 8928
0291 1605 3172 4452 5896 7702 8967
0361 1608 3177 4511 5985 7949 8968
0603 1819 3211 4588 6193 8001 9595
0651 2179 3319 4698 6505 8075 9694
0845 2251 3393 4852 6790 8145 9718
0850 2253 3427 4877 6917 8318 9819
0940 2619 3618 5029 6973 8339
1124 2631 3867 5082 7100 8460
1147 2816 3880 5087 7131 8489
1156 2876 4156 5353 7270 8533
1212 2898 4228 5487 7298 8629

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 836808
2nd Prize Rs.7000/- 58789
3rd Prize Rs.3500/-
14497 25742 36477 47555 58499
69248 71440 82134 82986 93550
4th Prize Rs.200/-
4447 5351 5699 5818 5907 6399 7805
8276 8556 9811
5th Prize Rs.100/-
1463 4384 4613 4647 5092 5657 7329
8081 9300 9555
6th Prize Rs.50/-
0071 1735 3266 5200 6699 7778 9134
0151 1855 3409 5274 6778 7786 9178
0293 2039 3554 5289 6863 7969 9330
0409 2413 3752 5635 6899 8009 9368
0544 2554 3963 5656 6999 8304 9400
0570 2601 4059 5725 7011 8417 9430
0579 2647 4197 5820 7040 8571 9525
0627 2685 4217 6009 7151 8676 9898
0737 2797 4451 6060 7212 8694 9913
0814 2806 4474 6202 7283 8766 9955
1027 2900 4484 6251 7394 8833
1172 2921 4541 6305 7478 8836
1438 2993 4588 6379 7581 8923
1660 3021 4744 6435 7682 8982
1703 3158 4910 6503 7686 9002

# ట్రిపుల్ ఐటిని సందర్శించిన కేంద్ర మంత్రి చౌహాన్



ఇన్‌స్టిట్యూట్ అవరణలో మొక్కలు నాటి నీరుపోస్తున్న కేంద్రమంత్రి, మాజీ ఎంపీ టీజీ

**కర్నూలు విద్య, జూన్ 24, ప్రభాతవార్త:** నగర శివారులోని ట్రిపుల్ ఐటీని కేంద్ర మంత్రి దేవుసిన్‌హా చౌహాన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌లు సందర్శించారు. ఈసందర్భంగా వారికి ట్రిపుల్ ఐటీ ఇన్స్టిట్యూట్ డైరెక్టరు డివిఎల్ఎన్ సోమయాజులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర ్భంగా కేంద్రమంత్రి ట్రిపుల్ ఐటీ ఇన్స్టిట్యూట్‌పై జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. అనంతరం ఇన్స్టిట్యూట్ అవరణలో మొక్కలు నాటి నీరుపోశారు. కేంద్రమంత్రి చౌహాన్‌కు, రాజ్యసభ మాజీ సభ్యుడు టీజి వెంకటేష్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇన్స్టిట్యూట్ డైరెక్టరు సోమయాజులు వివరించారు. ఇన్‌స్టిట్యూట్‌లోని అన్ని విభాగాలను పరిశీలించిన కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. కర్నూలు ట్రిపుల్ ఐటిలో ఉన్న కోర్సులను గురించి, విద్యార్థుల సంఖ్య గురించి, ఇన్‌స్టిట్యూట్‌లో ఎంతమంది చదివింది ఎంత మంది ఉద్యోగాలు సంపాదించారు అన్ని వివరాలు కూడ ఆయనకు సోమయాజులు వివరించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఐటీ రాష్ట్రానికి గర్వకారణం అని వివరించారు. ట్రిపుల్ ఐటి ప్రగతి నివేదిక తాను పరిశీలించానని ఈసంస్థ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ట్రిపుల్ ఐటీకి రాష్ట్ర ప్రభుత్వంకూడ సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. తాము గమనించి 30 ట్రిపుల్ ఐటీ అన్ని ఇన్‌స్టిట్యూట్‌లలో వన్ అఫ్‌ది బెస్టు ఇని ్స్టట్యూట్‌గా కర్నూలు ట్రిపుల్ ఐటీని కేంద్ర మంత్రి అభివర్ణించారు. దేశంతో పాటు రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సంపూర్ణ సహకారం అందజేస్తున్నారని తెలియజేశారు. కర్నూలులోని ఈప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గౌరవాన్ని పెంచిందని వివరించారు. ప్రస్తుతం ఈ ఇన్స్టిట్యూట్‌లో 750 మంది విద్యార్థులు ఉన్నారని త్వరలో 1000 మందికి చేరుతారని కేంద్రమంత్రి చౌహాన్ అభిప్రాయపడ్డారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి చౌహాన్, రాజ ్యసభ మాజీ సభ్యులు, టీజీ వెంకటేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు రామస్వామిలను ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు సోమయాజులు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుపుతారు.

**వృషభం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** ప్రశాంతత కరువవుతుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**కర్కాటకం:** కుటుంబంలో మనస్పర్థలు. క్రయ-విక్రయాలు యథాతథం.

**సింహం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతారు. గృహ సౌఖ్యం.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. రుణాలు తీరుస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. అనుకున్న పనులు పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** వాహన యోగం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**కుంభం:** మొండి బకాయిలు వసూలు. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. అనుకోని ధన లాభ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జీవితం ఇచ్చిన యూనివర్సిటీ ఉన్నతికి తోడ్పాటు

## - ఆచార్య నాగార్జున వర్సిటీ ఆర్ట్స్‌కళాశాల పూర్వ విద్యార్థులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్24, ప్రభాతవార్త:** వర్సిటీ ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థులు తమ అమూల్యమైన దాతృత్వాన్ని ప్రకటించారు. యూనివర్సిటీ తమకు జీవితాన్ని ఇచ్చిందని వర్సిటీకి ఎంతో కొంత సహకారం అందించి యూనివర్సిటీ ఉన్నతికి తోడ్పాటునందిస్తామని పూర్వ విద్యార్థులు ప్రకటించారు. వర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కొందరు



మాట్లాడుతున్న రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి

పూర్వ విద్యార్థులు ఐపిఎస్, నావీ, మిలటరీ, టీచింగ్, ఎన్‌జిఓ, పోలీస్, ప్రభుత్వ రంగంతో పాటు ప్రయివేట్ రంగంలో స్థిరపడిన వారు మాట్లాడారు. తమకు వర్సిటీ అనే కుటుంబం జీవితాన్ని ఇచ్చిందని ఇక్కడ విద్యనభ్యసించడం వద్ద తాము ఉన్నతశిఖరాలు అధిరోహించామన్నారు. మాకున్న దానిలో ఎంతోకొంత వర్సిటీకి ఇచ్చి వర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములుగా నిలుస్తామన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి మాట్లాడుతూ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులు అంబాసిడర్లుగా నిలిచి ప్రపంచానికి తెలియచేయాలన్నారు. గతంలో ఒకే కళాశాలగా ఉన్న యూనివర్సిటీలో నేడు 6కళాశాలలతో దినదినాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే పూర్వ విద్యార్థుల సహకారం అందించాలని కోరారు. విలువలతో కూడిన ఉద్యోగ, ఉపాధికల్పన దిశగా విద్యను అందిస్తున్నట్టు పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ వర్సిటీలో నాటి రోజులతో పోల్చుకుంటే ఎన్నో ఉపాధి అందించే కోర్సులు వచ్చాయని, ప్రతి ఏడాది వాటి సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు. సమాజానికి వర్సిటీ ప్రగతిని తెలియజేసి అభివృద్ధికి సహకారం అందించాలని పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.స్వరూపరాణి మాట్లాడుతూ విభిన్న కోర్సులు నిలయంగా విరాజిల్లుతున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించడం గొప్పవిషయమన్నారు. తాను కూడా వర్సిటీకి పూర్వ విద్యార్థినే అన్నారు. ప్రతి ఒక్క పూర్వ విద్యార్థి తమవంతు సహకారం వర్సిటీకి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ ఆచార్య జి.వి.ఎస్‌ఆర్ ఆంజనేయులు, కార్యదర్శి డాక్టర్ బట్టు నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, కామర్స్ విభాగాధిపతి ఆచార్య శివరాంప్రసాద్, పూర్వ విద్యార్థులుగా గుంటూరు మహాత్మాగాంధీ కళాశాల నిర్వాహకులు ఆచార్య డిఎస్ సుబ్రహ్మణ్యం, ప్రముఖ న్యాయవాది డాక్టర్ మద్దు అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ జగనన్న సురక్ష

## డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ



**తాడేపల్లిగూడెం,జూన్24,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు, అవసరమైన ధృవ పత్రాలను ఉచితంగా ఇచ్చేందుకు ఇంటింటికీ జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. పట్టణం లోని 1,2,3 వార్డులు, రూరల్ మండలం లోని చినతాడేపల్లి గ్రామం, పెంటపాడు మండలంలోని అలంపురం గ్రామాలలో ఆయన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు వెళ్లినపుడు ఎదురైన అనుభవాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. చిన్న చిన్న సాంకేతిక కారణాలతో కొంతమంది అర్హత కలిగి ఉండి పథకాలు అందుకోలేకపోతున్నారని గ్రహించి అలాంటి వాటి పరిష్కారానికి ఈ కార్యక్రమం రూపకల్పన చేయబడిందన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలోను వాలంటీరు, సచివాలయం కన్వీనర్లు, సచివాలయం ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమవుతారన్నారు. జగనన్న ప్రభుత్వం రైతులు, మహిళలు, పిల్లలు...ఇలా పలువురు కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించి ఆ ఇంటి నుంచి ఏమైనా లోటుపాట్లు ఉంటే సేకరిస్తారన్నారు. అలాగే వారికి ఎలాంటి ధృవపత్రాలు కావాలన్నా నమోదు చేసుకుని వారం రోజులు అనంతరం సచివాలయంలో జరిగే శిబిరానికి ఆహ్వానించి అక్కడ వారి సమస్యలకు పరిష్కారం చూపించి భోజనాలు పెట్టి మరీ ఎంతో గౌరవంగా పంపిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అన్నింటికి అతీతంగా పేదరికమే ప్రామాణికంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పథకాలు అందిస్తుండడంతో 2019 కంటే 2024 ఎన్నికల్లో వైకాపాకు ఓట్లు, మెజారిటీ కూడా పెరుగుతాయని మంత్రి కొట్టు సత్యనారాయణ స్పష్టం చేసారు. పథకాలు అందుకుంటున్న ఇతర పార్టీల వారు కూడా ఈసారి వైకాపాకే మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు బహిరంగం గానే చెబుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో 39 లక్షల మందికి పెన్షన్లు ఇస్తే ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో 64 లక్షల మందికి ప్రతీ నెలా 1600 కోట్ల రూపాయలకు పైగా పెన్షన్లుగా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఒక కోటి 60 లక్షల కుటుంబాలకు రెండు లక్షల పదహారు వేల కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. 32 లక్షల కుటుంబాలకు 1 లక్ష 20 వేల కోట్ల రూపాయలు విలువైన ఇంటి స్థలాలను ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చారన్నారు. ఇంత చేసినా ఇంకా ఎక్కడైనా పథకాలు అందవలసిన వారు ఒకరిద్దరు ఉన్నా వారికి కూడా సంపూర్ణ న్యాయం చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 1వ వార్డు వీకర్స్ కాలనీలో జి.సురేష్ రెడ్డి ఇంటిని సందర్శించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంత్రి కొట్టు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ ఇంటి యజమాని సురేష్ రెడ్డి మాట్లాడుతూ పథకాలతో సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. గతంలో ఏదైనా పని కావాలంటే ఆఫీసులు చుట్టూ తిరిగేవాళ్లమని, కాని నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన వాలంటీరు, సచివాలయం వ్యవస్థతో ఇంటి నుంచి బయటకు వెళ్లకుండానే అన్ని పనులు అయిపోతున్నాయని ప్రభుత్వం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. చినతాడేపల్లి గ్రామంలో కంకిపాటి రాజు,రాణిల ఇంటిని సందర్శించారు. అలంపురంలో పలు గృహాలను సందర్శించి వారికి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు కుల,ఆదాయ తదితర ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, హార్టికల్చర్ జిల్లా అధికారి అడపా దుర్గేష్, పెంటపాడు మండలం స్పెషల్ ఆఫీసర్, జిల్లా పంచాయితీ అధికారి జి.వి.కె.మల్లిఖార్జునరావు, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కర్రి భాస్కరరావు, వన్ టౌన్ సచివాలయాల కన్వీనర్, ఒకటవ వార్డు ఇన్‌ఛార్జి కొలుకులూరి ధర్మరాజు, టిఎల్‌ఎఫ్ ఛైర్మన్ బోళెం రామలక్ష్మి, రెండో వార్డ్ ఇన్‌ఛార్జి పత్స మట్ల సావిత్రి, ఉప సర్పంచ్ చిట్టూరి కాశీ, వైకాపా మండల అధ్యక్షుడు, కొమ్ముగూడెం సొసైటీ ఛైర్మన్ వెలిశెట్టి నరేంద్ర కుమార్, అలంపురం సొసైటీ ఛైర్మన్ కొలనువాడ సత్యనారాయణ రాజు (దత్తుడు), సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు

# అంతరిక్ష రంగంలో అంతర్జాతీయ అవగాహన అవసరం

## - పరస్పర సహకారానికి నాసాతో ఒప్పందం

**శ్రీహరికోట (తడ), జూన్ 24 ప్రభాతవార్త** అంతర్జాతీయంగా అంతరిక్ష రంగంలో అన్ని దేశాలు కలిసి ఒప్పందం కుదుర్చుకొని ముందుకు సాగాలని అమెరికాకు చెందిన నాసా, భారత్‌కు చెందిన ఇస్రో పరస్పర ఒప్పందానికి వస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రతిష్టాత్మకమైన నాసా ఉన్నతాధికారులతో ఇస్రో ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. నాసాతో సహకారం అంతరిక్షంలో అనేక సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని ప్రపంచ వ్యాప్తంగా వివిధ అంతరిక్ష పరిశోధనా సంస్థలు ముందుకు వస్తున్నాయని ఈ సందర్భంగా చెప్పారు. ఇండియాకు చెందిన ఇండిస్ట్రియల్ అంబాసిడర్ కరన్‌జిత్ సంగ్, నాసా అడ్మినిస్ట్రేటర్ డి.నెల్సన్, మన దేశ శాస్త్రవేత్తలు ఆర్గనైజింగ్ కౌన్సిలర్ క్రునాల్ జోష్, నాన్సి జోన్ సెక్రటరి ఫర్ ఇండియన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌కు ఎరువుల కొరత లేదు : వ్యవసాయశాఖ

## రైతుబజారుల్లో సిద్ధంగా ఉన్న 10 లక్షల టన్నులు

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమై ఎరువులను సిద్దం చేసారు. ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు వ్యవసాయశాఖప్రకటించింది. వ్యవసాయ అవసరాలకు ఈ ఏడాది ఆయా తరుణాల్లో 15లక్షల టన్నుల ఎరువులను అవసరమవుతాయని వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్. హరికిరణ్ తెలిపారు. వ్యవసాయంలో ఈ ఖరీఫ్ తరుణంలో మంచి వ్యవసాయ ఉత్పత్తులను దిగుబడి చేసేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఎరువులు, విత్తనాలు, ఇతర అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయశాఖ పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సమాచార శాఖ విడుదల చేసిన పత్రికా ప్రకటనను అనుసరించి ఇప్పటికే 10లక్షల టన్నులను రైతు భరోసా కేంద్రాలు(ఆర్బీకె)ల్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ కోసం అయిదు లక్షల క్వింటాళ్ళ విత్తనాలు అవసరమవుతాయన్నారు. ప్రస్తుతానికి నాలుగు లక్షల క్వింటాళ్ళను సిద్దం చేసామని చెప్పారు, వీటిలో కోస్తాంధ్రకు వరి, రాయలసీమకు వేరు శనగ విత్తనాలు ఎక్కువగా అవసరమవుతాయని తెలిపారు. ఈ ఏడాది ఎల్నినో ప్రభావం ఉండే అవకాశం ఉందన్న సమాచారం నేపథ్యంలో అందుకు తగినట్లుగా ఇప్పటి నుంచే తీసుకుంటున్నామన్నారు. అయితే ఎల్నినో ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై అంతగా ఉండక పోవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు. ముందు జాగ్రత్తగా ఆగస్టు 15 వరకు రాష్ట్రంలో వర్షాలు కురవకపోతే ప్రత్యామ్నాయ పంటలపై అన్ని జిల్లాలనుంచి సమాచారాన్ని తెప్పించామన్నారు. అందుకు సమగ్ర కంటింజెన్సీ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు, ఆర్బీకెల ద్వారా నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.

# 'అమ్మఒడి' పండుగ వాతావరణంలో నిర్వహించాలి

## విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఫోన్

**నంద్యాల విద్య, జూన్ 24, ప్రభాతవార్త:** విద్యాశాఖను రాష్ట్రస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన నూతన విద్యా సంస్కరణలను కిందస్థాయిలో అమలుపరిచేందుకు రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ప్రత్యే ్యక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ఈనెల 28వ తేదిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న అమ్మఒడి కార్యక్రమాన్ని తల్లుల ఖాతాలో నిధులు జమచేసేందుకు రంగం సిద్దం చేశారు. ఆరోజున రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు కొత్త యూనిఫాంలో స్కూల్స్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రతి తల్లికి రూ.13 వేలు సొమ్ము వారి ఖాతాలో జమచేస్తామన్నారు. తల్లులను చైతన్యపరిచి విద్యార్థులను పాఠశాలలకు సక్రమంగా పంపేవిధంగా హెచ్ఎంలు, ఎంఇఓలు, డిప్యూటి డిఇఓలు, డిఇఓలు ఆర్జేడిలు ప్రత్యే ్యక చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. పాఠశాలలు ప్రారంభమయిన దృష్ట్యా సోమవారం నుంచి రెండు పూటల పాఠశాలలు నిర్వహించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు దగ్గర టైంటేబుల్ ఉండాలన్నారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విధులు నిర్వహించాలి. గ్రామంలో తిరిగి విద్యార్థులను పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంటు చేయాలని అయా పాఠశాలల అభివృద్ధి నివేదికలు కరపత్రాల రూపంలో తల్లిదండ్రులకు పంచాలి. తరగతుల వారిగా ఏ రోజు అడ్మిషన్లు ఆరోజు ఉన్నతాధికారులకు చేరవేయాలి. జగనన్న విద్యాకానుక ప్రతి పిల్లవానికి చేయాలి. విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సోమవారం నుంచి విద్యార్థుల తల్లిదండ్రులకు రోజు కు 50 మంది ప్రకారం జెవికే కిట్లు అందాయా లేదా అనే అంశాలను తల్లిదండ్రులతో చర్చించనున్నారు. విద్యార్థుల నోట్ బుక్కులు, టెస్టు బుక్కులు కరెక్షన్ చేయాలని లేనిపక్షంలో టీచర్లపై చర్యలు తప్పవన్నారు. లెసన్ ప్లాన్‌లు, సిలబస్ అప్‌డేట్‌గా ఉండాలి. ఫేసియల్ అటెండెన్స్ తప్పనిసరిగా ఉండాలి. బైజ్యూస్ ట్యాబ్‌లు విద్యార్థులు అందరు ఉపయోగించేలా చూడాలి. సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని సమావేశాలు నిర్వహించుకోవాలి. విద్యార్థులకు ఇచ్చే గుడ్డు 45 నుంచి 52 గ్రాములు ఉండాలి. పిల్లల వద్ద ఎటువంటి పైసలు వసూలు చేయరాదు. హెచ్ఎం, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలి. చదువులో వెనకబడిన 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఉదయం సాయంత్రం తరగతులు నిర్వహించాలి. 1, 2 తరగతులపై ఎంఇఓలు దృష్టిపెట్టి చదవడం, రాయడం చక్కగా నేర్పించాలి. నిబంధనలు పాటించి హెచ్ఎంలు, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలని పేర్కొన్నారు.


విద్యాశాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్




# విజయవాడలో ఘనంగా ప్రారంభమైన జగన్నాధుని రథయాత్ర

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో ఇస్కాన్ జగన్నాధుని రథయాత్ర శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఇస్కాన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన ఈ రథయాత్రను ఏపీ ప్రభుత్వ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ ప్రారంభించారు. కొబ్బరి కాయకొట్టి హారతిని ఇచ్చి రథోత్సవాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ ప్రారంభించారు. దేశం నలుమూల నుంచి ఉన్న ఇస్కాన్ భక్తులు, కళాకారులు రథయాత్రలో పాల్గొని వివిధ సాంస్కృతికంశాలను ప్రదర్శించారు. విభిన్నరీతుల్లో నృత్యాలను రథయాత్రలో ప్రదర్శిస్తున్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని డీ అడ్రస్ మాల్ నుంఇ ఈ రథయాత్ర నగర పరిధిలో 8 కిలో మీటర్ల మేరకు సాగుతుంది. రథయాత్రలో కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తంగా మూడు రోజుల పాటు రథయాత్ర మేళా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ప్రతి రోజు 50వేల మంది భక్తులకు అన్నదాన సౌకర్యాన్ని ఇస్కాన్ టెంపుల్ యాజమాన్యం ఏర్పాటు చేస్తోంది. రష్యా, అమెరికా, ఉక్రెయిన్ నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ రథయాత్రకు తరలివచ్చారు.

## ఎన్టీఆర్ జిల్లాలో దారుణం

# భార్యకు విషం ఇచ్చి చంపిన భర్త


**కంచికచర్ల,(విజయవాడ)జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గొట్టెముక్కల గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. భార్యకు తన కుటుంబ సభ్యుల సహకారంతో ఆహారంలో విషం కలిపి, తిన్పించి హత్య చేసాడో భర్త. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెనుగంచిప్రోలు మండలానికి చెందిన జ్యోతిని కంచికచర్ల మండలం గొట్టెముక్కల గ్రామానికి చెందిన కన్నెటి హనుమంతరావు 12 ఏళ్ళకితం వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు ఆడపిల్లలు. ఇటీవల కొంత కాలం నుంచి కుటుంబంలో చిన్న.చిన్న గొడవలు ప్రారంభమయ్యాయి. భర్త హనుమంతురావు తరచు జ్యోతిని అనుమానిస్తూ వేధిస్తున్నాడు, అతనికి తల్లి చిట్టెమ్మ, తమ్ముడు కోటేశ్వరరావు సహకరిస్తున్నారు. ఈ విషయాన్ని జ్యోతి పుట్టింటి వారికి తెలిపి వాపోయేది. ఈ క్రమంలో ఇంట్లో రూ.అయిదువేలు కన్పించడం లేదంటూ, అందుకు బాధ్యురాలు జ్యోతేనంటూ హనుమంతరావు ఆమెపై గొడవ పడ్డాడు. తనకు ఆ డబ్బు విషయం తెలియదని చెప్పినా విన్పించుకోలేదు. కొద్ది రోజుల కితం జ్యోతి భర్త హనుమంతురావుతో కలిసి భోజనం చేసేందుకు కూర్చోంది. పక్కన గిన్నెలో వున్న కూరను బాగుంది తిను అంటూ భార్యతో తిన్పించాడు హనుమంతరావు. ఆ తరువాత కొద్ది సేపటికే ఆమె తీవ్ర అస్వస్థతకు గురై వాంతులు చేసుకో సాగింది. తరువాత కోమా స్థితికి చేరుకుంది. అయితే ఏమీ తెలియనట్లు భర్త ఆమెను కంచికచర్లలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు. ఈ విషయం తెలిసి ఆస్పత్రికి వచ్చిన పుట్టింటి వారికి స్పృహలోకి వచ్చిన జ్యోతి తనపై విషప్రయోగం జరిగిందని తెలిపింది. దాంతో పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు జ్యోతి చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వచ్చారు. వారికి తనపై భర్త, అత్త., మరిది విష ప్రయోగం చేసారని జ్యోతి వాంగ్మూలం ఇచ్చింది. పోలీసులు వెంటనే కేసు నమోదుచేసి, వైద్యుల ద్వారా జ్యోతికి కొన్ని పరీక్షలు చేయించి. ల్యాబ్‌కు పంపారు. ఈ నివేదికల్లో జ్యోతిపై విష ప్రయోగం జరిగినట్లు ధృవీకరించారు. ఈ క్రమంలో పది రోజులకు పైగా మృత్యువుతో పోరాడిన జ్యోతి ఆస్పత్రిలోనే మరణించింది. అయితే విషయం పోలీసుల దృష్టికి వెళ్ళకుండా చేయాలని హనుమంతరావు జ్యోతి పుట్టింటి వారితో రాజీ ప్రయత్నాలు చేసాడు. ఆ ప్రయత్నాలు బెడిసి కొట్టి జ్యోతి పుట్టింటి వారు పోలీసులకు ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి పోలీసులు ఈ ఘటనపై జ్యోతి భర్త, అత్త, మరిదిపై హత్యా కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు.

# ప్రతిష్టాత్మక ప్రయోగానికి షార్‌లో కీలక పరీక్షలు

**శ్రీహరికోట (తడ), జూన్ 24 ప్రభాతవార్త** భారత ప్రతిష్టాత్మక ప్రయోగం చంద్రయాన్-3కి ఇస్రో శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీహరికోటలోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి వచ్చే నెలలో జరగనున్న చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో అన్ని ఏర్పాట్లు చేస్తోంది. షార్ అధికారులు క్షణం విరామం లేకుండా పనిచేస్తుంటే ఇస్రో శాస్త్రవేత్తలు షార్‌లోనే మకాం పెట్టారు. ఇప్పటికే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పలుమార్లు ఈ ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షించారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతరిక్ష పరిశోధన సంస్థలు ఇస్రో చేస్తున్న ఈ భారీ గగనయానాన్ని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. శ్రీహరికోట నుంచి ఇప్పటిదాకా అతిపెద్ద రాకెట్ జిఎస్ఎల్‌వి మార్క్3, ఎల్‌విఎం3లు అతి తక్కువ పరాజయాలను మాత్రమే ఎదుర్కొన్నాయి. దీనితో ప్రస్తుత ప్రయోగం కూడా సక్సెస్ సాధిస్తుందని నమ్ముతున్నారు.


# అభయ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక అలంకారాలు

**శ్రీకాళహస్తి, జూన్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు. సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా. కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడశాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావతం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానంద్వైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది.



# గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జూన్ 24 ప్రభాతవార్త** గత కొద్ది రోజులుగా ఆంధ్రా ఒడిశా సరిహద్దు పురుషోత్తపురం సమీపంలో గంజాయి అక్రమ రవాణా పెద్దఎత్తున సాగుతున్న సంగతి తెల్సిందే. గంజాయి అక్రమ రవాణా కేసులో తమిళనాడుకు చెందిన ఆరుగురు వ్యక్తులతో పాటు పురుషోత్తపురంనకు చెందిన ముగ్గురిని పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణ పోలీసులు టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఒడిశా నుంచి తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్న 23 ప్యాకెట్లలో 46 కిలోల గంజాయిని స్వాధీనపర్చుకున్నట్లు చెప్పారు. వీరిలో ఆరుగురు తమిళనాడుకు చెందిన వారు కాగా ముగ్గురు పురుషోత్తపురం గ్రామానికి చెందిన వారు. తమిళనాడుకు చెందిన వారిలో మైనర్ బాలిక కూడా ఉండడంతో జువైనాల్ కోర్టుకు తరలించినట్లు చెప్పారు. తమిళనాడుకు చెందిన తంజావూరు జిల్లా నందకుమార్ పొడుకొట్టె జిల్లాకుచెందిన అరుల్ విన్నరథన్, మాణిక్యం, విశ్వ రూబన్ విశ్వనాథన్, తిరువల్లూరు జిల్లాకు చెందిన అయ్యప్ప మురుగన్, రామన్‌లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. పురుషోత్తపురంనకుచెందిన బర్రి పాపమ్మ, దంత పూర్ణ, దనపాన మోహనరావులను కూడా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరిలో దనపాన మోహనరావు రౌడీ షీటర్‌గా, తంజావూరుకు శ్రవణన్, మీనన్‌లు పరారీలో ఉండడంతో వీరిని అరెస్ట్ చేయాల్సి ఉందని అన్నారు. వీరి వద్ద నుంచి గంజాయితో పాటు తొమ్మిది మొబైల్ ఫోన్లు, స్కూటీని సీజ్ చేసినట్లు చెప్పారు. వీరంతా ఒడిశా గజపతి జిల్లా మోహన బ్లాక్, గంజాం జిల్లా దిగపూండి గ్రామాల నుంచి గంజాయిని తీసుకువచ్చి రవాణా చేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజుల క్రితం పురుషోత్తపురం వద్ద 113 కిలోల గంజాయి, కిలో నల్లమందు సీజ్‌చేసిన విషయం చెప్పారు. ఈ నేపథ్యంలో పురుషోత్తపురంతో పాటు పర్లాఖిమిడి, పాతపట్నం వద్ద నిఘా పెంచుతున్నట్లు చెప్పారు. ఎపిఎస్‌పి ప్లాటూన్ బలగాలను కూడా మోహరించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే గంజాయి, ఇతర మత్తు పదార్థాల విషయమై ప్రజలను చైతన్యం పరిచేందుకు విద్యాసంస్థలు, కళాశాలలు, యూనివర్శిటీల వద్ద కోచింగ్‌లను ఏర్పాటు చేశామని, ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉన్నా గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడిన 14500 నెంబరుకు సంప్రదించాలని కోరారు. ప్రైవేటుబస్సులు, కొరియర్లలో తరలించే అవకాశం ఉన్నందున 66 మందికి నోటీసులు అందజేసినట్లు చెప్పారు. లాడ్జీలకు కూడా నోటీసులిచ్చామని, అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని చెప్పారు. పాత గంజాయి నేరస్తులు, రౌడీ షీటర్లపై కూడా నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. పదేపదే ఇటువంటి కేసుల్లో పట్టుబడితే పీడీ చట్టం ప్రయోగిస్తామని అవసమైతే జిల్లా బహిష్కరణ చేస్తామని చెప్పారు. ఇప్పటికే గంజాం జిల్లా అధికారులతో జూమ్ సమావేశం ఏర్పాటు చేసి పరస్పర సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు. 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న 35 సరిహద్దు గ్రామాల్లో సారా రవాణాపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఎస్ఇబి సహకారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాగృతి బృందాలు, సచివాలయం మహిళా పోలీసులతో కూడా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. గతంలో నాటుసారా తయారు చేసే 150 గ్రామాలు రెడ్‌జోన్‌లో ఉండేవని, నవోదయం ద్వారా ఆ గ్రామాలన్నీ గ్రీన్‌జోన్‌కి మార్చినట్లు చెపా ్పరు. దాడుల్లో పాల్గొన్న సిఐ ఆర్.ఈశ్వర్ ప్రసాద్, టౌన్ ఎస్సై గోవిందరావులను, ఇతర పోలీస్ సిబ్బందిని అభినందించారు. సమావేశంలో కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



# తిరుమలలో కాల్వలోకి దూసుకెళ్లిన కారు

## తమిళనాడు భక్తులకు గాయాలు

**తిరుమల, జూన్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** పెరుమాళ్ దర్శనం కోసం తిరుమలకు వచ్చిన తమిళనాడు తిరువళంగాడ్‌కు చెందినకుటుంబం దర్శనానంతరం శనివారం సాయంత్రం తిరుపతికి దిగు తుండగా మొదటిఘాట్‌లో చివరిమలుపు వద్ద అదుపుతప్పి రోడ్డుపక్కన కాల్వలోకి ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో కారునడుపుతున్న వ్యక్తికి కుడిచేతికి బలమైన గాయాలయ్యాయి. కారులో ఉన్న కుటుంబసభ్యులు భయపడిపోయారు. దిగే సమయంలో మలుపువద్ద కారును అదుపుచేయలేక పక్కనేఉన్న కొండగోడను ఢీకొని కాల్వలోకి ఒరిగిపోయింది. ఎడమవైపు దూసుకెళ్ళివున్నా పెద్దప్రమాదం జరిగి లోయలోకి దూసుకెళ్ళేది. సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు అక్కడకు చేరుకుని కారును తొలగించారు. గత వేరుసగా వాహనాలు మళ్ళీ మొదటిఘాట్‌లో ప్రమాదాలకు గురవుతున్నాయి.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
'e' Procurement Tender Notice No. 18/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:22.06.2023
Tender Notice No: 18/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:22.06.2023
Number of Works - 10, Value of works Rs. 1145.68Lakhs
Tender Opening Dt. 23.06.2023, Closing Date 10.07.2023
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-VIII Cell No. 9912349454.
Note: For any other details required in respect of above Tender Notice, Please Contact E.E-VIII:@ www.apeprocurement.gov.in website.

VMRDA **విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ**
పత్రికా ప్రకటన
Rc.No.11021/52/2023/L8 (E-2109776),, తేది. 13-06-2023
ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా M/s సంతోషిమాత డెవలపర్ల దరఖాస్తు, 2. M/s కాస్మోపాలిస్ డెవలపర్లు మరియు 3.పి.సత్యనారాయణ, M/s సంతోషిమాత డెవలపర్ల ప్రతినిధి, విజయనగరం జిల్లా, భోగాపురం మండలం, భోగాపురం గ్రామం నందలి సర్వే సంఖ్య 266/1, 266/10, 266/11, 266/12, 266/13, 266/14, 266/15p, 266/16, 266/18p, 266/19p, 266/20, 266/21, 266/22, 266 25, 266/26, 266/27p, 266/2p, 266/3, 266/5p, 266/6p, 266/7, 266/8, 266/9p, 268/15p, 268/25p, 268/6p, 268/7, 268/8, 268/9p, 271/1p, 271/2, 271/3, 271/6p & జగ్గయ్యపేట గ్రామం నందలి సర్వే సంఖ్య 53/4p, ఎకరములు 12.09 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి. నెం.1167/0041/LP/VMRDA/2023 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.
కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది. సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

25-6Pg7exHMNWJQE:Layout 1 6/25/23 12:21 AM Page 1



# యుద్ధ ప్రాతిపదికన గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గం పనులు

## పలు రైళ్ల రద్దు - మరికొన్ని దారి మళ్లింపు

**అనంతపురం రైల్వే, జూన్ 24 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు-గుంతకల్లుప్రధాన రైలు మార్గం, గుంటూరు డివిజన్, నల్లప్పాడు-నంద్యాల సెక్షన్‌లోని తర్లుపాడు-కంభం-జగ్గంబోట్ల కృష్ణాపురంల మధ్య కీలకమైన 18.5 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం సాంకేతిక, పనులు ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఇంజినీరింగ్, సిగ్నల్, టెలికాం, విద్యుత్ ట్రాక్షన్ విభాగాలకు సంబంధించిన పనులు పూర్తి చేసే నిమిత్తం ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను తొమ్మిది రోజులపాటు పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

రద్దు చేసిన రైళ్లు : గుంటూరు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 27 నుంచి జూలై 05 వరకు రద్దు చేయడంతోపాటు ద్రోణాచలం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 06 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 04 నుంచి 06 వరకు మూడు రోజులపాటు, హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి 05 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17225 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి 05 వరకు హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17226 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను జూలై 04 నుంచి 06 వరకు, విజయవాడ నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి 5 వరకు, ధర్మవరం నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17216 ఎక్స్‌ప్రెస్ జూలై 04 నుంచి 6 వరకు, గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17261 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి జూలై 5 వరకు, తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 6 వరకు, గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నె ంబర్ 17251ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 27 నుంచి జూలై 05 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను ఈన ఎల 28 నుంచి జూలై 6 వరకు రద్దు చేశారు. కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్07068 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28, 30, జూలై 02, 05 తేదీల్లోను, మచిలీపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్07067 ప్రత్యేక త్రై వీక్లీఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 27, 29 జూలై 01, 04 తేదీల్లో రద్దు చేశారు. అలాగే గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17253 అన్‌రిజర్వ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 06వరకు, సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 అన్ రిజర్వ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి జూలై 05 వరకు గుంటూరు-ద్రోణాచలం-గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# వైభవంగా శ్రీ వల్లీదేవసేన సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులకు చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈవో డి బ్రమరాంభ

**ఇంద్రకీలాద్రి, జూన్ 24, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఉపాలయంలో కొలువైన శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ప్రతి నెల షష్టి రోజున నిర్వహించే కళ్యాణోత్సవం వేద పండితులు శనివారం వైభవంగా నిర్వహించారు. - ఆషాడం సారె : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు శనివారం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు చింతా సింహాచలం, విజయవాడ నుండి అపరాజిత సేవా బృందం 200 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన బృందాలు కలిపి మొత్తం 400 మందికి పైగా భక్తులు ఆషాడం ఆడపడచు అమ్మవారికి సారె సమర్పణకు రాగా, ఆలయాధికారులు వారిని స్వాగతించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, 6వ అంతస్థులో అమ్మవారికి వేద పండితులు పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందచేయడం జరిగినది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవ స్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు రాగా వారిని ఆలయ ఈవో దర్భముళ్ల బ్రమరాంభ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. వీరికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వీరికి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదము అందచేశారు. కార్యక్రమంలో ఉప ఈవో పి.గురుప్రసాద్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్టు బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు పాల్గొన్నారు.

# నల్లమల సిగలో గడపగడపకు మన ప్రభుత్వం

## - మంత్రి సురేష్ సాహసోపేత పర్యటన

**ఒంగోలు, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం జిల్లా నల్లమల అటవీ ప్రాంతం. కృష్ణానది నడిఒడ్డున తెలంగాణ, ఆంధ్రా సరిహద్దు ప్రాంతం.. , ఒకప్పుడు మావోయిస్టుల షెల్టర్ జోన్‌గా ఉండేది. పోలీసుల కూంబింగ్, తుపాకుల మోత, ఖాకీ బూట్ల చప్పుళ్లతో దద్దరిల్లిపోయేది.. ఈ ప్రాంతంవైపు అధికారులు,



ఇతరులుగానీ కన్నెత్తిచూసే పరిస్థితి లేదు.. 70 కిమీ మేరకు కాలినడకన వేళ్తేగానీ అక్కడున్న గూడెంకు చేరుకోలేరు.. ఎన్నికల సమయంలో కూడ అధికార యంత్రాంగం అక్కడున్న ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవటానికి అగచాటు పడేవారు. ఎన్నికల అధికారులు, సిబ్బందిని హెలికాప్టర్ల ద్వారా అక్కడకు పంపి ఎన్నికల తంతును నిర్వహించేవారు. అలాంటి ప్రదేశమది.. విషయంలోకి వస్తే.. ప్రభుత్వం చేపడుతున్నపలు సంక్షేమఫలాలు చెంచుగిరిజనులకు అందేలా వివిధ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మహాయజ్ఞంలా చేపట్టారు. పలు సేవా కార్యక్రమాలతో గిరిజనులకు చేరువైన మంత్రిని అక్కడి ప్రజానీకం అక్కున చేర్చుకుంది..వివరాలిలా ఉన్నాయి. ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆదిమూలపు సురేష్ అటవీ ప్రాంతంలోని పాలుట్ల గిరిజనగూడెంలో విస్తృతంగా పర్యటించారు. కాగారవాణా సౌకర్యం ఇబ్బందిని దృష్టిలోఉంచుకుని ప్రత్యేకంగా 15 జీపు వాహనాలు ఏర్పాటు చేసుకుని ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతోకలిసి అక్కడకు చేరుకున్నారు. కాగామార్గమధ్యంలో నారుతడికల, పొన్నలబయలు గూడెంల్లో గిరిజనులతోఆయన సమావేశమయ్యారు.. అనంతరం పెద్దమ్మ తల్లి బేస్ కా ్యంపు వద్ద మంత్రి పూజలు చేశారు. అనంతరం 8మందికి 150 రోజుల పనిదినాలు కల్పిస్తూ ఉపాధి హామీ జాబ్‌కార్డులను అందజేశారు.. గర్భిణీలు, బాలింతలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహారం పంపిణీ చేశారు. కాగా పొన్నలబయలులో గూడెం చుట్టూ చిల్లచెట్లు తొలగించకపోతే పాములు ఇతర జంతువుల నుంచి ఇబ్బందులు ఉన్నాయని గిరిజనులు చెప్పటంతోతన సొంత ఖర్చులతో జెసిబి పంపి చెట్లు తొలిస్తామని వారికి హామీ ఇచ్చారు.అనంతరం పాలుట్లకు చేరుకున్న మంత్రి సురేష్‌కు గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు. గూడెంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.. నల్లమల అటవీ ప్రాంతంలో తమ స్థితిగతుల మార్పునకు ఎంతో కృషిచేసిన వైఎస్ విగ్రహాన్ని గిరిజనులు ఏర్పాటు చేసుకోవటం, ఆవిష్కరించే అవకాశం తనకు దక్కినందుకు నా జన్మ ధన్యమైందని మంత్రి సురేష్ పేర్కొన్నారు. గూడెంలోని రైతులకు యంత్రసేవ పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్‌ను ఆయన ప్రారంభించారు. అంతేకాకుండా నూతనంగా రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.5లక్షలతోనిర్మించిన సిమెంట్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. గూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గిరిజనుల నివాసాల్లో, ఇప్పటి వరకు విద్యుత్ సౌకర్యం కోసం మంత్రి చొరవ తీసుకుని దాదాపు రూ.8 లక్షల సొంత నిధులతో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించి వారి జీవితాలతోపాటు గిరిజన ప్రాంతాల్లో సోలార్ వీధిలైట్లతో వెలుగులు నింపారు.

# గురుకులంలో మైనర్ బాలికపై అత్యాచారం

## పోలీసులను ఆశ్రయించిన విద్యార్థిని కుటుంబం

## సమగ్ర విచారణ చేపట్టిన ఉరవకొండ పోలీసులు

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రాంతంలోని ఒక బాలికల గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుకొంటున్న 13 సంవత్సరాల వయసుగల మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందని సమాచారం. పాఠశాలలో పనిచేసిన కిందిస్థాయి ఉద్యోగితోపాటు బయటి నుంచి తాను వెంట తీసుకొచ్చిన మరొక వ్యక్తి కలిసి బాలికపై అత్యాచారం చేసినట్లు శనివారం బాలిక కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. బాధిత బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకిచ్చిన పిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే... ఉరవకొండ ప్రాంతానికే చెందిన తండ్రిలేని దళిత బాలికకు కూలిపని చేసుకునే తల్లి మాత్రమే ఉంది. గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరి అక్కడే చదువుకొంటూ ప్రస్తుతం 7వ తరగతి పాసై 8వ తరగతికి వచ్చింది. అయితే వేసవి సెలవులకు గురుకులం నుండి ఇంటికి వచ్చిన బాలిక గురుకులం తెరిచినా తిరిగి వెళ్లడానికి నిరాకరించడంతో తల్లి ఇతర కుటుంబ సభ్యులు గట్టిగా అడగ్గా తనపై జరిగిన లైంగిక దాడి గూర్చి వివరించింది. గురుకులంలో ఇదివరకు పనిచేసిన దిగువశ్రేణి ఉద్యోగి అక్కడే పనిచేస్తున్న దిగువశ్రేణి మహిళా ఉద్యోగి సహకారంతో వేసవి సెలవులకు ముందు ఉగాది పండుగ, మరుసటి రోజు రాత్రి సమయంలో గురుకులంలోని హాస్టల్‌కు మరొక వ్యక్తితో కలిసి వచ్చి తనకు మత్తుమందు ఇచ్చి నోటికి ప్లాస్టర్ వేసి కాళ్లు చేతులు కట్టి పై గదిలో కొట్టి పడేసి ఒకరి తరువాత మరొక బాలికపై అత్యాచారం చేశారని బాలిక కుటుంబం సభ్యులు చెబుతున్నారు. న్యాయం చేయాలంటూ శనివారం మధ్యాన్నం బాధిత బాలిక కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో వారు వెంటనే రంగంలోకి దిగి గురుకుల పాఠశాల, అక్కడ పనిచేసే దిగువశ్రేణి మహిళా ఉద్యోగి ఇంటికి వెళ్లి విచారించినట్లు సమాచార ం. ఇదిలావుండగా బాలికపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దిగువశ్రేణి ఉద్యోగి గత ఏడాది జూలైలో మరొక గురుకులానికి బదిలీ అయి ఉండటం విశేషం. కాగా ఈ విషయమై ఆదివారం స్పష్టత వచ్చే అవకాశం కనబడుతోంది. ఎస్ఐ ఏమన్నారంటే.. బాలిక కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ప్రభాతవార్తకు తెలిపారు. సమగ్ర విచారణ చేస్తున్నామని వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు.

# అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా వెంకటేశ్వరరావు నియామకం



**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డా.కెఎస్.వెంకటేశ్వరరావును నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు కడపలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పని చేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. గతంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేసి మంచి సేవలు అందించిన విషయం తెలిసిందే.

# డ్వాక్రా సంఘాల్లో భారీ స్కాం

## స్త్రీనిధి రుణాల్లో రూ.16.49 లక్షల స్వాహా - బ్యాంకు రుణాల్లో రూ.50లక్షల పైబడి చేతివాటం

**అమలాపురం రూరల్, జూన్ 24, (ప్రభాతవార్త) :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం డ్వాక్రా సంఘాల్లో భారీ స్కాం బయటపడింది. ఇటీవల బండారు లంక గ్రామంలో జరిగిన స్కాం మరువక ముందే మరో అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది. పేరూరు గ్రామంలో ఈ అవినీతి బాగోతం చోటుచేసుకుంది. ఆ గ్రామ విఓఏ కనకదుర్గ డ్వాక్రా సంఘాల సభ్యులను మోసం చేసి దొరికిన కాడికి దోచేసింది. స్త్రీ నిధి రుణాల్లో రూ.16,49,500 లక్షలు స్వాహా చేసింది. అంతటితో ఆగకుండా బ్యాంక్ రుణాల్లో సైతం కక్కుర్తి పడింది. డ్వాక్రా సంఘాలకు ఇచ్చిన బ్యాంక్ రుణాల్లో రూ.50లక్షల పైబడి చేతివాటం ప్రదర్శించినట్లు అధికారులు గుర్తించారు. అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలోని 38 డ్వాక్రా సంఘాలకు సంబంధించి 21 సంఘాలకు స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా రూ. 27లక్షలు పైబడి రుణాలు ఇచ్చారు. మూడు సంవత్సరాల క్రితమే ఈ రుణాలను డ్వాక్రా సంఘాల సభ్యులు తీసుకున్నారు. సభ్యులు వాయిదాలు కట్టే సమయంలో పేరూరు క్లస్టర్ విఓఏ కనకదుర్గ భారీ అవినీతి బాగోతానికి రూపకల్పన చేసింది. కరోనా మహమ్మారిని ఆసరాగా తీసుకుంది. వాయిదాల సొమ్మును వాస్తవానికి డ్వాక్రా సంఘాల అకౌంట్లో జమ చేసి తద్వారా స్త్రీ నిధి అకౌంట్‌కు జమ చేయాలి. కానీ ఇక్కడ రూల్స్‌కు వ్యతిరేకంగా వాయిదాల సొమ్మును విఓఏ కట్టించుకున్నారు. డ్వాక్రా సంఘాల సభ్యుల చేత వాయిదాల సొమ్ము కట్టించుకుని వారికి నకిలీ రసీదులు ఇచ్చారు. ఇలా సంవత్సరాలు గడిచిపోయాయి. తీసుకున్న రుణాలకు వాయిదాల గడువు కూడా ముగిసిపోయింది. అప్పు తీరిపోయిందన్న సమయానికి సభ్యులకు దిమ్మ తిరిగే షాక్ తగలింది. తీసుకున్న రుణాలకు ఇంకా బకాయిలు చెల్లించాలంటూ బ్యాంక్ అధికారుల నుండి డ్వాక్రా సంఘాల సభ్యులకు ఫోన్స్ రావడం మొదలయ్యాయి. కంగారు పడ్డ సభ్లుఉ దీనిపై ఆరా తీశారు. దాంతో



జరిగిన అవినీతి బాగోతం బట్టబయలైంది. పేరూరు గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో రుణాలు మింగేసిన విఓఏను బాధితులు నిలదీశారు. స్త్రీ నిధి ఏజీఎం లక్ష్మీ ప్రసన్న, సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్ సమక్షంలో డ్వాక్రా సంఘాల బాధితులు గగ్గోలు పెట్టారు. విఓఏ మింగేసిన తమ వాయిదాల సొమ్మును ఇప్పించాలంటూ డిమాండ్ చేశారు. నెల రోజుల్లో ఆ సొమ్ములను తిరిగి చెల్లిస్తానంటూ విఓఏ వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చారు. తాను మింగేసిన రుణాల సొమ్ములో క్లస్టర్ సీసీ లక్ష్మి పాత్ర కూడా ఉందంటూ విఓఏ బల్లగుద్ది మరీ చెప్పింది. తమ కుటుంబ సభ్యుల ఖాతాల నుండి సీసీకి రెండు లక్షల వరకు ఇచ్చానని డ్వాక్రా సంఘాల సభ్యులు, అధికారుల ముందు లేవనెత్తింది.

# బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి

**నెల్లూరు, జూన్24 ప్రభాతవార్త-విద్య** బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించి చిన్నారులను పనులకు వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు హెచ్చరించారు. శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆయన నగరంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటి సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కేసలి మాట్లాడుతూ జిల్లా టాస్ క్‌ఫోర్స్ కమిటి ఆధ్వర్యంలో ఈ నెలలోనే 23 కేసులు నమోదు చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కూడా కమిటీ సభ్యులు విధులు నిర్వహించి బాల కార్మిక వ్యవస్థ రహిత రాష్ట్రంగా ఆంధ్రాను నిలపాలన్నారు. చాన్నారుల చేత పనులు చేయించుకుంటున్న పలు హోటళ్లు , దుకాణాలు, పరిశ్రమలను తనిఖీచేసి ఆయా యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలకు వెళ్లని నిలిచిపోయిన పిల్లలను సచివాలయాలు, వాలంటీర్ల సహకారంతో గుర్తించి వారికి అవగాహన కల్పించి బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బడికి రాని పిల్లలు ఏమేమి చేస్తున్నారు, సక్రమమైన మార్గంలో ఉన్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే ప్రధానంగా బస్టాండు, రైల్వే స్టేషన్స్‌లోఉంచే నిరాధార చిన్నారులను గుర్తించి వారిని వసతి గృహాలకు తరలించి తద్వారా చదువుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. బాలల అక్రమ రవాణా, చిన్నారుల మారకద్రవా ్యల వినియోగం వంటివాటిని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక అధికారులబృందాలన్ని ఏర్పాటుచేయ్యాలన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో పోస్టర్స్, హోర్డింగ్‌లు పెట్టి బాల కార్మిక వ్యవస్థపై అందరికి అవగాహన కల్పించానలి కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రా ష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చారని, ఆయన స్ఫూర్తితో అందరూ కష్టపడి పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. సమగ్రశిక్ష జిల్లా పిఓ సిహెచ్.ఉషారాణి, కార్మికశాఖ ఉప కమిషర్ వెంకటేశ్వరారు, ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ మాధవి, ఐసిడిఎస్ పిడీ సౌజన్య, జిల్లాటాస్క్‌ఫోర్స్ కమిటి సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

# కావలి టిడిపి కార్యాలయాన్ని చుట్టుముట్టిన పోలీస్ బలగాలు

## టిడిపి నేత మాలేపాటి సహా 41 మంది నేతలు అరెస్ట్

## ఉద్రిక్త వాతావరణంలో టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**కావలి(నెల్లూరు), జూన్ 24 ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయాన్ని శనివారం రాత్రి పోలీస్ బలగాలు చుట్టుముట్టాయి. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని అరెస్ట్ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొనే పరిస్థితులలో మాలేపాటి సర్దిచెప్పి టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు 50 మందితో పోలీస్ బలగాల మధ్య వెళ్లారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, వన్‌టౌన్ సిఐ శ్రీనివాసులు, టు టౌన్ సిఐ సుధాకర్, రూరల్ సిఐ రాజేష్, ఉదయగిరి సిఐ గిరిబాబు, కలిగిరి సిఐ అహ్మద్‌బాషా, కావలి పోలీస్ సబ్‌డివిజన్‌లోని పోలీస్ సిబ్బంది టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో తిష్టవేశారు. కావలి తహశీల్దార్ మాధవరెడ్డి ఫిర్యాదును పురస్కరించుకొని టిడిపి నేత మాలేపాటితో పాటు 41 మంది టిడిపి నేతలను పోలీసులు అరెస్ట్ చేసి వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మాలేపాటిని అరెస్ట్ చేశారన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో టిడిపి నేతలు, కార్యకర్తలు టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొనింది. టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎజిపి పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి పోలీసుల నుండి ఎఫ్ఐఆర్ కాపీ తీసుకున్నారు. స్టేషన్‌లో వున్న మాలేపాటితో, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రలతో మాట్లాడారు. మాలేపాటి ఈ సందర్భంగా మాట్లాడారు. కావలి ప్రాంతంలో అక్రమ గ్రావెల్ తరలింపును అడ్డుకోవాలని తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లడం జరిగిందన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో లేరన్నారు. ఆయన వచ్చే దాకా శాంతియుత వాతావరణంలో కింద కూర్చోవడం జరిగిందన్నారు. ఏమి తప్పు చేస్తే అరెస్ట్ చేస్తారని మాలేపాటి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ చేస్తున్న అవినీతి దందా కార్యక్రమాల్ని ప్రశ్నించడం నేరంగా భావించి అధికార పార్టీ వత్తిడులకు తలొగ్గి మమ్మల్ని అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అరెస్టులకు వెనుకాడేది లేదని మాలేపాటి స్పష్టం చేశారు.

అరెస్ట్ అయిన వారు వీరే...

టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, బొట్లగుంట శ్రీహరినాయుడు, జ్యోతిబాబురావు, గుత్తికొండ కిషోర్, పోతుగంటి శ్రీకాంత్, మొగిలి కల్లయ్య, కమతం బలరాం, ఆత్మకూరి నాగరాజు,కోసూరు వెంకటేశ్వర్లు, చలంచర్ల రాజా, బుచ్చి రవి, అమరజ్యోతి, దావులూరి దేవకుమార్, ఉప్పాల శ్రీనివాసులు, స్వరూప్, షేక్ మస్తాన్, బిట్రగుంట నాగేశ్వరరావు, ప్రసాద్, సుకుమార్, ఆవుల రామకృష్ణ, పులి రమేష్, నాసిన జ్యోతిరావు, అక్కిలిగుంట సూర్యప్రకాష్, తుమ్మలపెంట వెంకటేశ్వర్లు, షేక్ రఫి, ఉప్పాల మాలకొండయ్య, పులి సుధాకర్, తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో టిడిపి మహిళలు కూడా వున్నారు. టిడిపి నేతల అరెస్ట్ తీవ్ర సంచనం సృష్టించింది.

# రష్యాలో తిరుగుబాటు

≫ బలగాలను అందించడంలేదని, పైగా క్షిపణి దాడులకుపూనుకో వడంపై వాగ్నార్‌చీఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసాడు. దీనితో ఒక్కసారిగా అనూహ్యరీతిలో రష్యాపై దండయాత్రను ప్రారంభించాడు. మిలిటరీ స్థావరాలు ఉన్న రోస్తోవ్ ఆన్‌డాన్ నగరంలోకి ప్రవేశించి మిలిటరీ స్థావరాలను తమ అధీనంలోకి తెచ్చుకున్న వాగ్నార్‌చీఫ్ 62 ఏళ్ల యెవెగెని ప్రిగోజిన్ తాము రష్యా ప్రజలకోసం ప్రాణత్యాగంచేస్తామని ప్రకటించారు. తమసేవలు వాడుకున్న రష్యా రక్షణ మంత్రిత్వశాఖ తమపైనే దాడులకు పురిగొలిపిందని, తమసేనలు మాస్కోవైపునకు సైతం కదులుతున్నాయని ప్రకటించారు. తమను దేశద్రోహిగా అభివర్ణించడం రష్యా అధ్యక్షుడు చేసిన తప్పు అని పేర్కొంటూ సేనలను మాస్కోవైపు నడిపించడంతో ఇపుడు రష్యాకు సొంతనగరాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. మిలిటరీస్థావరాలు, రోస్తోవ్‌లోని ఏరోడ్రోమ్ మా అధీనంలోనే ఉన్నాయని తెలిపారు. మిలిటరీ నాయకత్వాన్ని గద్దెదించడమే తన లక్ష్యం అంటూ ప్రిగోజిన్ తెలిపాడు. రష్యా దక్షిణప్రాంత నగరం వోరోనెజ్‌లోని ఇంధన డిపో దగ్ధంచేసినట్లు మేయర్ వెల్లడించారు. వాగ్నార్ తిరుగుబాటుదారులే ఈ దుశ్చర్యకుపాల్పడినట్లు తెలిపాడు. రక్షణమంత్రిత్వశాఖ అలసత్వం వల్లనే తమకు సరైన సమయంలో ఆయుధాలు, ఇతర యుద్ధ సామగ్రి అందలేదని, అందువల్లనే వేల సంఖ్యలో సైనికులను కోల్పోయామని, మరింత నష్టం కలుగకుండా ఉండేందుకే తాము ఉక్రెయిన్‌నుంచి ఉపసంహరిస్తామని ఒకదశలో పుతిన్‌ను కూడా హెచ్చరించారు. తిరుగుబాటు నేతపై రష్యా ఎఫ్ఎస్‌బి సెక్యూరిటీ ప్రిగోజిన్‌ను పౌరయుద్ధాన్ని రెచ్చగొడుతున్నాడని, విద్రోహక చర్యలకింద కేసునమోదుచేసి వెంటనే ఆతడిని అరెస్టుచేయాలని ఆదేశాలు జారీచేసింది. మరోవైపు రష్యా రక్షణ దళాలు కూడాప్రిగోజిన్ మాటలు పట్టించుకోవద్దని, వాగ్నార్ విధులు కొనసాగించాలని ప్రోత్సహిస్తోంది. వారి భద్రతకు మాదే హామీ అని చెపుతోంది. గడచిన 16 నెలలుగా ఉక్రెయిన్‌పై నిర్వహించిన రష్యా దండయాత్రలో వాగ్నార్ కీలకపాత్రపోషించింది. అనేక నగరాలను స్వాధీనంచేసుకోవడంలో రష్యాసేనలకు సహకరించింది. మొత్తం 25వేలమంది ఉన్నామని, మరో 25 వేలమందివరకూ పోరాటంచేస్తారని, అందరూ కూడా అవసరమైతే రష్యాప్రజలకోసం చనిపోతామంటూ టెలిగ్రామ్ సందేశం ఇచ్చాడు. ఉక్రెయిన్‌లోని తమసేనలపై నిర్వహించిన క్షిపణి దాడులవల్ల వందలాదిమందిచనిపోయారన్నారు. పిఎంసి వాగ్నార్ కమాండర్ల మండలి వెంటనే రష్యా సైనికమండలిని రద్దుచేయాలని నిర్ణయించి వెంటనే తిరుగుబాటుకు దిగుతున్నట్లుప్రకటించింది. ఈ అరాచరకానికి ఒక ముగింపు పలకాలని చెపుతున్నారు. రోస్తోవ్‌నగరాన్ని స్వాధీనంచేసుకున్న వాగ్నార్‌సేనలు ఇపుడు మాస్కోవైపు దూకుడుగా పోతున్నాయి. పరిస్థితిని గమనించిన రష్యాసేనలు రంగంలోకి దిగాయి. వీధుల్లో సైనిక వాహనాలు గస్తీతిరుగుతున్నాయి. అవసరమైతే బాంబులువేసి అయినా వాగ్నార్‌ను దారికితీసుకురావాలని రష్యా చూస్తోంది. సాయుదతిరుగుబాటుకు కుట్రపన్నారన్న అభియోగంపై ప్రిగోజిన్‌పై కేసునమోదుచేసి అరెస్టుకు ఆదేశాలు జారీచేసారు. ప్రస్తుతం రష్యాలోజరుగుతున్న పరిస్థితులపై నాటో దేశాలు బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, అమెరికా దేశాలు నిశితంగాపరిశీలిస్తున్నాయి.



# డాక్టర్ చలపతిరావుకు జాతీయ అవార్డు

**అంబాజీపేట,జూన్ 24, ప్రభాతవార్త** కొబ్బరి పంటనాశించిన తెల్లదోమ (రూగోస్ వైట్ ఫ్లై) నియంత్రణపై సమర్పించిన జీవ నియంత్రణ పరిశోధనా వ్యాసానికి కీటక విభాగ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావుకు జాతీయ అవార్డు లభించింది.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధనా కేంద్రంలో కీటక విభాగ సీనియర్ శాస్త్రవేత్తగా ఎన్నో పరిశోధనలు చేసారని కేంద్రం అధిపతి డాక్టర్ బి.శ్రీనివాసులు తెలిపారు.ఈ నెల 22,23,24 తేదీలలో ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ ఆద్వర్యంలో బెంగుళూరులోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్‌స్‌లో జరిగిన జాతీయ సమావేశంలో డాక్టర్ చలపతిరావు పాల్గొన్నారని డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు.ఈ అవార్డును ఐఎస్ఎస్ఈ అద్యక్షులు డాక్టర్ ఇ.ఎస్.గౌతమ్,యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ ఎస్.వి.సురేషాల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారని శ్రీనివాసులు తెలిపారు.

# న్యూఢిల్లీలో జాతీయస్థాయిలో విజయఘంకా మోగించిన జగ్గయ్యపేట స్విమ్మర్లకు ఘన సన్మానం

**జగ్గయ్యపేట, జూన్ 24, ప్రభాతవార్త :** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఎస్‌బికెఎఫ్ 8వ జాతీయ ఈతల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు విజయఢంకా మోగించి జగ్గయ్యపేట ఖ్యాతిని విస్తరింపజేయటం అద్భుతమని, ఈక్రీడాకారుల స్ఫూర్తి విశ్వవ్యాప్తం అవుతుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో శనివారం జరిగిన అభినందన సభలో ముఖ్యఅతిధిగా విప్ ఉదయభాను, ఆత్మీయ అతిధిగా ఛైర్మన్ రాఘవేంద్ర పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ స్విమ్మింగ్ పూల్ కాంప్లెక్స్‌లో జరిగిన పోటీల్లో స్విమ్మర్లు 8 మంది



పురుషులు, 7గురు మహిళలు, 5గురు బాలురు, ఇరువురు బాలికలు మొత్తం 22 మంది పాల్గొని మొత్తం 59 పతకాలు సాధించారు. 36 స్వర్ణపతకాలు, 19 రజిత పతకాలు, 4 కాంశ్య పతకాలతో అత్యధిక పతకాలు సాధించిన బృందంగా రికార్డు సృష్టించారు. ఈసందర్భంగా విజేతలను ఉదయభాను, రాఘవేంద్ర పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మీలను ప్రత్యేకంగా అభినందించారు. ఉదయభాను మాట్లాడుతూ జాతీయ స్థాయిలోనే కాకుండా గత ఏడాది నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఈతల పోటీల్లో కూడా పాల్గొని పతకాలు సాధించటం జగ్గయ్యపేట ప్రాంతవాసులకు గర్వకారణమన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో అతి త్వరలో స్విమ్మింగ్‌పూల్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు విప్ ఉదయభాను ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర వెల్లడించారు. స్విమ్మింగ్‌పూల్‌కు నీటిని అందించే బోరు పంపును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నీటి సౌలభ్యంలోని లోపం వలననే ప్రారంభించిన అనంతరం వినియోగంలో జాప్యం వాటిల్లిందని, ఈసమస్య కూడా అతి శీఘ్రంగా పరిష్కరిస్తున్నామని అన్నారు.





# ప్రభుత్వ పాఠశాలలో టోఫేల్ ట్రైనింగ్

## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివే విద్యార్ధులను ప్రపంచ స్థాయిలో ఎదిగేలా చూడలన్నదే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్సీపీ జాతీయ కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్ధులను టోఫెల్ పరీక్షకు సన్నద్ధం చేస్తూ ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఎడ్యుకేషన్ టెస్టింగ్ సర్వీసెస్ (ఈటీఎస్)తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా అమెరికన్ యూరోపియన్ ఉచ్చారణలో పిల్లలకు నైపుణ్యాలనను పెంపొందిస్తారని చెప్పారు. విదేశీ యాసను అర్ధం చేసుకోవడమే కాకుండా విద్యార్ధులు చక్కగా మాట్లాడేలా శిక్షణ ఇస్తారని తెలిపారు.

**సురక్షిత సీట్ల కోసం వెతుకులాట:**

ఈసారి ఎక్కడి నుంచి పోటీ చేస్తారో చెప్పలేని దయనీయ స్థితిలో ప్రతిపక్ష నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. సురక్షిత సీట్ల కోసం వెతుకులాట ఇంకా కొనసాగుతూనే ఉందని చెప్పారు. రెండుచోట్ల కాకుండా ఒక్క సీట్లో మాత్రమే బరిలోకి దిగుతామని చెప్పే ధైర్యం లేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున నేను చెబుతున్నా.. మా పార్టీ నుంచి ఎవరూ రెరండు సీట్లలో పోటీ చేయరని మిగతా 9లో

# సురక్షిత సీట్ల కోసం వెతుకులాడుతున్న ప్రతిపక్షాలు

## -వైసిపి నుంచి ఎవరూ రెండు సీట్లలో పోటీ చేయరు ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, జూన్ 24, ప్రభాతవార్త

ఈసారి ఎక్కడి నుంచి పోటీచేస్తారో చెప్పలేని దయనీయ స్థితిలో ప్రతిపక్ష నేతలున్నారని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఎద్దేవా చేసారు. ఎక్కడి నుంచి పోటీచేస్తే బాగుంటుందని ముందునుంచే సురక్షిత సీట్లకోసం వెతుకులాట ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. అయితే రెండుచోట్ల కాకుండా ఒక్క సీట్లో మాత్రమే బరిలోకి దిగుతామని చెప్పే ధైర్యం లేదని విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నేను చెబుతున్నాను మా పార్టీ నుంచి ఎవరూ రెండు సీట్లలో పోటీ చేయరని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి హామి ఇచ్చారు.

# నూటికి నూరు శాతం అందరి మోములోనూ నవ్వు చూడాలనే జగనన్న తాపత్రయం

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఏ ఒక్కరు అర్హత కలిగి కూడా ప్రభుత్వం నుంచి పొందుకోవాలసిన సంక్షేమ లబ్ధి నూటికి నూరు శాతం అందించేందుకే సీఎం జగన్‌సాయి శక్తుల ప్రయస పడుతున్నారని అందులో భాగంగనే జగనన్న సురక్ష పథకం అమలు చేసి కుల, మత, పార్టీ వర్గ తారతమ్యాలు చూడకుండా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. గ్రామంలో పలు సమస్యలు పరిష్కారం ముకుందాపురం గ్రామంలో మంత్రి పలు సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించారు. గ్రామంలో సమస్యాత్మకంగా ఉన్న దాదాపు 100 ఎకరాల భూ సమస్యను పరిస్కరించేందుకు ఎమ్మార్వోను ఆదేశించారు. డ్రైనేజీ సిసి రోడ్లు విద్యుత్ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. భర్త పిల్లలను కోల్పోయిన మహిళల ఆర్థిక సహాయం చేసి తనకు ప్రభుత్వం ద్వారా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మరో బాలిక ఇంటర్ చదువు కొనసాగించేందుకు తనవంతు సహాయసహకారాలు అందిస్తామని చెప్పారు. గ్రామానికి ప్రభుత్వ ఏర్పడిని తర్వాత ప్రజలకు అందించిన 7,13,56,194 కోట్ల రూపాయల సంక్షేమాన్ని వివరించారు. ప్రతి ఇంటికి మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేశామని వాటికి గాను 75,5లక్షల రూపాయలు ఖర్చు చేశామని అదేవిధంగా 40వేల లీటర్ల నీటిసామర్థ్యం కలిగిన నూతన వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్నట్లు మరో 20వేల లీటర్ల ట్యాంక్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. 388 కొళాయిలకు మిగతా 9లో

# జనాన్ని దోచుకునేందుకు చంద్రబాబు మరో ప్రయత్నం

## బాబు మాటలు నమ్మి మోసపోవద్దు : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



అనకాపల్లి, జూన్ 24, ప్రభాతవార్త

సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ప్రజా సంక్షేమం కోసం నవరత్నాలు వంటి పథకాలను ఎందుకు అమలు చేయలేకపోయారో జనం ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి మండలం మారేడుపూడి గండివానిపాలెం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంతి ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు లబ్ధిపత్రాలను అందజేశారు. పూసల కాలనీకి మం త్రి అమర్నాథ్ వెళ్లినప్పుడు అక్కడ మహిళలుతమకు చర్చి కాలని అలాగే సిక్కు సంఘాలు నాయకులు తమకు గురుద్వార్ కావలని కోరారు. అదేవిధంగా సిక్కులు తమకు ఇళ్ల పట్టాలు కావాలని మంత్రిని కోరగా ఆయన అధికారులను పిలిచి దీనికి సంబంధించిన వివరాలు సేకరించాని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ప్రజాధనాన్ని దోచుకుని దాచుకున్నారే తప్ప ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టలేదని విమర్శించారు. ఎన్నికల దగ్గర పడుతున్న ఈ తరుణంలో మళ్లీ జనం ముందుకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన మిగతా 9లో


# విశాఖలో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి జన్మదిన వేడుకలు



9లో

# ప్రభుత్వ పనితీరులో సద్విమర్శలను ఆహ్వానిస్తాం

## రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



జగదాంబ, జూన్ 24, ప్రభాతవార్త

ప్రభుత్వ పనితీరులో లోపాలున్నా, అవకతవకలు జరిగినట్టు ఆధారాలున్నా విపక్ష నేతలు వెలికి తీయవచ్చునని, వారి సద్విమర్శలను ఆహ్వానిస్తామని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. అవేమీ అంటే లోపాలున్నా, అవకతవకలు దొరక్కకపోతే మంచి పనులు ఏంచేయగలరో నమ్రశక్యంగా ప్రజలకు చెప్పవచ్చున్నారు. అంతేకాని గంటకో మాట, గడియకో విమర్శ చేస్తూ ప్రతిపక్షాలు తమ అజ్ఞానం, మూర్ఖత్వాన్ని బహిర్గతం చేసుకోవడం రాజకీయం అనిపించుకోదని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

# నృసింహా స్వామి వారికి భక్తుల తాకిడి






9లో

# జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయడం మనందరి బాధ్యత

## మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



8లో



# వైసీపీలో చేరిక టిడిపి, జనసేనకు చెందిన 14 కుటుంబాల నాయకులు

## రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



9లో

# ప్రజలను మెరుగైన వైద్య సేవలు అందించండి

## సిడిఎంఎ జిల్లా ప్రత్యేక అధికారి పి.కోటేశ్వరరావు



9లో

# గిరి ప్రదక్షిణలో ప్లాస్టిక్ వాడకం నిషేధం

## జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ



9లో

# జూలో ఆడపులి జానకి మృతి



ఆరిలోవ, జూన్ 24, ప్రభాతవార్త

విశాఖ ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల (జూ పార్కు)లో 22 ఏళ్ళ వయస్సుగల జానకి అనే ఆడపులి గత కొన్ని రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందినట్లు జూ క్యూరేటర్ నందని సలేరియా ఓ ప్రకటనలో తెలిపారు. 22 సంవత్సరాల వయస్సుతో జానకి పులుల యొక్క సగటు జీవన వయస్సుకు మించి జీవించందని, దురదృష్టవశాత్తు కొన్ని నెలలుగా ఆరోగ్యం క్షీణించడంతో జూ వెటర్నరీ సిబ్బంది చికిత్స అందజేసిన వృద్ధాప్యంలో ఉన్నందున జానకి ఆహారం తీసుకోకపోవడంతో మృతిచెందినట్లు తెలిపారు.

## ప్రభుత్వ స్థలం ఆక్రమణ అడ్డుకున్న రెవెన్యూ అధికారులు



పాయకరావుపేట, జూన్ 24 (ప్రభాతవార్త)

స్థానిక మండలపరిషత్ సమీపంలో అంబేద్కర్‌పార్కు ఎదురుగాగల డ్రైనేజీ ప్రక్కనగల కొంతప్రభుత్వ స్థలాన్ని పార్వతి అనే మహిళ ఆక్రమించేందుకు ప్రయత్నిస్తుండంతో రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. మండల కాంప్లెక్సు పక్కన గల రోడ్డు ఆక్రమణకు గురైన విషయం తెలిసిందే. ఈ రోడ్డు ఆక్రమణలను తొలగించాలని ఎంపిటిసి రమాకుమారి కోర్టును ఆశ్రయించారు. ఈ నేపధ్యంలో కోర్టులో ఈఆక్రమణ కేసు నడుస్తోంది. కాగా కొత్తగా ఖాళీప్రభుత్వస్థలం ఆక్రమించేందుకు పార్వతి ప్రయత్నిస్తున్నారని తహసీల్దార్‌కు ఎంపిటిసి రమాకుమారి ఇచ్చిన ఫిర్యాదుపై ఆర్ఐ సంఘటన స్థలానికి వచ్చి ఖాళీ స్థలం ఆక్రమణను ఆపివేశారు. ఈ ప్రభుత్వ ఖాళీ స్థలంలో ప్రతిఏడాది అమ్మవారిని నిలబెట్టడం ఆనవాయితీ అని కొంతమంది అమ్మవారిని నిలబెట్టకుండా అడ్డుకునేందుకు ఈ స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఎంపిటిసి రమాకుమారి ఆరోపించారు. డ్రైనేజీ పక్కన ఉన్న ప్రభుత్వఖాళీ స్థలాన్ని ఎవరు ఆక్రమించినా ప్రస్తుతం ఉన్న రోడ్డుకు ఇబ్బంది అవుతుందని ప్రజల ఇబ్బంది నేపధ్యంలో ఆక్రమణదారులు అలాంటి సాహసానికి ముందుకు రావద్దని రమాకుమారి హెచ్చరించారు.

## నవోదయకు కనోసా స్కూల్ విద్యార్థిని ఎంపిక

పాయకరావుపేట, జూన్ 24 (ప్రభాతవార్త)



2023–24 విద్యా సంవత్సరానికిగాను జరిగిన నవోదయ 6వతరగతి ఎంట్రన్స్ పరీక్షకు స్థానిక కనోసా స్కూల్ విద్యార్థిని పి వైష్ణావిత అర్హత సాధించారు. అర్హత సాధించిన వైష్ణావితను స్కూల్ ప్రిన్సిపాల్ సంతాన ధామస్, సిస్టర్ ఫిలో, పిఇటి శ్రీను వీరంతా అభినందించారు.

## జూలై 1నుంచి 28వరకూ పేటలో జగనన్న సురక్షాపథకం

పాయకరావుపేట రూరల్, జూన్ 24 (ప్రభాతవార్త)



పాయకరావుపేట మండలంలో జగనన్న సురక్షాపథకంనకు సంభందించిన వివిధశాఖాలాలపై ఎంపీడీఓ సాంభశివరావు సమాయత్తమయ్యారు. శనివారం మండలంలోని పిఎల్‌పురం గ్రామంలో జగనన్న సురక్షాపథకంపట్ల ముందుగా అవగాహన కలుగజేసారు. ఇందుకు సంభందించిన యాప్ పనితీరుపట్ల తెలియచేసారు. జూలై 1నుంచి 28వతేదీవరకూ గ్రామాలవారీగా ఈ కార్యక్రమానికి సంభందించిన షెడ్యూల్‌ను ఎండీఓ తెలియజేశారు. జూలై 1వ తేదీన రెండు టీమ్‌లుగా పిఎల్‌పురం, పాయకరావుపేట–1, 3వతేదీన నామవరం, పాయకరావుపేట–2, 5వ తేదీన గుంటపల్లి, పాయకరావుపేట–3, 7వతేదీన అరట్లకోట, పాయకరావుపేట–4, 10వతేదీన మంగవరం, పాయకరావుపేట–5, 12వతేదీన గోపాలపట్నం, పాల్తేరు–1, 14వ తేదీన పెంటకోట, పాల్తేరు–2, 17వతేదీన ఎంఎస్‌పేట, సత్యవరం–1, 19వతేదీన పెదరామభద్రం, సత్యవరం–2, 21వ తేదీన శ్రీరామపురం, పాల్‌మన్‌పేట, 24వతేదీన ఎస్‌నర్సాపురం, ఈదటం, 26వ తేదీన రాజవరం, కుమారపురం, 28వతేదీన వెంకటనగరం పైనపేర్కొన్న గ్రామాలవారీగా జగనన్న సురక్షాపథకంనకు సంభందించిన వివరాలను ఎండీఓ సాంభశివరావు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌డి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఆగని రియల్‌ఎస్టేట్ వ్యాపారుల దూకుడు

**అక్రమంగా భూమికలువ గట్టు ఆక్రమణ- ఇరిగేషన్ అధికారులకు సర్పంచ్ ఫిర్యాదు**



పాయకరావుపేట, జూన్ 24 (ప్రభాతవార్త)

పాయకరావుపేటలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకూ హద్దుదాటుతున్నాయి. నిభందనలకు విరుద్ధంగా అనేక లేఅవుట్‌లు వెలిసాయి. పాయకరావుపేట ఉడా పరిధిలో ఉన్నప్పటికీ చాలామంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉడా లేఅవుట్లు వేయకుండా పంచాయితీ ద్వారానే లేఅవుట్లువేసి పంచాయితీ అప్రూవల్ పొందుతున్నారు. పంచాయితీకి కేటాయించిన 10శాతం కమ్యూనిటీసైట్ కూడా పూర్తిస్థాయిలో ఇవ్వడంలేదు. నిభందనల ప్రకారం గతంలో ఇలాంటి లేఅవుట్లలో రిజిష్ట్రేషన్లు నిలిపివేశారు. అధికారులు కొన్ని నిబంధనలను సడలించి పంచాయితీ ద్వారా అప్రూవల్ పొందిన స్థలాలు కూడా బిల్డింగ్ ప్లాన్లు కట్టించుకుని రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోంది. వాస్తవానికి పంచాయితీ ద్వారా అప్రూవల్ పొందిన లేఅవుట్లలో స్థలాలు నాన్‌లేఅవుట్లుగానే పరిగణించాలి. లబ్ధిదారుడికి ఖర్చులన్నీ నాన్‌లేఅవుట్ సైట్ కొంటే ఎంత ఖర్చువుతుందో పంచాయితీ అప్రూవల్ లేఅవుట్‌లో కొన్న దానికి ఇంచుమించుగానే అంతే ఖర్చవుతుంది. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇలా ప్రజలను తలక్రిందులు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం ముడుపులు మూడుపువ్వులు ఆరుకాయలు అన్న చందంగా సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని నామవరం రెవెన్యూపరిధిలో సీతారాంపురం గ్రామరోడ్డు ఎదురుగా సుమారు 6.30ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఒక లేఅవుట్ వేస్తున్నారు. ఈ లేఅవుట్ ఇంకా పంచాయితీ దృష్టికి రాలేదు. మరి ఉడా ఆమోదం పొందుతుందో లేదో తెలియదు. ఈ స్థలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూమికలువగట్టు తప్ప స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకున్నారని నామవరం గ్రామసర్పంచ్ కురందాసుశివ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదుచేసారు. దీంతో ఇరిగేషన్ ఏఈ లోకేష్ లేఅవుట్ వేస్తున్న భూమికాలువ గట్టును పరిశీలించి నిభందనలకు విరుద్ధంగా భూమికాలువ గట్టు తొలగించడం మంచిపద్ధతికాదని రియల్‌ఎస్టేట్ వ్యాపారులను హెచ్చరించారు. తక్షణమే తొలగించిన గట్టు వేయాలని ఆదేశించారు. కాగా ఇరిగేషన్ ఆదేశాలతో కొద్దిమేర రియల్ ఎస్టేట్ వ్యాపారులు గట్టువేసారు. ఇంకా కొంతమేర గట్టువేయాల్సివుంది. ఈ గట్టుపూర్తిగా సక్రమగా ఏదో కాలువకుగట్టువేసామని అన్నట్లు వేసారని తక్షణం అధికారులు సర్వేనిర్వహించి భూమికాలువ గట్టు ఎంతవరకూ ఉండో అంతవరకూ గట్టువేయించాలని నామవరంగ్రామసర్పంచ్ కురందాసుశివ డిమాండ్ చేస్తున్నారు. కాగా ఈలేఅవుట్‌లో నిభందనలకు విరుద్ధంగా ఆవగాలువలో పూడికతీత మట్టితో పల్లపుప్రాంతాన్ని పూడ్చినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే.



## శెట్టిపాలెంలో టిడిపి చైతన్య బస్సు యాత్రకు ఘనస్వాగతం

మాకవరపాలెం జూన్ 24 (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రజల భవిషత్‌కు గ్యారంటీ అంటూ తెలుగుదేశంపార్టీ చేపట్టిన చైతన్య బస్సుయాత్రకు మాకవరపాలెం మండలంలో ఘనస్వాగతం పలికారు. ఈమేరకు శనివారం మండలంలోని శెట్టిపాలెంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రులకు మండల టిడిపి అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు శెట్టిపాలెం సర్పంచ్ టిడిపి అధికారి ప్రతినిధి అల్లు రామురామునాయుడు ఆధ్వర్యంలో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో తరలివచ్చి టిడిపి నేతలకు స్వాగతం పలికారు. మరిముఖ్యంగా శెట్టిపాలెం మహిళలు ఉత్తరాధ్ర జిల్లాలనుంచి తరలివచ్చిన టిడిపి నాయకులకు (శ్రీ ఒక్కరికి మంగళహారతులతో స్వాగతం పలికారు. వివిధ జిల్లాలనుంచి నుంచి వచ్చిన నేతలకు నర్సీపట్నం నియోజవర్గ నాయకులకు సర్పంచ్ అల్లు రామునాయుడు నివాసంలో ఆతిథ్యం ఇచ్చి వారికి తేనీటి విందుతోపాటు ఘనస్వాగతం పలికారు. ఉదయం 8 గంటల నుంచే శెట్టిపాలెం సర్పంచ్ నివాసంతోపాటు తాళ్లపాలెం–నర్సీపట్నం ప్రధాన రహదారిలో వాహనాలతో నిండిపోయింది. టిడిపి నేతలు వచ్చే సమయానికి శెట్టిపాలెంలో విపరీతమైన ట్రాఫిక్ పెరిగిపోవడంతో పోలీసులకు. సైతం నివారించేందుకు నానాఅవస్థలు పడవలసి వచ్చింది. ప్రధాన రహదారిలో దారిపొడవునా వాహనాలతో ఈ ప్రాంతమంతా టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు అభిమానులతోమయం మయంగా మారింది. శెట్టిపాలెంలో అల్లురామునాయుడు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చి టిడిపి నేతలను సైతం మంత్రముగ్ధులను చేయడంతోపాటు నాయుడుని వారు ప్రత్యేకంగా అభినందించారు. చైతన్య బస్సుయాత్రకు తరలివచ్చిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రులకు మాజీ ఎంపీలకు మాజీ ఎమ్మెల్యేలకు టిడిపి సీనియర్ నాయకులకు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు వారి సాధర స్వాగతం పలికారు. అన తరం చైతన్య యాత్రలో భాగంగా వివిధ జిల్లాలనుంచి వచ్చి నేతలు బస్సులో ప్రధాన రహదారి గుండా భీమబోయినపాలెం మీదగా రావపల్లి కూడలి సమీప కామేశ్వరి అమ్మవారి ఆలయం వరకూ భారీ టిడిపి శ్రేణులు తరలిరాగా భారీ ర్యాలీ నిర్వహించారు. అమ్మ వారి గుడివద్ద అప్పటికే టిడిపి సీనియర్ నాయకులు రుత్తల జోగిపాత్రుడు ఆధ్వర్యంలో భారీ మహిళలు తరలివచ్చి టిడిపి నేతలకు ఘనస్వాగతం పలికారు.



## 26న లోదొడ్డిలో గడప గడపకూ మన ప్రభుత్వం : యంపిడిఓ ఎల్.యాదగిరీశ్వరరావు

రాజవొమ్మంగి, జూన్ 26, (ప్రభాతవార్త)

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీలో ఈనెల 26 తేదీ సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని రాజవొమ్మంగి యంపిడిఓ ఎల్.యాదగిరీశ్వరరావు తెలిపారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌భాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ పాల్గొనాలని ఆయన కోరుచున్నారు.

## రాష్ట్రంలో జనం బాగుపడాలంటే జగన్ పోవాలి : అయ్యన్న

మాకవరపాలెం జూన్ 24 (ప్రభాతవార్త)



జనం బాగుపడాలంటే జగన్ పోవాలని సైకో ముఖ్యమంత్రి దరిద్రం వదిలితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈమేరకు శనివారం మండలంలో భవిషత్ గ్యారంటీ బస్సు యాత్రను నర్సీపట్నం నియోజవర్గంలో శెట్టిపాలెంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాచపల్లి కూడలిలో కామేశ్వరి అమ్మవారి గుడి వద్ద చైతన్య యాత్రలో పాల్గొన్న టిడిపి నేతలు అమ్మవారి గుడిలో ప్రత్యే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేతన్యయాత్రలో పాల్గోన్న టిడిపి నేతలకు స్వాగతం పలుకుతూ అయ్యన్న మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజల నెత్తున నిత్యవసర వస్తువులు భారంగా మారిందన్నారు. మాకవరపాలెం మండలంతోపాటు నర్సీపట్నం నియోజవర్గంలో వేలాదా ఎకరాలు పంటపొలాలు సస్యశ్యామల మారే సుజలస్రవంతి ప్రోజెక్ట జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అర్. వై. పాత్రుడు మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో రైతాంగానికి ఎటువంటి అయుకట్టు అధారం లేకపోవడంతో వర్షాధారంపై అదారపడవలసి వస్తుందన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఖాయమని నేతలు మాకవరపాలెం రైతుల సమస్యలు పరిష్కరించడంతో పాటు అన్‌రాక్ భూనిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని పాత్రుడు కోరారు. కార్యక్రమంలో శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం జిల్లాలకు చెందిన టిడిపి ముఖ్యనాయకులు మాజీ మంత్రులుతోపాటు నర్సీపట్నం నియోజవర్గ నాయకులు మాకవరపాలె మండంలోని ముఖ్యనాయకులు అల్లు రామునాయుడు జోగిపాత్రుడు రుత్తలశేషుకుమార్ శీరంరెడ్డి చినబాబు చిటికిల బుచ్చియ్యనాయుడు రుత్తల నందకిషోర్ లాలంరాము కేతిరెడ్డి చిరంజీవి తెలుగుయువత నాయకులు పాసెపుసురేష్ గనిశెట్టిస్వామి నర్సీపట్నం అయ్యన్న కుమారుడు చింకాయల రాజేష్ జెడ్పీటిసి సుకలరమణమ్మ అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## బాలికపై అత్యాచారం చేసిన వారిని కఠినం శిక్షించాలి

చోడవరం, జూన్ 24, (ప్రభాతవార్త)



విశాఖ జ్ఞానానందాశ్రమంలో రెండేళ్లగా బాలికపై అత్యాచారానికి ఒడిగడుతూ చిత్రహింసలకు గురి చేస్తున్న ఆశ్రమ నిర్వాహకుడు పరిపూర్ణానంద స్వామిని కఠినంగా శిక్షించాలని చోడవరంలో పీడీఎస్‌వో మరియు స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన చేపట్టారు. ఇందులో భాగంగా స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓవీవీఎస్ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ 15సంవత్సరాల వయసు గల బాలికను గత రెండు సంవత్సరాలుగా గదిలో బంధించి గొలుసులతో కట్టి రోజు గంజి, అన్నరం ఎడుతూ కాల కృత్యాలకు కూడా బయటకు పోకుండా గదిలో నిర్భందించి రాత్రి వేళల్లో లైంగికంగా వేధిస్తున్న పరిపూర్ణానంద స్వామికి వెంటనే కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అన్ని ఆశ్రమాలలో జరుగుతున్న అకృత్యాలపై కమిషన్లు (కమిటీ) వేసి ప్రభుత్వ దర్యాప్తు చేపట్టాలి. దేశంలో బాలికలపై మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా గట్టి భద్రతా చర్యలు చేపట్టి సినిమా టీవీ పోర్న్ సైట్లలో వస్తున్న విష సంస్కృతిని అరికట్టాలన్నారు. అలాగే పీడీఎస్‌వో జిల్లా నాయకులు ఎస్.రుద్రి మాట్లాడుతూ 75ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా ఆశ్రమాలలోని మరియు బయట అన్ని చోట్ల కూడా బాలికలకు చిన్నారులకు రక్షణ లేదంటే ఇది కచ్చితంగా మన ప్రభుత్వాల వైఫల్యమే నని దుయ్యబట్టారు. కావున అనాధ బాలికలకు విద్య, వైద్యం అన్ని సదుపాయాలను ప్రభుత్వమే బాధ్యతగా చేపట్టి ఇలాంటి దొంగ బాబాలకు కఠిన శిక్షణ అమలు చేసి ఆ చిన్నారులకు న్యాయం చేయాలన్నారు. అలాగే విద్యాలయాల్లో పని ప్రదేశాలలో మహిళలను వేధింపులకు గురి చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఏ.లక్ష్మీ, శ్రీను, తదితర విద్యార్థినులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులకు ప్రభుత్వ పథకాలు చేరాలి

**కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు**

కశింకోట, జూన్ 24 (ప్రభాతవార్త)



కశింకోట మండల పరిషత్ కార్యలయంలో శనివారం సర్వసభ్య ఎంపీపీ కలగ లక్ష్మి గున్నయ్యనాయుడు అధ్యక్షతన కశింకోట మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రెవేన్యూ, విద్య, వైద్య, విద్యుత్ అధికారులు రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్, అటవిశాఖ, మండల వివిధ శాఖల అధికారులు తో సమావేశం జరిగింది. ముందుగా ఎంపీడీవో వివి రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమం త్రి జగన్మోహన్‌రెడ్డి కొత్తగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలని అక్ష్యంతోనే ఈ పథకం ప్రవేశపెట్టారని వివరించారు. ఈ సురక్ష పథకం సచివాలయ వాలంటీర్లతో సర్వే చేయించి జూలై 1 నుంచి ఆగష్టు నెలాఖరకు సర్వే పూర్తి చేసి ప్రభుత్వానికి నివేధిక అందించాలని జగనన్న సురక్ష పథకం ఉద్దేశ్యమని తెలిపారు. ఎంపిపి కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో గల సమస్యలను తెలపాలని కోరారు. అనంతరం



సంబందిత అధికారులు సమస్యల పరిస్కార మార్గాలను ప్రజాప్రతినిధులకు తెలియజేసారు. ఇంకా మండల సర్వసభ్య సమావేశంలో మండలంలో గల సమస్యల పరిస్కారానికి చర్చ నిర్వహించారు. జడ్పీటిసి సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు మాట్లాడుతూ మండల ప్రజలకు రెవేన్యూ సమస్యల తలెత్తకుండా సమస్యలు పరిస్కారం చేయాలని తహాశీల్దారు సత్యనారాయణకు చెప్పారు. మండల సమావేశంలో వైస్ ఎంపీపీలు నమ్మి మీనాగణేష్, పెంటకోట జ్యోతీశ్రీనివాసరావు, కశింకోట సర్పంచ్ మంత్రి జయరజని, అధికారులు తహాశీల్దారు.జి.సత్యనారాయ. ఎంపిడిఓ వివిరవికుమార్, మండల విద్యాశాఖాధికారులు కె.చిట్టిబాబు, కెఎస్ఎన్ మూర్తి, మండల జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అద్దంకి సతీష్, ఇన్‌చార్జ్ మండల విస్తరణాధికారి జి.రమేష్, డిప్యూటీ తహాశీల్దారు కె.సురేష్‌నాయుడు, ఎంపీటిసిలు, సర్పంచ్‌లు పాల్గోన్నారు.

## ప్రతీ ఇంటికి నేరుగా వెళ్లి జగనన్న సురక్ష పథకం సర్వేచేయాలి

మాకవరపాలెం జూన్ 24 (ప్రభాతవార్త)



జగనన్న సురక్ష పథకం గూర్తి ప్రజలు వివరించి సర్వేలో అన్ని అంశాలు ఉండే చూడాలని ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ తెలిపారు. ఈమేరకు శనివారం మండలంలోని తామరం రామన్నపాలెం గ్రామాల్లో పర్యటించి జగనన్న సురక్ష పథకానికి జరుగుతున్న సర్వేను ఎంపిడిఓ పరిశీలించారు. ఈసందర్బంగా గ్రామవాలంటీర్లకు సర్వేలో ఏవిదమైన అంశాలు పరిగణలోకి తీసుకోవాలో సూచించారు. ప్రధానంగా విధ్యార్ధులకు అవసరమైన కుల, అధాయ దృవపత్రాలతోపాటు ప్రజలకు అవసమైన దృవపత్రాలు జారీకి అవసరమైన గుర్తింపు అధార్‌కార్డు రేషన్‌కార్డు వంటి తీసుకొని ప్రజలు నుంచి సేకరించాలన్నారు. కార్యక్రమంలో తామరం పంచాయితీ కార్యదర్శి బాలదొర వాలంటీర్లు పాల్గోన్నారు.

## 26న కల్తీకల్లు త్రాగి మరణించిన ఐదు కుటుంబాలకు చెక్కులు పంపిణీ

**మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ**

రాజవొమ్మంగి, జూన్ 24, (ప్రభాతవార్త)

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో కల్తీకల్లు త్రాగి ఏడాది క్రితం ఐదుగురు చనిపోయిన విషయం తెలిసిందే. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఈసమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారని, ఈఐదు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఒక్కో కుటుంబానికి రూ.3లక్షలు వంతున చెక్కులు వచ్చాయని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. 26 తేదీన ఆచెక్కులను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే రోజులు లోదొడ్డిలో జరిగే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పాల్గొంటారని, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని రామకృష్ణ విజ్ఞప్తి చేసారు.

## జీపు జాతాను జయప్రదం చేయండి : అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.నిర్మల

రాజవొమ్మంగి, జూన్ 24, (ప్రభాతవార్త)

అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారానికై ఐసిడియస్‌పరిరక్షణ కొరకు ఈనెల 25, 26, 27 తేదీల్లో రంపచోడవరం డివిజన్ పరిధిలో జరిగే జీప్‌జాతాను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బి.నిర్మల, జిల్లా నాయకురాలు కె.వెంకటలక్ష్మి శనివారం ప్రకటనలో పిలుపు నిచ్చారు. 25న రాజవొమ్మంగి, 26న అడ్డతీగల, వైరామవరం, 27న గంగవరం, దేవీపట్నం, మారేడుమిల్లి మండలాలు మీదుగా రంపచోడవరం చేరుకుని అక్కడతో జాతా ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్వడీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## ప్రారంభమైన సురక్ష సర్వే దరఖాస్తుల స్వీకరణ వేంపాడులోర్యాలీ... ఇంటింటికి అధికారులు

నక్కపల్లి, జూన్ 24, (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీ ముందుకు మీ ప్రభుత్వం అంటు నిర్వహిస్తున్న సురక్ష కార్యక్రమం మండలంలోని అన్ని సచివాలయాలు పరిధిల్లో ఆయాయా కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వార్డు వాలంటీర్లు శనివారం ప్రారంభించారు. మండల పరిషత్ ప్రత్యేకాధికారి త్రినాథ్‌రావు పర్యవేక్షణలో ఎండివో దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఉపతహశీల్దార్ నీరజా, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, వ్యవసాయాధికారి ఉమా ప్రసాదులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో సురక్ష కార్యక్రమంలో కీలకమైన దరఖాస్తులు స్వీకరణ ప్రారంభించారు. ఎవరికి ఎటువంటి ధృవపత్రం అవసరమో అందుకు సంబంధించి సేకరిస్తున్నారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యోద్ధేశం ప్రజలకు వివరించేందుకు మండలంలోని కాగిత, వేంపాడు గ్రామాల్లో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ర్యాలీ నిర్వహించడంతో పాటు ఎండివో దెందుకూరి సీతా రామరాజు, తహశీల్దార్ అంబేద్కర్‌లు సారధ్యంలో సాగింది. ఈ మేరకు వేంపాడులో ఇంటింటికి జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్ధేశ్యాన్ని గ్రామస్తులకు ఎండివో సీతారామరాజు పూర్తి స్థాయిలో వివరించారు. ఈ అవగాహన ర్యాలీలో మాజీ డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఏడిద సూర్యనారాయణ, సచివాలయ కార్యదర్శి, మజ్జి శ్రీను, హౌసింగ్ ఎఇ రాజు, మహిళా పోలీసులు ఉన్నారు.

## గొడిచెర్ల పిహెచ్‌సి వైద్యాధికారిగా మురళీకృష్ణ

నక్కపల్లి, జూన్ 24, (ప్రభాతవార్త)



మండలంలోని గొడిచెర్ల పిహెచ్‌సి వైద్యాధికారిగా మురళీకృష్ణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసి డాక్టర్ కిషోర్ కుమార్ పాయకరావుపేట మండలం మంగళవారం నుంచి బదిలీపై వచ్చారు. ఈ ప్రాంతంలో ఉత్తమ వైద్య సేవలందించిన కిషోర్ బదిలీ అయిన ఆయన స్థానంలో ఉత్తమ సేవలు అందించే వైద్యలు మురళీకృష్ణ రావడంతో మెరక ప్రాంతపు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు డాక్టర్ మురళీకృష్ణను గొడిచెర్లకు చెందిన యువకులు నల్లం దొరబ్బాయి, రత్నాజీ, రమేష్, పేకేటి బాబు, సాయి, చింతరెడ్డి చరణ్, నాని, ఆనంద్‌లు ఘనంగా సత్కరించారు. ఈ ప్రాంతానికి సేవలందించే విషయంలో కృషి చేస్తానని డా.మురళీకృష్ణ పాత్రికేయులకు తెలిపారు.

## విజయవంతంగా జగనన్న సురక్షను నిర్వహిద్దాం... ప్రత్యేకాధికారి త్రినాథ్

నక్కపల్లి, జూన్ 24, (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారుల బృందం అంతా విజయ వంతంగా నిర్వహిం చేందుకు సన్నద్ధం కావాలని మండల పరిషత్ ప్రత్యేకాధికారి, (ఏపి ఐఐసి జోనల్ ఇన్‌చార్జి) ఎస్.త్రినాధరావు పిలుపునిచ్చారు. తహశీల్దార్ అంబేద్కర్ అధ్యక్షతన జూలై ఒకటి నుంచి జరిగే ఈ కార్యక్రమంపై శనివారం రెవెన్యూ కార్యాలయం సమీక్ష నిర్వహించారు. 11 రకాలకు సంబంధించిన ధృవపత్రాల విషయమై. పథకాలు అర్హత ఉండి ధృవ పత్రం వలన పొందలేకపోయామనే మాట రాకుండా అన్ని గ్రామాల్లో ముందుకొచ్చిన వారికి దరఖాస్తు తీసుకునేటట్లు ఎవరైనా ఉంటే అటువంటి వారికి అవగాహన కల్పించేటట్లు చూడాలని అన్నారు. మండలంలో నూటికి నూరుశాతం జగనన్న సురక్ష ద్వారా ఉచితం ఇస్తున్నామని తెలియజేయాలన్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నక్కపల్లి మండలంలో స్నేహపూర్వకమైన వాతావరణంలో జరిగింది. అనే మాట అందరికి పొందాలని కోరారు. అన్ని చోట్ల ఒక పండుగ వాతావరణంగా ఉండేటట్లు, ఆధార్ మొబైల్ ఏర్పాటును ఈ విధంగా ముందుకు పోదామన్నారు. సచివాలయాల వారీగా సమీక్ష చేశారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఉపతహశీల్దార్ నీరజ, అశోక్, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, హౌసింగ్ ఎఇ రాజు, ఐసిడిఎస్ పివో శ్రీవిద్య, సర్వేయర్ మూర్తి ఎస్ఐ శిరీషా, ఎపివో ఈశ్వరరావు, వీఆర్వోలు, సచివాలయ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, కామరాజు, ఆర్ఐ శివ తదితరులు ఉన్నారు.

## ఆణిముత్యాల్లో విద్యార్థులకు సత్కారం



నక్కపల్లి, జూన్ 24, (ప్రభాతవార్త)

ఆణిముత్యాల కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చినదొడ్డిగల్లు ఉన్నత పాఠశాలల్లో ఏడో తరగతి విద్యార్థులను సత్కరించి డి.మనోజిని, ఎ.మహాలక్ష్మి, ఎన్.శరణ్యలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నగదు బహుమతులను అందజేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ వెలగా శ్రీను, ఎంపీటీసీ తోట సత్తిబాబు, వెలగా బాబ్జీ, సర్పంచ్ జి.చంద్రరావు, ఉపాధ్యాయులు ఏడిద వెంకట రమణ, కొండలరావు, ప్రధానోపాధ్యాయురాలు ఉన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగస్వాములు కండి ప్రత్యేకాధికారి త్రినాధరావు-ఉచితంగా ధృవపత్రాలు



నక్కపల్లి, జూన్ 24, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూలై ఒకటి నుంచి జూలై 24 వరకు మండలంలో జిల్లా కలెక్టర్ సారధ్యంలో జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని మండల పరిషత్ ప్రత్యేకాధికారి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఎస్. త్రినాధరావు కోరారు. రెవెన్యూ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అర్హత ఉండి ధృవపత్రాల కారణంగా లబ్ధిపొందలేకపోతే అటువంటి వారికి దరఖాస్తు తన ఇంటి వద్దనే తీసుకుని గ్రామ సభ ద్వారా ఉచితంగా అందజేస్తామని చెప్పారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ధృవపత్రాలకు సంబంధించి యాప్‌లో అప్‌లోకి చేయడం, అనంతరం టోకెన్ తీసుకుని, ఆ నెంబర్ ఆ దరఖాస్తు దారునికి ఇవ్వడం, ఈ విధంగా మండల స్థాయి అధికారి వద్దకు చేర్చి అవసరమైన ధృవపత్రాలను గ్రామ సభల ద్వారా అందజేస్తామన్నారు. కుల, ఆదాయ, మరణ, వివాహ, జనన కుటుంబ సభ్యుల వివరాలు, భూములు మ్యూటేషన్, ఆధార్‌కు ఫోన్ అనుసంధానం, రైస్ కార్డు, గృహనిర్మాణాలు, కౌలు దారుల ధృవపత్రాలు ఇన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా ప్రతి సభ వద్ద ఆధార్ ప్రత్యేక మొబైల్, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని ఉపయోగించుకోవచ్చునన్నారు. ఆ సమయంలో అవసరమైన ఆర్జీలను స్వీకరిస్తామని, వికలాంగులకు సదరం స్లాబ్ కూడా అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, యువకులు స్వచ్ఛంద సంస్థలు సహకరించాలన్నారు. ఈ మేరకు జూలై ఒకటి నుంచి 24వతేదీ వరకు జరిగే సభల్లో ఒకటవ తేదిన (కాగిత– వేంపాడు), 3వ తేదిన (డిఎల్ పురం–ఉద్ధండపురం), 5వ తేదీన (చందనాడ– దేవవరం), 7 వతేదీన (అమలాపురం– గొడిచెర్ల) 10వ తేదిన (జానకయ్యపేట–1 డొంకాడ) 12వ తేదీన జానకయ్యపేట–2, చినదొడ్డిగల్లు –2) 14వ తేదిన (పెదతీనార్ల –చినదొడ్డిగల్లు–2) 17వ తేదీన నక్కపల్లి–1 దోసలపాడు), 19వ తేదిన (నక్కపల్లి –2– పెదదొడ్డిగల్లు), 21వతేదిన (ఉపమాక –గుల్లిపాడు), 24న (బంగారమ్మపేట– రాజయ్యపేట) గ్రామ సచివాల యాల్లో జరుగుతాయన్నారు. ఈ గ్రామ సభలను రెండు టీమ్‌లుగా విభజించామన్నారు. ఎండివో, డిప్యూటీ తహశీల్దార్, ఇవో ఆర్టీలు వ్యవహరిస్తారని, వీరితో పాటు మండల స్థాయి అధికారులు ఉంటారన్నారు. ఈ సమావేశంలో ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, తహశీల్దార్ అంబేద్కర్, డిప్యూటీ తహశీల్దార్ నీరజ, ఎస్ఐ శిరీషా, డిటి అశోక్, ఆర్ఐ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా త్రినాధరావు

నక్కపల్లి, జూన్ 24, (ప్రభాతవార్త)



నక్కపల్లి మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఎస్.త్రినాధరావును జిల్లా కలెక్టర్ నియమించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇప్పటి వరకు ఉన్న ప్రత్యేకాధికారి హౌసింగ్ పిడిగా అనకాపల్లి జిల్లాకు బాధ్యతలు తీసుకున్నారు. ప్రత్యేకాధికారి త్రినాధరావును మర్యాదపూర్వకంగా ఎండివో దెందుకూరి సీతారామరాజు తహశీల్దార్ అంబేద్కర్, డిటి నీరజ, ఇవో ఆర్టీ వెంకటనారాయణలు కలిశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు.

## గాంధీనగర్‌లో సీసీ రోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన

### ముఖ్యఅతిధిగా మేయర్ హరివెంకటకుమారి



ఆరిలోవ, జూన్ 24, ప్రభాతవార్త

జీవీయంసీ 11వ వార్డు పరిధిలోగల గాంధీనగర్‌లో శనివారం సీసీ రోడ్లుకు, డ్రైన్లుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరై పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీనగర్‌లో సీసీ రోడ్లుకు, డ్రైన్లుకు 22 లక్షల జీవీయంసీ నిధులతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. విశాఖ నగరం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రతి వార్డులో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అప్పటికే ఆరిలోవలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, త్వరలో ఈ ప్రాంతా వాసులకు రైతుబజారు ప్రారంభించి.. కళ్యాణ మండపం శంకుస్థాపన చేయునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమగ్రత శిబిరంలో పాల్గొన్న కృష్ణా కాలేజీ విద్యార్థినిని అభినందించిన ప్రిన్సిపాల్



విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

స్థానిక డాక్టర్ వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ షేక్ ఆలీ మున్ని అస్సాంలో జరిగిన జాతీయ సమగ్రత శిబిరానికి ఎంపిక చేయడబడింది. ఈ శిబిరం అస్సాం రాష్ట్రంలో జోర్హాట్ నగరంలో ఖజిరంగా యూనివర్సిటీలో జూన్ 9 నుంచి జూన్ 16 వరకు నిర్వహించబడింది. ఈ శిబిరానికి రాష్ట్ర జాతీయ సేవాపథకం ఆంధ్రా యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కార్యాలయం నుంచి వివిఎస్ కృష్ణ కళావాల జాతీయ సేవాపథకం యూనిట్ 3కి చెందిన షేక్ ఆలీ మున్ని ఎంపిక చేయబడింది. ఈ విద్యార్థినికజిరంగా యూనివర్సిటీలో సమైక్యత శిబిరంలో జరిగిన అనేక కార్యక్రమాలలో పాల్గొని మన ఆంధ్రప్రదేశ్ సంస్కృతిక సాంప్రదాయాలని గౌరవించేలా వస్త్రధారణను ప్రదర్శించి ముగింపు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ.విజయబాబు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. పి జయ అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.సుధీర్, డా. పి ఉమామహేశ్వరరావు, డా. వి రత్నభారతి, డా. టి సామ్యుల్ డేవిడ్‌రాజ్ చరిత్ర విభాగ అధిపతి అద్యాపకులు డా.ఎల్ రూపవాణి పద్మ, డా.లక్ష్మి ధనలక్ష్మి, అధ్యాపక బృందం డా.రాజశేఖర్‌లో డా. శ్రీనివాస్ ప్రసాద్ విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## గడప గడపకు విశేష స్పందన



ఆరిలోవ, జూన్ 24, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 13వ వార్డు ఆరిలోవలో శనివారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. ఆమెకు వార్డులో హారతులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రతి గడపకు వెళ్ళి ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా జగనన్న ప్రభుత్వంలో వస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో పందుల బెడద ఎక్కువగా ఉందని స్థానిక ప్రజలు ఆమె దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆమె స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టైలరింగ్ శిక్షణను ప్రారంభించిన మేయర్



ఆరిలోవ, జూన్ 24, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పెదగదిలి గ్రామంలో గ్రామ అధ్యక్షులు బొట్ట అప్పలరాజు ఆధ్వర్యంలో శనివారం ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరై ఆమె చేతుల మీదుగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టైలరింగ్ వృత్తితో మహిళలు ఉపాధి పొందవచ్చునని, టైలరింగ్ నేర్చుకోవడం వలన చక్కని ఉపాధితో పాటు ఇంటి యజమానికి ఆర్థికంగా తోడు ఉండవచ్చునని తెలిపారు. ఈ టైలరింగ్ శిక్షణకు తన సొంత నిధులతో సహాయ సహకారాలు అందజేస్తున్న బొట్ట అప్పలరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రరాష్ట్ర సాంస్కృతిక విభాగ డైరెక్టర్ ధూళి రఘు, ఆర్పీ సత్య, టీచర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## 74వ వార్డులో కొనసాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం



గాజువాక, జూన్24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ పూర్తి సంతృప్తి చెందుతున్నారు కాబట్టే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతీ గడప నుండి కూడా ప్రజలు ఆత్మీయంగా స్వాగతం పలుకుతున్నారని స్థానిక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 74వ వార్డు పరిధి దయాల్‌నగర్ లోవ ప్రాంతంలో వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డితో కలిసి ఎమ్మెల్యే నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డిలు పర్యటించారు. శనివారం జరిగిన గడపగపడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతీ గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టి ప్రజలకు నేరుగా సేవలందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దొమ్మేటి వీధిలో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

గాజువాక, జూన్24, ప్రభాతవార్త.



జీవీఎంసీ 75వ వార్డు అభివృద్ధిలో భాగంగా శనివారం దొమ్మేటివీధిలో కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మీభాయి వెంకట రమణారెడ్డి అధ్యక్షతన గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి అన్ని విధాల తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వార్డు కార్పొరేటర్ లక్ష్మీభాయి మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పులి వెంకటరమణారెడ్డి, గొందేశి మహేశ్వరరెడ్డి, గంట్యాడ గురుమూర్తి, ములకలపల్లి పెంటయ్య, శ్రీముసిరి శ్రీనివాసరావు, నాగిరెడ్డి, కొయ్యి భారతి, అప్పారావు, పెరుమాళ్, అప్పలరెడ్డి, బొంగు రాజు, సోమునాయుడు, సత్యారావు, రమణ, శ్రీను, రెడ్డి, రాజు, జీవీఎంసీ సిబ్బంది అప్పారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదం అనారోగ్య సమస్యలతో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ



అనకాపల్లి, జూన్ 24, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ కార్యాలయంలో కెవి మురళికృష్ణ హెచ్ సీ 897 జి దేముడు గొలుగొండ పోలీస్ స్టేషన్ పనిచేస్తూ ఆనందపురం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అతని భార్య దేవి అనారోగ్య కారణాలతో మృతి చెందిన హెచ్ సీ 645 జి అప్పన్న స్పెషల్ బ్రాంచ్ అతని భార్య ధనలక్ష్మి దేవరపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేసిన పి సి 1425కె ఆప్పారావు కూతురు మోక్షిత కు లంసం గ్రాంట్ ఫ్లాగ్ ఫండ్ నుంచి ఒక్కరికి రూ. 75000/- చొప్పున నగదు చెక్కులను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో లో పని చేస్తూ విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలయజేశారు ధైర్యంగా ఉండాలని పోలీస్ శాఖ తరపున వారి కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్, డిపిఓఏఓ బి శారద, ఆఫీస్ సూపరిండెంట్ బి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల న్యాయస్థానాలను ఏర్పాటు చేయాలి

### సమితి కన్వీనర్ మంత్రిశ్యాంప్రసాద్




జగదాంబ, జూన్ 24, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవ హక్కుల న్యాయస్థానాలను ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని మానవ హక్కుల సమితి రాష్ట్ర కన్వీనర్ మంత్రి శ్యాంప్రసాద్ డిమాండ్ చేశారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన కేసులను విచారించి భాధితులకు న్యాయం జరిగేందుకు ప్రత్యేక న్యాయస్థానాల అవసరమన్నారు. రామ్‌నగర్‌లోని సమితి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తునానయని మండిపడ్డారు. ప్రజలకు తమకు గల హక్కులకు ంగం వాటిల్లకుండా పరిరక్షించాల్సిన భాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టంలో సవరణలు చేసి మానవ హక్కులకు మరిన్ని హక్కులు కల్పించాలని శ్యాంప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు ఈ విషయంలో నిర్లక్ష్య వైఖరి అనుసరించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మానవ హక్కులను పరిరక్షించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వాలకు కొరవడిందని ఆవేదన వెలిబుచ్చారు. గత 24 ఏళ్ళుగా మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శ్యాంప్రసాద్ తెలిపారు. హక్కుల ఉల్లంఘనలు జరిగితే ఆ బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగే వరకూ తాము పోరాటం సాగిస్తున్నామన్నారు. విశాఖలోని గ్రీన్ బెల్ట్ ఆక్రమణలకు గరికాకుడా అధికారులు పర్యవేక్షిస్తూ గ్రీనరీ పెంచాలని డిమాండ్ చేశారు. లేదంటే మరోసారి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## విశాఖలో సందడి చేసిన 'మాయా పేటిక' చిత్రయూనిట్

జగదాంబ, జూన్ 24, ప్రభాతవార్త




జస్ట్ ఆర్డినరీ బ్యానర్‌పై సునీల్, విరాజ్ అశ్విన్‌లు,హీరోలుగా పాయల్‌రాజ్‌పుత్ హీరోయిన్‌గా నటించిన రమేష్ రాపర్తి దర్శకత్వంలో, నిర్మాతలు మాగుంట శరత్‌చంద్రారెడ్డి, తారక్ బొమ్మిరెడ్డి రూపొందించిన 'మాయా పేటిక' మూవీ యూనిట్ విశాఖలో సందడి చేసింది. ఇందులో భాగంగా శనివారం హోటల్ గ్రీన్‌పార్క్‌లో మీడియా సమావేశంలో కీలక పాత్రలో నటించిన పాయల్‌రాజ్‌పుత్ మాట్లాడుతూ విశాఖ అంటేతనకు ఎంతో ఇష్టమన్నారు. సినిమా ప్రమోషన్ విశాఖ నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మొబైల్‌ఫోన్‌కారణంగా ప్రతి మనిషి జీవన విధానం ఎలా మారిపోయింది అన్నది చిత్ర కథాంశంగా ఈ చిత్రం రూపొందిందన్నారు. హీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ మనిషి జీవితంలో ముఖ్య సాధనంగా మారిన ఫోన్ కథాంశంతో సినిమా తీశామన్నారు. మొబైల్ కారణంగా జీవితంలో ఎదురయ్యే సంఘటనలు విచిత్రంగా ఉంటాయని అందులో నుంచే హాస్యం పండించే సన్నివేశాలు ఉంటాయన్నారు.తాను విశాఖపట్నంలో గల గీతంలో చదువుకున్నానన్నారు. మా చిత్రం చాలా భిన్నంగా ఉంటుందని వివరించారు. సంగీత దర్శకుడు గణేష్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ చిత్రం ఈనెల 30న విడుదల వుతుందన్నారు. ఇందులో మూడు పాటలు ఉంటాయన్నారు. నటి శ్యామల మాట్లాడుతూ తాను కంబ్యాక్‌గా సినిమాలు చేస్తున్నాని తెలిపారు. ఈ చిత్రంలో హీరో సునీల్ భార్యపాత్రలో నటించానన్నారు. ఈ మీడియా సమావేశంలో చిత్రనటి సిమ్రాత్‌కౌర్,యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.


## సాహిత్యంలో చమత్కారాలు చెప్పిన ప్రొ.ఆచార్య మహా దేవమణి

జగదాంబ, జూన్ 24, ప్రభాతవార్త



చమత్కారస్తు విదుషామా నందపరివాహకృత్. ఊహకందని వస్తు విశేషం చేత కలిగేఆనందమే చమత్కారం అంటే. దీనికే ప్రకాశమూ, విస్మయమూ అన్న అర్థాలు ఉన్నాయని ఆచార్య డా. ధూళిపాళ మహాదేవమణి పేర్కొన్నారు. కళాభారతిలో జరిగిన తెలుగు సాహితీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనస్సు ఉప్పొంగే స్మయానికి మారు రూపమే చమత్కారం అంటే దీనికే ప్రకాశమూ, విస్మయమూ అన్న ర్థాలూ ఉన్నాయి. మనస్సు ఉప్పొంగే విస్మయానికి మారు రూపమేచమత్కారం అని మరొక వివరణ.రెండోదిగా ధర్మదత్తుడు. కావ్యరసంలోని నిబిడమైన సారమే చమత్కారం.అని నిర్వచించాడు. కావ్యానికి ప్రధానమైన రసం ఏదైతే ఉందో అందులోని దట్టమైన సారమే చమత్కారంట. మరొక అలంకారికుడు లోకాతీతమైన ఋవాన్ని పొందినప్పుడు ఏమిటిది? అని విస్తుపోతూ మనస్సు ఋరంగా వికసించడం. చమత్కారం అన్నాడు.మనస్సు సహజస్థితిని కోల్పోయి అద్భుత లోకంలో వికసించడం అన్నమాట. అనగా అద్భుతం భయాదుల్నికాక గొప్ప సుఖాన్నిచ్చే విశేషం కావాలన్నమాట, తిరిగి ఆహ్లాదగత జాతి విశేషం చమత్కారమన్నారు. వారే రసగంగాధరంలో ఇలా చమత్కారాన్ని కావ్యాత్మగారససారంగా ఆనందాన్నిచ్చే గొప్ప వస్తువుగా చెప్పారు పండితులు.చమత్కారం అంటేహాస్యప్రసంగం కాదు. చిన్న చిన్నజోక్‌లు చమత్కారాలని భ్రమ కూడదు. ఉదాత్తమై కావ్యానికి ముఖ్యమైన ప్రయోజనమైన విశ్వశ్రేయోలక్షణానికి ప్రేరకం చేసేదే చమత్కారం అంటే.ఇలాంటి కావ్యానందం 1,రసంచేతా, 2 ధ్వనిచేతా, 3 అలంకారం చేతా, 4 కల్పనలుచేతా, 5శబ్దం చేతా, 6,వస్తువర్ణన చేతా, 7భాష చేతా, 8.పాత్రచిత్రణ చేతాకూడా కలుగుతూ ఉంటుంది. అటువంటి విశేషాల్ని సంస్కృతాంధ్ర సాహిత్యాల్లో పూర్వకవులు చెప్పిన పద్యశ్లోకాలను ఇచ్చిన సమయంలో కొన్నింటిని మాత్రం భ్రూవవ్యక్తీకరణలతో వివరించడమే ఈ ప్రసంగ లక్షణం అని ఆచార్య మహాదేవ మణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడా కృష్ణప్రసాద్,శ్రీరామ్‌గోపాల్, మల్లికమనోజ్, మలయవాసిని, మహాదేవమని జ్యోతిప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.హరిప్రియ పలువురు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.


## శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సేవా సంఘ సర్వసభ్య సమావేశం



గాజువాక, జూన్24, ప్రభాతవార్త.

శ్రీకృష్ణదేవరాయ గాజువాక కాపు సంక్షేమ సేవా సంఘం 5సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నడుపూరు రామాలయ ప్రాంగణంలో శనివారం సర్వసభ సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా జెర్రిపోతుల ముత్యాలు, ప్రధానకార్యదర్శిగా తలారి వెంకటరమణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కర్ణం బాబూరావు ఎన్నికయ్యారు. మిగతా కార్యవర్గాన్ని ఏర్పాటు చెయ్యటానికి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలకు అధికారం కలిగి ఉంటారని తీర్మానించారు. అనంతరం సమావేశంలో కొన్ని తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో కర్ణం అప్పలస్వామి నాయుడు, రౌత్ గోవింద్, సియ్యాద్రి అప్పలరాజు, నాగిరెడ్డి అప్పలనాయుడు, సియ్యాద్రి అప్పారావు, తాటికొండ కన్నారావు, పి.నర్సింహరావు, కె.అప్పారావు, ఐ.అప్పారావు, ఎస్.హరిబాబు, ఎస్.పెంటిబాబు, జి.రాంబబు, వై.సంజీవరావు, వై.బాబు, కె.పెంటయ్య, బి.వై నాయుడు, పి. అప్పారావు, టి. నర్సింగరావు, సత్యా రావు, నాయుడు, పవన్‌కుమార్ తది తరులు పాల్గొన్నారు.

## జగన్నాథస్వామి రామ అవతారం



అగనంపూడి, జూన్ 24, ప్రభాతవార్త

జగన్నాథ స్వామి రథోత్సవ సందర్భంగా శనివారం ఇంద్రజమున హాల్లో శ్రీజగన్నాథ స్వామి వారు రామావతారము నరసింహ అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. హేరా పంచమి సందర్భంగా శ్రీ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి ప్రధాన ఆలయం నుంచి ఇంద్రజమున హాలుకు అమ్మవారు గరుడు వాహనం మీద వెళ్తరు ఈ సందర్భంగా శ్రీజగన్నాథ స్వామి వారికి అమ్మవారికి మధ్య ఘర్షణ జరుగును ఈ విషయాన్ని అర్చకులు పురాణ గానం ద్వారా వివరిస్తారు. ఈకార్యక్రమం కన్నులు పండుగ జరిగింది ఇంద్రజమున హాలు వద్ద సహ్స దీపాలకరణ భక్తులచే చేయడం జరిగింది. మహిళా భక్తులచే విష్ణు సహస్ర పారాయణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ ఇంచార్జి తిప్పలు దేవేంద్రర్‌రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ జెర్రిపోతుల సోమనాయుడు, ధర్మకర్తల గెద్దాడ సత్యవతి, వంతల దేవరాజు గల్లా శ్రీనుబాబు పుచ్చ పైడితల్లి వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గురుమోహన్, గురుత్రినాథ్ ఆలయ ప్రధాన అర్చకులు గురు సంతోష్‌కుమార్ భక్తులు విశేషంగా పాల్గొని శ్రీహరి దర్శించుకోవడం జరిగింది.

## ఇంటర్మీడియట్‌లో అధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు నగదు అందజేత

అగనంపూడి, జూన్ 24, ప్రభాతవార్త



ప్రభుత్వ కళాశాల అగనంపూడిలో చదువు కొని మర్చి 2023 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో 900/1000కి పైన మార్కులు పొందిన విదా ర్థిని విద్యార్థులకు కెవి శ్రీనివాసబాబు శివాజీ నగర్, కుర్మన్న పాలెం వాస్తవ్యులు నగదు ప్రశంస పత్రంతో సన్మానించారు. 950 మార్కులు దాటిన ఇద్దరు డి సాయి హర్షిని, ఎంపిసి 972/1000కు బి.భావన ఎంపిసి 960/1000కు చెరో 10వేల రూపాయలు 950లోపు తొమ్మిది మంది విద్యార్థులకు చెరో 3వేల రూపాయలు అందజేశారు చక్కగా చదవుకొని పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొవాలని అగనంపూడి కళాశాల లాంటి మంచి కళాశాలను ఎంచుకోవాలని సిబ్బందిని కళాశాల ప్రిన్సిపాల్ వి సుశీల్‌కుమార్ ను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహిస్తూ కార్పొరేటర్ ప్రైవేట్‌కు దీటుగా కళాశాల ఫలితాలున్నాయని ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రభుత్వ కళాశాలలో చేర్పించి బంగారు భవిష్యత్తుకి బాటలు వేయాలిని తల్లిదండ్రులను కోరారు.

## జగనన్న సురక్షపై రెండు సచివాలయాల్లో అవగాహన కార్యక్రమాలు

రాజవొమ్మంగి, జూన్ 24, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో కింద్ర, లబ్బర్తి సచివాలయాల్లో శనివారం యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు జగనన్న సురక్ష కార్యక్రమంపై వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులుతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న సురక్షలో అర్హత కలిగి పథకాలు అందలేని వారు దరకాస్తు చేసుకున్నా ఏవిధమైన రుసుం చెల్లించనవసరం లేదన్నారు. కింద్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమానికి యంపిపి గోము వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## 'భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య యాత్ర' విజయవంతం

జగదాంబ, జూన్ 24, ప్రభాతవార్త



మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో నర్సీపట్నం నియోజకవర్గంలో జరిగిన 'భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య యాత్ర' ఘనంగా జరిగింది. ఈ యాత్రలో రాష్ట్ర నాయకులతోపాటు రాష్ట్ర టిడిపి మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవాల కరపత్రాలు విడుదల



గాజువాక, జూన్24, ప్రభాతవార్త.

జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామ దేవతైన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి పండగ మహోత్సవాలు ఈనెల 24వ తేదీ శనివారం నుండి వచ్చే నెల 6వ తేదీ గురువారం వరకు నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఇందుకు సంభందించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ పరిసర ప్రాంత భక్తులంతా పండగ మహోత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఫ్లూయన్సీ, ప్రొనౌన్సేసన్‌లపై ఉచిత శిక్షణా శిబిరం నేడు

జగదాంబ, జూన్ 24, ప్రభాతవార్త

రంగసాయి నాటక గ్రంధాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ద్వారా ఇంగ్లీష్ భాషలో రాయడం, మాట్లాడటంలో మెళుకువలతోపాటు జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను పెంపొదించే విధంగా ఈ శిక్షణా తరగతులను ఈనెల 25వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నగరంలోని ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించనున్నట్టు ప్రోగ్రాం కన్వీనర్,రంగసాయి నాటక గ్రంధాలయం వ్యవస్థాపకుడు బాదంగీరుసాయి తెలిపారు. శిక్షణా రంగంలో 30 సంవత్సరాల విశేష అనుభవం కల్గిన రేవళ్ళ మోహన్ ఈ ఉచిత శిక్షణ ఇస్తారని ఉత్సాహం,ఆసక్తి ఉన్నవారు 9440458458, 7396747522 నెంబర్లకు ఫోన్‌చేసి పాల్గొనవచ్చన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No.414/2023-24/PH/CMOH, Dt.23/06/2023 Number of Works: 2, Value of Works: Rs,10,18,000 Lakhs Tender Opening Dt. 26.06.2023, Closing Date: 10.07.2023
Note : Further details at http://www.apeprocurement.gov.in
O/o the CMOH Cell : 8886338111

## నరేంద్రమోదీ ప్రభుత్వం 9 ఏళ్ళ పరిపాలనలలో దేశం, రాష్ట్ర గిరిజన మారుమూల ప్రాంత అభివృద్ధి

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు, జూన్ 24, ప్రభాతవార్త

అరకు పార్లమెంట్ మన్యం పార్వతీపురం జిల్లాలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ధారపురెడ్డి శ్రీనువాసురావు ఆధ్వర్యంలో మహాజన సంపర్క అభియాన్ సభలో ముఖ్యఅతిధి మహారాష్ట్ర ముంబై నార్త్ ఎంపీ మనోజ్ కోటాక్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 9 ఏళ్ళ పరిపాలనా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, రాష్ట్ర ఇచ్చిన నిధులు, తీసుకున్న చరిత్రకమై నిర్ణయాన్ని గురించి వివరించారు. తరువాత బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గల గిరిజన ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ముఖ్యమైన నాయకులు నరేంద్రమోదీ ప్రభుత్వం 9 ఏళ్ళ పరిపాలనా గురించి మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మక జయరాజ్, రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు సురేంద్ర మోహన్, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి ప్రసాద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు తిరుపతి తదితరులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కస్తూర్భా గాంధీ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేసిన అధ్యాపకులను

## తక్షణమే రెన్యువల్ చేసి విధుల్లోకి తీసుకోవాలి

### గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్

పాడేరు, జూన్ 24,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీ 11 మండలాలు, ఉమ్మడి విశాఖ జిల్లాలో గతంలో తొమ్మిది సంవత్సరాలుగా చేస్తుండగా 2022 నోటిఫికేషన్ ఇచ్చారు. అప్పుడు కూడా సర్టిఫికెట్లు వెరిఫికేషన్, మెరిట్ లిస్టు, పర్సంటేజ్, జిల్లా కలెక్టర్, డీఈవో సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌ల ముందు డెమో ద్వారా ఎంపికైనటువంటి గత తొమ్మిది సంవత్సరాలుగా కస్తూర్భా గాంధీ పాఠశాలలు, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులు గెస్ట్ ఫ్యాకల్టీని రెన్యూవల్ చేసి, తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ పేర్కొన్నారు. రాధాకృష్ణ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా కస్తూర్భా పాఠశాలను, కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా విధులు నిర్వహిస్తు అనుభవం ఉన్న ఉపాధ్యాయులను రెన్యూవల్ చేయకుండా 9సం.గా సేవలందించిన వారిని పక్కన పెట్టి కొత్త నోటిఫికేషన్ ఇచ్చి కొత్తవారికి రిక్రూట్మెంట్ చేయడం మంచి పద్ధతి కాదని తక్షణమే విరమించుకోవాలని 11 మండలాలలో కస్తూర్భాలో పనిచేస్తున్న 40 మంది ఉద్యోగులను తక్షణమే వీధిలోకి తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని కొత్త నోటిఫికేషన్ ద్వారా సర్టిఫికెట్లు వెరిఫికేషన్, డెమో ద్వారా ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులు ఖాళీలు మాత్రమే భర్తీ చేయాలి తప్ప ప్రస్తుతం పని చేస్తున్నటువంటి అధ్యాపకులను ఎసరు పెట్టే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, గతంలో అనుభవం ఉన్న ఉద్యోగులను సిఆర్టిలుగా, పిజిటి నియమించి, ప్రస్తుత ఫ్యాకల్టీని గెస్ట్ ఫ్యాకల్టీగా కొనసాగించాలి. తక్షణమే కొత్త రిక్రూట్‌మెంట్లు ఆపాలని, ఖాళీగా ఉన్న పోస్టులకు భర్తీ చేయాలని వారు ప్రకటన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వివిధ సంఘాల ప్రతినిధులు



పాడేరు, జూన్ 24, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కో- ఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉత్తరాంధ్ర పర్యటనలు భాగంగా విశాఖపట్నం జిల్లా పర్యటిస్తున్న సందర్భంలో తను బస చేసిన ప్రభుత్వ అతిథి గృహం వద్దకు వివిధ సంఘాల ప్రతినిధులు శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిరికి శ్రీనివాసరావు అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి, బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణరావు, కిముడు రవికాంత్ నాయుడు, కోడా హిమచందన్ కృష్ణ వివేక్ సంయుక్తంగా మర్యాద పూర్వక భేటీలో పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలి.. పాడేరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన

పాడేరు,జూన్24,ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ విధానాలను తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో పాడేరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఎల్.సుందరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం కలిసి పేద ప్రజలపై మోయలేని భారాలు మోపుతూ మరోవైపు విద్యుత్ స్మార్ట్ మీటర్లు విధానం తీసుకొచ్చి పేద ప్రజల జీవితాలను చిన్నభిన్నం చేస్తున్నారు. సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రజలంతా వ్యతిరేకించాలని, సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఎత్తున పోరాటమే మార్గమని అన్నారు. పది యూనిట్లకు 1.90 పైసలు చొప్పున కరెంటు చార్జీలు రూ.19 ఫిక్స్ డ్ చార్జీ రూ.30 కస్టమర్ చార్జీలు రూ.25 2024-19 సంవత్సరం మధ్యలో వాడుకున్న కరెంటుకు మళ్లీ ఇప్పుడు అదనపు ట్రూ అప్ చార్జీలు అంటూ రూ.105 2021 మే నెలలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ ఇప్పుడు సర్దుబాటు చార్జీలు టు రూ.62 2023 ఏప్రిల్ నెలలో వాడుకున్న కరెంటుకు సర్దుబాటు చార్జీలు అంటూ రూ.175 మొత్తం సర్దుబాటు చార్జీలు అంటూ రూ.342 మొత్తం వచ్చిన బిల్లు రూ.417 అసలు బిల్లు 5%, సర్దుబాటు చార్జీలు 82%, ఇతర చార్జీలు 13 శాతం, అంటే కొసరు చార్జీలు 95% దాదాపు అన్ని బిల్లులో పది శాతం నుండి 50% వరకు సర్దుబాటు చార్జీలు భారం పడింది. పేదవాడి నడ్డి విరిచేందుకు కేంద్ర ప్రభు త్వం తీసుకున్న విద్యుత్ చార్జీలు తగ్గించాలని లేనిపక్షంలో తిరుగుబాటు తప్పదని వారు హెచ్చరించారు. సిపిఐ, సీపీఎం నాయకులు కూడా రాధా కృష్ణ, చిట్టిబాబు, సింహాచలం, పోతురాజు లక్ష్మణరావు, ప్రభుదాస్, చిన్నారావు, ఆనందరావు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో తుప్పలు తొలగింపు

[illegible], జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద శీనార్ల గ్రామానికి సంబంధించిన స్మశాన వాటిక వద్ద పేరుకుపోయిన తుప్పలను తొలగించారు. సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, వార్డు సభ్యులు కలిసి ప్రత్యేక జెసిబితో తుప్పలు తొలగించి చదును చేయించారు.

## వైఎస్సార్ బీమాతో ఆసరా

రంపచోడవరం, జూన్ 24, ప్రభాతవార్త

జూన్ 23 వైఎస్సార్ బీమా చెక్కును అందజేస్తున్న సర్పంచ్ బజ్జయ్య వైఎస్సార్ బీమా ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తుందని సర్పంచ్ మంగా బజ్జయ్య అన్నారు. జీవిల మృతి చెందిన నాకలేటి లక్ష్మిరెడ్డికి వైఎస్సార్ బీమా కింద మంజూరైన చెక్కును మృతుడి భార్య దుర్గకు శుక్రవారం సర్పంచ్ పంచాయితీ కార్యదర్శి రమేష్ వంశీకృష్ణ వార్డు సభ్యుడు వాసు తదితరులు పాల్గొన్నారు.

## రంప తహాశీల్దారుగా విజయ సూర్యకుమార్



రంపచోడవరం, జూన్ 23, ప్రభాతవార్త

రంపచోడవరం నూతన మండల తహాశీల్దారుగా పివి విజయ సూర్యకుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తహాశీల్దారు పివి విజయ సూర్య కుమార్ మాట్లాడుతూ కొంతకాలం ఉమ్మడి తూర్పుగోదా వరి జిల్లా కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దారుగా పనిచేయడం జరిగిందని అదే విధంగా ప్రమోషన్ పై రంపచోడవరం తహాశీల్దారు ప్రభుత్వం నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కొరకు నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనూరే రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ వారి ఆదేశాలను అనుగుణంగా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. డిప్యూటీ తహశీల్దారు పి.వెంకటేశ్వర రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దారు సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ దూడ ఇందిరా, వీఆర్వోలు తదితరులు నూతన తహశీల్దారును కలుసుకొని అభినందనలు తెలియజేశారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా లబ్ధిదారుల సంబరాలు

భీమునిపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా శనివారం అర్బన్ హౌసింగ్ మొద లుబెట్టి నేటికీ ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సంద ర్భంగా భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు అనుసరించి మండలంలో ఆనందపురం గ్రామపంచాయితీలో ఇల్లు నిర్మించు కున్న లబ్ధిదారులందరూ కూడా సంబరాలు జరుపుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. హౌసింగ్ ఏఈ టి.లోకనాథం, వర్క్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రసాద్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ జి.రమ్య, వైసిపి నాయకులు చందక సూరిబాబు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయడం మనందరి బాధ్యత : మాజీ మంత్రి



భీమునిపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

తగరపువలస బంతాట మైదానంలో శనివారం భీమిలి జీవిఎంసి పరిధిలో గల 1,2,3 వార్డులకి సంబంధించిన వాలంటీర్లు గృహ సారథులు నాయకులతో జగనన్న సురక్ష కార్యక్రమం మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు ముఖ్య ఆహ్వానితులుగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవంతి వాలంటీర్లుకు సచివాలయం సిబ్బందికి గృహ సారథులకు జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని క్లుప్తంగా వివరించి రాబోవు 30 రోజుల్లో ప్రజల్లోకి వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేయాలో దశ–దిశ నిర్దేశం చేయడం చేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అర్హత ఉన్న ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ సంతృప్తి చెందకుండా నూటికి నూరు శాతం అమలు కావాలి రాష్ట్రంలో ఏ ఒక్కరూ పథకం అందుకోకుండా ఉండాలని అలా చేరాలని అంటే ప్రజలు వద్దకు వెళ్ళి వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు సంక్షేమ పథకాలు ఎందువలన అందడం లేదో ఆ కారణం తెలుసుకుని దానికి తగిన పరిష్కారం చేయడం ఒకటే సరైన మార్గం అని ఈ జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలువురుకి పలు రకాలైన కారణాలు చేత పథకాలు రాలేదని చెప్పడం రాష్ట్రంలో అన్ని చోట్లా ప్రతీ ప్రజాప్రతినిధులకు ఎదురయ్యే సమస్యఅని ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అలాంటి సమస్యలు పరిష్కారంకి ఇది సరైన వేదికగా మారనుందని దీనివలన ప్రజలకు సేవలు మరింత చేరువ కావడంతో పాటు వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆలోచన ఎప్పుడూ ప్రజలకు మంచి పాలన అందించాలనే ఉంటుందని ప్రజలకు మంచి చేసే ఈ కార్యక్రమం విషయంలో ఎవరూ ఎలాంటి నిర్లక్ష్య వైఖరి చూపకుండా బాధ్యతతో పని చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు, అధికారులు తహశీల్దార్ వేణుగోపాల్, నాయకులు ఎ.ఎం.సి.చైర్మన్ ఎల్లమంచిలి సూర్యనారాయణ, కొప్పల ప్రభావతి, శిల్లా కరుణాకర్ రెడ్డి, సరళ రాణి, జీరు వెంకటరెడ్డి, చిల్ల భాస్కర్ రెడ్డి, అల్లిపల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్ర మట్టి దిబ్బలను పరిశీలించిన జనసేన పార్టీ నాయకులు



భీమునిపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

జనసేన పార్టీ భీమిలి ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ ఆదేశాలు మేరకు, భీమిలిలో ఉన్న ఎర్ర మట్టి దిబ్బలు ప్రాంతంలో చదు ను చేస్తున్న విషయం తెలుసుకొని అక్కడికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు చేరుకుని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చంద్రరావు, బి.వి. కృష్ణయ్య, శాఖరి శ్రీనివాస్, నీలపు శంకర్ రెడ్డి, పిల్ల నారా యణ, రాజు, శివ కృష్ణ, రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## మజీద్ అభివృద్ధి, ముస్లీంల సంక్షేమం కోసం కృషి చేస్తాం

### ఏకగ్రీవంగా ఎన్నికైన చింతపల్లి మజీద్ కమిటీ -అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మీరాసాహెబ్ (మీరాలు), ఉస్మాన్, కార్యదర్శిగా నూరు సాహెబ్

చింతపల్లి, జూన్ 24, ప్రభాతవార్త



చింతపల్లి మజీద్‌లో కొత్త కమిటీ కొలువు తీరింది. గత కొన్నేళ్లుగా ఉన్న కమిటీ, మండలంలో ఉన్న అన్ని గ్రామాల ముస్లీంల ఆమోదం మేరకు కొత్త కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ కమిటీలో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా షేక్ మీరాసాహెబ్(మీరాలు), ఉస్మాన్, కార్యదర్శిగా షేక్ నూరు సాహెబ్‌లతో పాటు మరో పది మందితో కూడిన కొత్త కమిటీ కొలువు తీరింది. వీరితోపాటు గౌరవాధ్యక్షులు, ప్రత్యేక సలహాదారులుగా షేక్ నాగూర్ షరీఫ్ (భాను), షేక్ సత్తార్, షేక్ సత్తార్ (చంటిబాబు), షేక్ రెహ్మాన్ (బుజ్జి), షేక్ నాజర్ వల్లి (బుజ్జి), షేక్ రహిమాన్ తదితరులతో పాటు కోశాధికారిగా షేక్ హుస్సేన్ సాహెబ్, కమిటీ సభ్యులుగా షేక్ మీరా, షేక్ సత్తార్, షేక్ ఖాసిం వల్లి, షేక్ నాజర్ వల్లి (బిబిసి బాబు), షేక్ ఖాదర్, షేక్ రహిమాన్, బాబ్జి (డ్రైవర్ బుజ్జి), సయ్యద్ తదితరులు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు షేక్ మీరా సాహెబ్, ఉస్మాన్‌లు మాట్లాడుతూ మజీద్ అభివృద్ధి, ముస్లింల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. గౌరవ అధ్యక్షుల సలహాలు సూచనలతో ముస్లింల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కమిటీ సభ్యులమంతా ఐకమత్యంతో మజీద్ అభివృద్ధికి సేవ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## మిగిలిపోయిన అర్హులకు సంక్షేమ పథకాలు

### గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



చింతపల్లి, జూన్ 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సం తృప్తికర స్థాయిలో సంక్షేమ పాలన అందిస్తున్నారని, ఎవరైనా అర్హులు మిగిలిపోతే వారికి కూడా పథకాలు అందిస్తామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం అన్నవరం గ్రామ సచివాలయం పరిధిలోని కూర్మనపాకలు, కొత్తూరుబయలు, గాలిపాడు, అన్నవరం గ్రామాలలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో శాసనసభ్యులకు ఆయా గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భాగ్యలక్ష్మి 252 గడపలను సందర్శించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హత ఉండి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల పొందని వారు జగనన్న సురక్ష కార్యక్రమంలో తెలియజేస్తే ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తారని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని, ఆ సమస్యలకు వెనువెంటనే పరిష్కారం కూడా చూపుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన సంక్షేమమే లక్ష్యంగా పాలనను అందిస్తూ జన బాంధవుడుగా ప్రజల నుంచి మన్ననలు పొందుతున్నారన్నారు. ఒకపక్క సంక్షేమానికి ప్రాధాన్యతినిస్తూనే మరోపక్క మౌళిక వసతులు కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల ఆర్థిక సామర్థ్యాలు పెరుగుతున్నాయన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాల వలన ప్రజల జీవన ప్రమాణాల్లో స్పష్టమైన మార్పు వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్నవరం సర్పంచ్ పాంగి సన్యాసిరావు, స్థానిక ఎంపీటీసీ కొర్ర సూరిబాబు, గ్రామ పెద్దలు వంతల మంజు, మాజీ సర్పంచ్ సుంద్రు చిన్నాబ్బాయి, ఎంపీపీ కోరాబా అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య మండల అధ్యక్షులు మోరి రవి, మండల కన్వీనర్ పాంగి గుణబాబు, చౌడపల్లి సర్పంచ్ లలితా కుమారి, ఎంపీటీసీలు, మీనా కుమారి, ఎంపీటీసీ మోహన్ రావు, నాయకులు బెన్ని బాబు బొజ్జన దొర, సోషల్ మీడియా కన్వీనర్ కురసా తిరుపతి, తాజంగీ వైస్ సర్పంచ్ గెమ్మెల రవి, నాయకులు వంతల వినీత్, చంటి, ఎంపిటిసి పాంగి బాబురావు, కో–ఆప్షన్ సభ్యులు నాజర్ వలీ, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



## ఘనంగా జగన్నాథస్వామి ఉత్సవాలు

చోడవరం, జూన్ 24, ప్రభాతవార్త

చోడవరంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కేశవ స్వామి వారి దేవస్థానంలో జగన్నాథస్వామి ఉత్సవాలు అతి వైభవంగా జరుగుచున్నవి దేవస్థానంలో ఉపాలయంగా కొలువైన జగన్నాథస్వామి వారు 24న శనివారం శ్రీ నరసింహ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుండి స్వామివారికి విశేష పూజలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అలాగే శనివారం సాయంత్రం 5గం.కు కోపరేటివ్ కాలనీ లలిత గ్రూప్‌చే విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం సుదర్శనం సీతారామచార్యులు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## ఆశా కార్యకర్తలు ప్రాథమిక చికిత్సపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

### దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు

గూడెంకొత్తవీధి,జూన్ 24, ప్రభాతవార్త



ఆశా కార్యకర్తలు ప్రాథమిక చికిత్సపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రాథమి చికిత్సపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శనివారం శిక్షణ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆశా కార్యకర్తలను ఉద్దేశించి వైద్యాధికారి మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలకు వైద్య సిబ్బందికి మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరించాలన్నారు. గ్రామాల్లో వ్యాధులు సోకిన వెంటనే ప్రాథమిక చికిత్స అందించి వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రధానంగా నోరు, ముక్కు కంటి సంరక్షణపై ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో వ్యాధుల పరిస్థితి, ప్రజల ఆరోగ్యం స్థితిగతులు ఎప్పటికప్పుడు పిహెచ్‌సీ వైద్యాధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను విధుల్లో అమలుపరచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఈఓ పోతురాజు, హెచ్‌వి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## చింతపల్లి మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్‌గా పాంగి గణబాబు

చింతపల్లి, జూన్ 24, ప్రభాతవార్త

పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు పాంగి గణబాబుని చింతపల్లి మండల కన్వీనర్ ఇన్‌చార్జిగా నియమించడం జరిగిందని జెడ్పిటిసి పోతురాజు బాలయ్య శనివారం తెలిపారు. ఇప్పటివరకు ఈయన అరకు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శిగా పనిచేశారు.

## వామన అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు

మాడుగుల, జూన్ 24, ప్రభాతవార్త



మాడుగులలో జరుగుతున్న జగన్నాథ స్వామివారి ఉత్సవాల్లో భాగంగా అయిదోరోజైన శనివారం స్వామి వారు వామన అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.దేవాదాయశాఖ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 29 వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. శ్రీ జగన్నాథ రథఉత్సవ భాగంగా 29న ఏకాదశి రోజు స్వామి వారి మారు రథోత్సవం సందర్భంగా ఆ రోజు మధ్యాహ్నం 12గం.ల నుండి అన్న సమారాధన నిర్వహించనున్నారు. జగన్నాథస్వామి ఈ సందర్భంగా స్వామివారికి 56 రకాల నైవేద్యాలతో సమర్పించి అన్న సమారాధన జరుగును కాబట్టి 56రకముల నైవేద్యాలలో మీకు నచ్చిన పిండివంటలు లేదా మిఠాయిలు (స్వీట్స్) పళ్ళు ఫలములు భక్తులు స్వామివారికి సమర్పిస్తే వాటిని మీ పేరు మీద అన్న సమారాధనలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, కాబట్టి భక్తులు భాగస్వామ్యం కావాలని కోరుతున్నారు.

## తెదెపా ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ బస్సుయాత్ర



మాడుగుల, జూన్ 24, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నం నియోజకవర్గం శెట్టిపాలెంలో భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్ర ప్రారంభమైంది. యాత్రలో మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడుతో పాటు మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కూడా పాల్గొన్నారు. వారిలో పైలా ప్రసాదరావు, పివిజి కుమార్, జి.రామానాయుడు మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, అనకాపల్లి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్‌గా పప్పల చలపతిరావు, కూన రవికుమార్, కోళ్ల లలితకుమారి, కోరాడ రాజుబాబు తదితర నేతలతో కలసి మాడుగుల నియోజకవర్గ టిడిపి నేత పైలా ప్రసాదరావు కూడా పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ విత్తనాలు అందజేసిన మంత్రి బూడి

మాడుగుల, జూన్ 24, ప్రభాతవార్త



ప్రభుత్వం రాయితీపై రైతులకు అందిస్తున్న వరి విత్తనాలు రైతులు సద్వినియోగపరుచుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం మాడుగుల మండలం ముకుంద పురం రైతు భరోసా కేంద్రం వద్ద అయన రైతులకు విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 1322 క్వింటాల ఏడు రకాల వరి విత్తనాలు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సోనామసూరి సాంబ మసూరి శ్రీకాకుళం సన్నాలు, ఇంద్ర, స్వర్ణ మసూరి, అమర మారిటేరు మసూరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని వాటిని సద్వినియోగపరచుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీ.రామ ధర్మజ, మండల ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసు, మండల పార్టీ అధ్యక్షుడు టి.రాజారామ్, గ్రామ సర్పంచ్ కర్రి గణేష్, ఎంపీటీసీ దండి నాగరత్నంతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంపై సమావేశం



మాడుగుల, జూన్ 24, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గంలో ఈ నెల 26న జరిగే భవిష్యత్తుకు గారంటీ బస్సు యాత్ర కార్యక్రమంపై శనివారం సాయంత్రం కె.కోటపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల స్థాయి పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు, ఇన్‌చార్జి పీవీజీ కుమార్ పాల్గొని పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, గ్రామపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మండలకమిటీల ప్రతినిధులు, మాజీఎంపీపీలు, జడ్పిటిసిల మాజీ సభ్యులు, ఎంపీటీసీలు, ఎంపిటిసి మాజీ సభ్యులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌చార్జిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్ సందర్శించిన అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

యలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ శనివారం యలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్ సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నేర నియంత్రణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రోడ్డు ప్రమాదాలు అరికట్టుటకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు గురించి సిబ్బందికి వివరించారు, అనం తరం స్టేషన్‌లోనే రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్, పట్టణ ఎస్సై పాపి నాయుడు గ్రామీణ ప్రాంత ఎస్సై సన్నిబాబు, వెంకట్రావు ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు మహిళా పోలీసులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించిన ఉత్తరాంధ్ర జోనల్ ప్రచారక్



యలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో అయోధ్యపురి కాలనీలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న రామాలయాన్ని ఉత్తరాంధ్ర జోనల్ ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్ శనివారం పరిశీలించారు. దేవాలయం కమిటీ వాళ్ళను కలిసి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర ఆంధ్రా ఆరు జిల్లాల్లో గత ఆరు నెలల నుండి ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార గ్రామాల్లో 85 దేవాలయాలు నిర్మాణం జరుగుతున్నాయని ఇప్పటికే 75% దేవాలయాలు విగ్రహ ప్రతిష్టలు జరిగి, అర్చకులు శిక్షణ ఐదు జట్లకు శిక్షణ పూర్తి చేయడం జరిగింది. ఎస్ఎస్ఎఫ్ ద్వారా గతంలో కట్టిన 502 దేవాలయాల్లో కొత్తగా అర్చకులు మారితే వారికి జూలై ఒకటో తేదీ నుండి తిరుమలలో 15 రోజులు పాటు మొదట దపా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## రసాభసగా మున్సిపల్ సాధారణ సమావేశం

యలమంచిలి, జూన్ 24, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సమావేశంలో వైస్‌చైర్మన్ కౌన్సిలర్ల మున్సిపల్ కమిషనర్ వీరయ్యతో ఘర్షణ వాతావరణం నెలకొంది. గత సమావేశాల్లో యనాద్రి కాలవలో సిల్ట్ పూడికతీయుట కొరకు సుమారు రూ.5 లక్షల ఖర్చుతో తీయించినట్లు చూపించారని వాటి పూర్తి వివరాలు అడిగామని ఇప్పటివరకు తమకు ఇవ్వలేదని ఇదేమిటి అని ప్రశ్నించినందుకు మున్సిపల్ కమిషనర్ వీరయ్య త్వరలోనే దాని పూర్తి సమాచారం చెప్తామని తెలియజేయగా మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు కౌన్సిలర్లు వీరయ్యతో వాగ్ వివాదం జరిగింది. దీంతో కమిషనర్ వీరయ్య యలమంచిలి మున్సిపల్ ఆఫీస్‌లో పనిచేయడానికి ఎవరు ముందుకు రావడం లేదని భయపడుతున్నారని అనడంతో మున్సిపల్ వైస్‌చైర్మన్లు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు మీరు అలా అనడం కరెక్ట్ కాదని మీరు యలమంచిలిని అగౌరపరుస్తున్నారంటూ కమిషనర్‌తో వాగ్వివాదం జరిగింది. మీరు అన్నా మాటను వెనక్కి తీసుకోవాలని కమిషనర్ను వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు పట్టుబట్టగా దానికి సమాధానం చెప్పలేదు. దీంతో అసంపూర్తిగా కౌన్సిల్ సమావేశం ముగించారు.

## నేడు ధర్మవరం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

### ఈఈ కె.రాజశేఖర్

ఎస్.రాయవరం, జూన్ 24, ప్రభాతవార్త

మండలంలోని 33/11కెవి కొరుప్రోలు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోగల ధర్మవరం, గెడ్డపాలెం గ్రామాల్లో మరమ్మత్తులు, నిర్వహణ కార్యక్రమాల నిమిత్తం ఉదయం 10గం. నుండి సాయంత్రం 5గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని కాబట్టి వినియోగదారులు గమనించవలసిందిగా కోరుతున్నామని ఈఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## రీ సర్వే పనులను పర్యవేక్షించిన జెసి విశ్వనాథన్

భీమునిపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలో శనివారం రీసర్వే జరుగుతున్న పంచాయితీలను విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కే.విశ్వనాథన్, మండల తహశీల్దార్ లోకవరపు రామారావుతో అనందపురం పంచాయితీ, పొడుగుపాలెం గ్రామంలో జరుగుతున్న సర్వే భూములను సందర్శించారు. ఇందుమూలంగా రెవెన్యూ సిబ్బందితో రైతులతో జెసి మాట్లాడుతూ జగనన్న రీసర్వేలో భాగంగా ప్రతి ఒక్క రైతు కూడా తన భూములను సర్వే చేయించుకోవాలన్నారు. అలాగే సర్వే సిబ్బందికి సహకరించాలని, ఇది రైతు హక్కును అందువల్ల ఈ అవకాశాన్ని అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ఇది రైతులకు చక్కటి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ లోకవర్ రామారావు, సర్వేర్ డిటి శ్రీనివాసరావు, విఆర్ఓ అప్పలరాజు సర్వే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## నూటికి నూరు శాతం అందరి మోములోనూ నవ్వు చూడాలనే జగనన్న తాపత్రయం

5వ పేజీ తరువాయి

ప్రస్తుతం నీరు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

### సబ్సిడీ విత్తనాలు పంపిణీ:

స్థానిక రైతు భరోసా కేంద్రంలో 67 మంది రైతులకు సబ్సిడీపై 33 క్వింటాళ్ల వరి విత్తనాల బస్తాలను సదరు లబ్ధిదారులకు అందజేశారు.

### జగనన్న ఇల్లు:

గ్రామంలో 63 మందికి జగనన్న ఇల్లు మంజూరు చేశారు. 56 గృహాలు నిర్మాణ దశలో ఉండగా వాటిలో 17 నిర్మాణం పూరైనట్లు మిగిలిన 7 ఇల్లు ఉచితంగా కరెంట్ మీటర్లు మంత్రి చేతులమీదుగా తద్వారా 1.13 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు.

### నూతన అంగన్వాడీ కేంద్రానికి ప్రతిపాదన:

గ్రామంలో ఉన్న అంగన్వాడీ అంగన్వాడీ కేంద్రాలను మంత్రి పరిశీలించి చిన్నారులకు అందుతున్న పౌష్టిక ఆహారం వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. తినుబండారులు అందజేసి సర్టిఫికేట్ పంపిణీ చేశారు కేంద్రంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతాలు కార్యక్రమంలో గర్భిణీలను ఆశీర్వదించారు పుట్టబోయే పిల్లలకు మంచి భవిష్యత్తు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గర్భిణీలకు ధైర్యం చెప్పి ఆశీర్వదించార తదుపరి శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి నూతన కెదర ఇరమనవికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను అదేశించారు.

### విద్యార్థులతో కాసేపు:

మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన మంత్రి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యార్థులు పొందుకుంటున్న సౌకర్యాలను పిల్లలకు వివరించారు. అనంతరం నాడు నేడు ద్వారా 15.7 లక్షల రూపాయలతో రూపుదిద్దుకున్న ఆధునీకరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తదుపరి ప్రముఖుల విగ్రహాలకు నివాళులు అర్పించారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం, మోదమాంబ ఆలయ మండపం నిర్మాణం కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి గ్రామసు_లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి వైఎస్ ఎం పి వి, ఎంపిడిఒ మండల గ్రామస్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో టోఫేల్ ట్రైనింగ్

5వ పేజీ తరువాయి

స్పష్టం చేశారు.

### సద్విమర్శలను ఆహ్వానిస్తాం:

ప్రభుత్వ పనితీరులో లోపాలున్నా అవతవకులు జరిగినట్టు ఆధారాలునాన విపక్ష నేతలు వెలికి తీయొచ్చు అని చెప్పారు. మా పార్టీ సద్విమర్శలను ఆహ్వానిస్తుందన్నారు. అవే మీ దొరక్కపోతే మంచి పనులు ఏం చేయగలరో నమ్మశక్యంగా ప్రజలకు చెప్పొచ్చని హితవు పలికారు. అంతేగానీ గంటకో మాట గడియకో విమర్శ చేస్తు తమ అజ్ఞానం మూర్ఖత్వాన్ని బహిర్గతం చేసుకోవడం రాజకీయ అనిపించుకోదని మండిపడ్డారు.

## జనాన్ని దోచుకునేందుకు చంద్రబాబు మరో ప్రయత్నం

5వ పేజీ తరువాయి

అన్నారు. జనాన్ని మళ్లీ దోచుకునేందుకు మరో ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఓటుల వేసే సమయానికి చంద్రబాబుకు ప్రజలు గర్తొస్తారు ఆయన అధికారంలోకి వచ్చాక ప్రజలను పూర్తిగా మరిచిపోతారని మంత్రి వ్యాఖ్యనించారు. గతంలో చంద్రబాబు నాయుడు మాటలు విని ్రజలు మోసపోయారని మరోసారి ఆయన మాటలు నమ్మొద్దని అమర్నాధ్ హితవు పలికారు. జగన్మోహన్‌రెడ్డి మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పటికీ ప్రజలు కష్టాలుతెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారని చెప్పారు. అనకాపల్లి నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేశామని మిగిలిన వారికి కూడా జగనన్న సురక్ష కార్యక్రమంలో పథకాలు అందజేస్తామని పథకాలు పొందేందుకు అర్హత కలిగివారు ఆయా సచివాలయాల్లో సంబందిత పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో చూసుకోవాలని మంత్రి అమర్నాధ్ విజ్ఞాప్తి చేశారు. అనకాపల్లి పట్టణ అభివృద్ధికి విస్తృ_తమైన ఏర్పాటు చేసామని అవి త్వరలోనే కార్యరూపం దాల్చనున్నాయని మంత్రి అమర్నాధ్ తెలిపారు.

## విశాఖలో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. విశాఖపట్నంలో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సౌజన్య దంపతులు వెంకయ్యనాయుడు దంపతులను ప్రత్యేకంగా సత్కరించారు. జై ఆంధ్ర ఉద్యమ కాలం నుంచి దాదాపు 50 సంవత్సరాలకు పైబడి వీరిరువురి మధ్య అనుబంధం కొనసాగుతుండగా ఈ ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర పర్యాటక శాఖమంత్రి కిషన్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ యార్లగడ్డ వంటి ఆత్మీయులు తన వెన్నంటి ఉంటం తాను మరిచిపోలేని అంశమన్నారు. కార్యక్రమంలో విశాఖ నగర ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

## నృసింహా స్వామి వారికి భక్తుల తాకిడి

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

స్థానిక టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీజగన్నాథ స్వామివ వారి రథోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ స్వామి వారు నృషింహస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నృసింహాస్వామి అవతారం శనివారం కావడంతో భక్తులతో వేలాదిగా తరలివచ్చారు. శ్రీ నరసింహస్వామి వారి రథోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీస్వామి వారు నృషింహస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నృసింహస్వామి అవతారం శనివారం కావడంతో భక్తులతో వేలాదిగా తరలి వచ్చారు. శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం తరఫున శ్రీ నృసింహస్వామి అవతారంలో ఉన్న శ్రీ నృసింహస్వామి అవతారంలో ఉన్న శ్రీ జగన్నాథస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శనివారం ఉదయం నుంచి శ్రీస్వామివారికి విశేష అర్చనలు, సహస్రనామార్చనలు ప్రత్యేక పూజలు జరిగాయి. శనివారం నగరంలో శ్రీజగన్నాథ స్వామి వారి ఉత్సవాలలో భాగంగా శ్రీస్వామివారి పురస్కరించుకొని నేడు సింహాచల దేవస్థానం తరుపున ఆలయ స్థానాచార్యులు రమణమూర్తి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి భ్రమరాంబ నరసింహారావు, పర్యవేక్షకులు పాలూరి నర్సింగరావు సునీల్ కుమార్ నాదస్వర వేదమంత్రాలతో నృషింహస్వామి అవతారం గల జగన్నాథ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవాదాయ శాఖ ఉపకమిషనర్ ఎస్ సుజాత, సహాయ కమిషనర్ ఫెస్టివల్ ఆఫీసర్ కె శిరీష, ఈఓటి రాజగోపాల్‌రెడ్డి అర్చకులు పద్మనాభ చార్యులు తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన సాయంత్రం సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## వైసీపీలో చేరిక టిడిపి, జనసేనకు చెందిన 14 కుటుంబాల నాయకులు

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని పోతనపూడి అగ్రహారం గ్రామానికి చెందిన టిడిపి జనసేన నాయకులు వద్దీ రాము, బొప్ప గడ్డి త్రిమూర్తులు బంటు చంద్రరావు, మేలికపాక రాము, గేలు, గణేష్, నారాయణరావు, మట్టా అప్పారావు, గండెం చిన్న, గోపాలకృష్ణ ఈటలరావు, గుమ్మాల గణేష్, ఇల్లంగంటల పరదేశి, మైలర్ల అప్పలనాయుడు, ఉట్ల చిరంజీవి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో వైసీపీలో చేరారు. వారికి వైసిపి కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పథకాలు మెచ్చి ఇతర పార్టీ నుంచి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, వైసిపిలో రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిఎం ఓ జిల్లా ప్రత్యేక అధికారి పి.కోటేశ్వరరావు వైద్య శాఖ సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన 2వ జోన్ 10వ వార్డు రవీంద్ర నగర్ పరిధిలోని సుందర్‌నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మతో కలిసి సందర్శించారు. హాస్పటల్‌లో గల మౌలిక వసతులు వివరాలను డిఎంఓహెచ్‌ను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్‌కు ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని పడకలు ఎన్ని ఉన్నాయి మందుల వివరాలు చికిత్స అందించే విధానం ఎంతమంది వైద్యులు ఇతర ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో తాగునీటి కొరకు ఆర్ ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాసరావు డాక్టర్ వి సన్యాసిరావు డిఎంఓహెచ్ జగదీశ్వరరావు జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ఏఎంఓ. ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ వి సన్యాసిరావు డిఎంఓహెచ్ జగదీశ్వరరావు జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్ డిపిఓ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణలో ప్లాస్టిక్ వాడకం నిషేధం

విశాఖపట్నం, జూన్ 24, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణలో నిషేధిత ప్లాస్టిక్ ను ఉపయోగించరాదని పేర్కొన్నారు. శనివారం ఆయన జీవిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశమందిరంలో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ నిషేధం ఉన్నందున గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు అందించే ప్రసాదాలు తీర్థ ప్రసాదాలను ప్లాస్టిక్ కలిగిన వస్తువుల్లో అందించరాదని అందుకు మీ సహకారం అవసరమని పేర్కొన్నారు. జీవిఎంసి దాదాపు 100పాయింట్లలో తాగునీరు ఏర్పాట్లు పలుచోట్ల ప్రెష్ షవర్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు అందిస్తుంటారన్నారు. స్వచ్ఛంద సంస్థలు అందించే ప్రసాద వితరణ కౌంటర్లు ఇతర పానీయాలు ప్లాస్టిక్ రహిత వస్తువుల్లో అందించాలని మజ్జిగ తయారుచేసేందుకు కుండల్లో మజ్జిగను పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి చోటా గిరి భక్తులకు తెలిసే విధంగా బ్లూ కలర్ కలిగిన బెలూన్ వద్ద తాగునీరు గ్రీన్ కలర్ బెలూన్ వద్ద డస్ట్ బిన్, రెడ్ కలర్ బెలూన్ వద్ద వైద్య శిబిరం అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని చిన్నపిల్లలు తప్పిపోకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని దాదాపు 20వేట్ల పిల్లలు చేతి మణికట్టుపై ట్యాగ్ ను కట్టి ఏర్పాటు చేస్తామని ట్యాగ్ పై మార్కర్ పెన్ తో తల్లి పేరు ఫోన్ నెంబర్ రాస్తారని పేర్కొన్నారు. గిరి ప్రదక్షిణ లో భాగంగా జీవిఎంసి యంత్రాంగానికి స్వచ్ఛంద సంస్థలు ఆర్ ఆర్ ఎస్ ఎన్ ఎస్ ఎస్ బృందాల సహకారాన్ని తీసుకుంటామన్నారు. స్వచ్ఛంద సంస్థల తాము తెచ్చే ప్రసాదాన్ని సామాజిక బాధ్యతతో భక్తులకు అందించాలన్నారు. పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆహార పదార్థాలను గిరి ప్రదక్షిణలో వాహనాలలో తీసుకువెళ్లేందుకు పోలీసులు అనుమతించడం లేదని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. గిరి ప్రదక్షిణ 32కిలోమీటర్ల పరిధిలో దగ్గరగా ఉన్న దుకాణాలలో నిషేధిత ప్లాస్టిక్ ను ఎస్ఆర్పి ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలతో దాడులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి నరేష్‌కుమార్, భారత వికాస్ పరిషత్ సెక్రటరీ పి భాస్కరరావు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పాఠశాల ఆవరణలో శ్రమదానం

ఎస్.రాయవరం, జూన్ 24, ప్రభాతవార్త

మండలంలోని ధర్మవరం అగ్రహారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామస్తులు శ్రమదానం చేశారు. శనివారం ఉదయం గ్రామనాయకులు, యువకులు పాఠశాల నందు పేరుకు పోయిన తుప్పలు తొలగించి చెత్తను శుభ్రం చేసినట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పలరాజు తెలిపారు. విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు తుప్పలు చెత్త అడ్డంకిగా మారడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి తోడు తుప్పలు పెరిగి పోవడంతో పాముల బెడద ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తుండడంతో గ్రామస్తులు నాయకులు శ్రమదానం చేపట్టి తుప్పలు తొలగించామన్నారు. ఈకార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైఎస్సార్ సిపి నాయకులు కర్రి శీను బాబు, మాజీ వార్డు మెంబర్ కోసూరు సత్యనారాయణ (ఆర్ఎంపి డాక్టర్), 1వ వార్డు మెంబర్ పలకా రమణ, కట్టుమూరి ఈశ్వరరావు, కట్టుమూరి జగదీష్, శీరం భాస్కర్, ఆయా సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నలబుడు గ్రామంలో జగనన్న సురక్ష



అరకులోయ, జూన్ 24, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని చిన్నప్పుడు పంచాయితీ కేంద్రంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి సమ స్యలను, సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జగనన్నకు చెబుదాంకు కొనసాగింపుగా ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటుగా అర్హులైనా పథకాలు రాని వారికోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమంకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. నెలరోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు సంతృప్తి స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆదేశాల మేరకు గ్రామాలను సందర్శిస్తున్నట్లు వైసీపీ నాయకుడు, అల్లూరి జిల్లా వైసిపి సోషల్ మీడియా కో-కన్వీనర్ మొశ్య రంజిత్ కుమార్ విలేకరులకు తెలిపారు. వార్డు సభ్యుడు మొశ్య రాజకుమార్, గృహ శారదలు గొల్లూరి నర్సింగ రావు, బి.రఘునాథ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి కె.గురుమూర్తి, వీఆర్వో రుక్మిణి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థినులకు జగనన్న విద్యాకానుక

పీఎం పాలెం, జూన్ 24, ప్రభాతవార్త

డా.బి.ఆర్. అంబేద్కర్ గురకులం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, కొమ్మాదిలో గల విద్యార్థినులకు జగనన్న విద్యా కానుకలను విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల గురుకుల సమన్వయకర్త ఎస్.రూపావతి చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు. దీనిలో భాగంగా విద్యార్థినులకు నోట్ పుస్తకాలు, టెక్ట్స్ పుస్తకాలు, యూనిఫాం, డిక్షనరీలు, షూ, సాక్సులు, స్కూలు బ్యాగులు విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న విద్యాకానుకను ప్రతి విద్యార్థిని సద్వినియోగ పర్చుకుంటూ ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థినులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.నాగమణి, సీనియర్ అధ్యాపకులు ఆర్.రాంప్రసాద్, పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ పి.రవి, వార్డు మెంబర్ అప్పలరాజు తదితరులు ఉన్నారు.

### అభినందన సభ....

పదవ తరగతి ఫలితాల్లో 588/600 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించి గురుకుల ప్రతిష్టను పెంచిన సందర్భంగా పాఠశాల కళాశాల, కొమ్మాది నందు విద్యార్థినులు, ఉపాధ్యాయులు సమక్షంలో కుమారి ఎన్.మోదప్రియాంకను విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల గురుకుల సమన్వయ కర్త ఎస్.రూపావతి దుశ్శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా ప్రతిభ గల విద్యార్థినుల ప్రోత్సహిస్తూ రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో నియోజకవర్గస్థాయిలో నగదు బహుమతులను ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టడం చాలా ఆనందదాయకమని, అలాగే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కుమారి ఎన్. మోదప్రియాంక ప్రతిభ కనబర్చి నగదు బహుమతిగా 1,85,000లు అందుకోవడం జరిగిందని ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందిస్తూ మిగతా విద్యార్థినులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.నాగమణి, సీనియర్ అధ్యాపకులు ఆర్.రామ ప్రసాదరావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్‌చైర్మన్ పి.సూర్యప్రకాష్ (రవి), వైస్ ప్రెసిడెంటు (6వ వార్డు), కొమ్మాది అప్పలరాజు, ప్రెసిడెంటు జోగారావు, ఎన్.కొండమ్మ, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై రవాణాశాఖ అధికారుల తనిఖీలు

### 21 బస్సులపై కేసులు నమోదు ... 1 బస్సు సీజ్

మాధవధార, జూన్ 24, ప్రభాతవార్త



ప్రైవేటు కంపెనీ బస్సులపై రవాణా శాఖ అధికారు లు, నిన్న, ఈ రోజు, ఎన్ఎడి గాజువాక, టోల్‌గేటు తదితర ప్రాంతాల్లో జరిపిన తనిఖీల్లో 21 బస్సులపై నిబంధనలు ఉల్లంఘించిన వాటిపై వివిధ రకాల కేసులు రాయడం జరిగిందని, 1 బస్సు సీజ్ చేయ డం జరిగిందని, ఈ తనిఖీల్లో మోటర్ వాహన తనిఖీ అధికారులు బుచ్చిరాజు, హరిప్రసాద్, మన్మో హన్, శ్రీనివాస్ యాదవ్, సత్యంనాయుడు, లలిత ఉప రవాణా కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 4న శ్రీ కుంచుమాంబ అమ్మవారి పండుగ

మాధవధార, జూన్ 24, ప్రభాతవార్త



మాధవధార గ్రామ ప్రజల ఇలవేల్పైనా శ్రీ కుంచుమాంబ పండగను జూలై నెల నాలుగో తేదీన నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దీనిలో భాగంగా 29న చాటింపు, 30న అమ్మవారి సంత, ఒకటవ తేదీన సత్తమ్మ పండుగ, రెండవ తేదీన మరిడమ్మ పండగ, మూడవ తేదీన కుంచుమాంబ అమ్మవారి తొలి వేల్పు, నాల్గవ తేదీన ప్రధాన పండుగ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 11న కుంచుమాంబ మారువారం పండుగను 13న గురువారం సీతన గార్డెన్స్‌లో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి తల్లి పండగను, 16న శ్రీ కొత్త మహాలక్ష్మి అమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారి పండుగను గ్రామ అమ్మవారి పూజర్లాయినా కాంచరాన జగదీష్, వరదరాజులు వారి కుటుంబ సభ్యులు పూజారలుగా వ్యవహరిస్తున్నారు. అమ్మవారి పండగలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని సభ్యులు పేర్కొన్నారు.

## ఎంపీ గ్రాండ్స్ నిధులతో గ్రామాలలో సోలార్ వెలుగులు

కోటవురట్ల, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలో ఎంపీ సత్యవతి నిధులతో కోటవురట్ల, బోడపాలెం, కైలాసపట్నం గ్రామాలలో సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. 15 లక్షలతో ఈ మూడు గ్రామాలలో 57 లైట్లు ఎంపీ నిధులతో అందించబోతున్నామని శనివారం కైలాసపట్నం గ్రామానికి విచ్చేసిన సోలార్ లైట్స్ ఇన్స్పెక్షన్ నెట్ క్యాబ్ డిఎం ఎం.వి.రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం.రాజు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు ఈ సోలార్ లైట్స్ ఎంతగానో ఉపయోగంగా ఉంటాయని, కరెంటు పోయిన వెంటనే ఈ సోలార్ లైట్స్ వెలుతురుని ఇస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండల సభ్యులు డివి సూర్యనారాయణరాజు, కోటవుట్ల సర్పంచ్ అనిల్, కైలాస పట్నం ఉపసర్పంచ్ సిద్ధ బత్తుల నాగేశ్వరరావు, వైసిపి సీనియర్ నాయకులు పెన్నడ రాంబాబు, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శిల్పారామంనందు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, జూన్ 24, ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా 25న సాయంత్రం 6గం.కు శ్రీ నటరాజ్ నాట్యమండలి శ్రీకాకుళం వారిచే కూచిపూడి, జానపద నృత్యాలు ప్రదర్శించబడునని పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## పంచాయితీ నిధులతో కల్వర్టు నిర్మాణానికి శ్రీకారం

### భూమి పూజ చేసి శంకుస్థాపన చేసిన లక్కవరపుపేట సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్

గూడెంకొత్తవీధి, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలో లక్కవరపేట పంచాయతీ పరిధిలో గల కుప్పరాయి వీధి గ్రామానికి రహదారి నిర్మాణంలో భాగంగా పంచాయితీ నిధులతో కల్వర్టు నిర్మాణానికి సర్పంచ్ కంకిపాటి వీరేంద్రప్రసాద్ శ్రీకారం చుట్టారు. కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని దానిలో భాగంగానే మారుమూల గ్రామాలలో కల్వర్టు నిర్మాణాలు పంచాయితీ నిధులతో నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో వైస్ సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ సత్యనారాయణ, వార్డు మెంబర్, సచివాలయ కన్వీనర్ ప్రకాష్ రావు వైఈస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి : నర్సీపట్నం టౌన్ సిఐ గణేష్

నర్సీపట్నం, జూన్24, ప్రభాతవార్త

మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని నర్సీపట్నం టౌన్ సిఐ గణేష్ అన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగిన అనర్థాలపై శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్‌లో సిఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందన్నారు. విద్యార్థులు చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలన్నారు. చెడు వ్యసనాలకు బానిస కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సైలు గోవిందరావు, ధనుంజయనాయుడు, పలు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## తాత్కాలిక పాఠశాలను నిర్మించారు.. మాస్టారును నియమించడం మరిచారు?

### విద్యాభ్యాసం కోసం రోజు ఏడు కిలోమీటర్ల నడక బాట పడుతున్న గుమ్మలగొంది బాల బాలికలు మాస్టారు కావాలంటు పలకలతో నిరసన తెలుపుతున్న బాల బాలికలు గ్రామస్తులు

గూడెంకొత్తవీధి, జోన్ 24, ప్రభాతవార్త



మండలంలో గుమ్మలగొంది గ్రామ బాల బాలికల పరిస్థితి వర్ణతీతం విద్యాభ్యాసం కోసం ప్రతిరోజు ఏడు కిలోమీటర్లు నడక బాట పడుతున్న బాల బాలికలు. సంవత్సరాల తరబడి పాఠశాల లేక మాస్టారు లేక విసుగుచెంది పలక బలపాలతో నిరసన తెలిపారు. ఇటీవల గుమ్మలగొంది గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించగా గ్రామస్తులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి పాఠశాల నిర్మాణం కొరకు విన్నవించగా కలెక్టర్ సుమిత్ కుమార్ రెండు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంతో తాత్కాలిక పాఠశాల భవనం నిర్మించారు. కానీ ఉపాధ్యాయుని నియమించడం మాత్రం అధికారులు మరిచారు. అధికారులను సంప్రదిస్తే శాశ్వత పాఠశాల భవనంలేని గ్రామానికి ఉపాధ్యాయుని నియమించలేమంటూ చేతులెత్తేశారు. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని తల్లిదండ్రులు పిల్లలకు విద్యను దూరం చేయకూడదనే ఆవేదనతో మూడున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న అద్దరవీధి పాఠశాలకు బాల బాలికలను పంపిస్తున్నారు. రోజు ఏడు కిలోమీటర్లు నడవలేక కొంతమంది పిల్లలు విద్యాభ్యాసానికి దూరమవుతున్నారు. పలుమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు తమ సమస్యను తెలియజేసినప్పటికీ శాశ్వత పాఠశాల భవనం గాని ఉపాధ్యాయుని గాని నియమించడం లేదని వాపోతున్నారు. రోజు పాఠశాలకు నడిచి వెళ్లే క్రమంలో అనుకోని సంఘటన జరిగితే బాధ్యులెవరంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు. వర్షాకాల సమయాలలో విద్యకు దూరమవుతున్నారని సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి తక్షణమే ఉపాధ్యాయుని నియమించాలని కోరుతున్నారు.

## గుమ్మలగొంది గ్రామంలో రెండేళ్లుగా జాతీయ ఉపాధి హామీ పనుల్లేవ్

### ప్రైవేట్ కంపెనీల బాటపడుతున్న యువకులు

### -అధికారులు చొరవచూపి పని కల్పించాలంటూ వేడుకుంటున్న గ్రామస్తులు

గూడెంకొత్తవీధి, జూన్ 24, ప్రభాతవార్త

మండలంలో గుమ్మలగొంది గ్రామంలో అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. గత రెండేళ్లుగా ఉపాధి హామీ పథకం పనులు లేక జీవనాధారానికి గత్యంతరం లేక బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. పలుమార్లు అధికారులకు తమ సమస్యను తెలియజేసినప్పటికీ సాంకేతిక సమస్య ఉందంటూ చెప్తుండడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. జీవనాధారానికి ఏ ఉపాధి లేకపోవడంతో యువకులు కంపెనీల బాటబట్టి జీవనం సాగిస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ చూపి సాంకేతిక సమస్యను పునరుద్ధరించి ఉపాధి హామీ పథకం పనులు కల్పించాలంటూ కోరుతున్నారు.

## పదోన్నతి పొందిన ఎం.ఉషారాణికి ఘనంగా వీడ్కోలు

పద్మనాభం, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో విస్తరణాధికారిగా పనిచేసిన ఏం ఉషారాణి పదోన్నతి పొంది డుంబ్రిగూడ మండలం ఎంపీడీవో గా నియమితులైన సందర్భంగా ఆమెకు ఘనంగా వీడ్కోలు సత్కార సభ మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సభకు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కోరాడ లక్షణ మండల నాయకులు పాండ్రంగి పిఏసిఎస్ చైర్మన్ అముజురి అప్పారావు శేరిఖండం సర్పంచ్ పిచిన్నారావు విలాస్కాన్ పాలెం ఎంపీటీసీ బోని సన్యాసినాయుడు పద్మనాభం ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ మండల సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొని ఏం ఉషారాణి సేవలను కొనియాడారు.

## సిహెచ్ నాగపురంలో జగనన్న సురక్ష ప్రారంభించిన ప్రత్యేక అధికారి మోహనరావు



గొలుగొండ, జూన్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ప్రతి ఇంటికి పంపించి ప్రజా అవసరాలకు అనువైన పత్రాలను గుర్తించే కార్యక్రమం జగనన్న సురక్ష అని మండల ప్రత్యేక అధికారి బి.మోహనరావు అన్నారు. సిహెచ్ నాగవరంలో శనివారం జగనన్న సురక్షలో కుటుంబ అవసరాలకు అనువైన పత్రాల గుర్తింపు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలకు, పెద్దలకు, కుటుంబ అవసరాలకు అనువైన ధ్రువ పత్రాలు ఇంటి వద్దే పొందేందుకు ప్రభుత్వం ఈ అవకాశం కల్పించిందన్నారు. అలాగే భూమి పత్రాల్లో ఎటువంటి తప్పిదాలు ఉన్న సరిచేసుకునే అవకాశం, కొత్తగా పట్టాదార్ పాస్ బుక్ పొందేందుకు ఈ సర్వేలో నమోదు చేసుకొని పొందాలన్నారు. ఇంటి వద్ద నమోదు చేసుకొని మరలా ఇంటి వద్ద పత్రాలను అందజేస్తారని తెలిపారు. అనంతరం గ్రామంలో సర్పంచ్ ఎలమంచిలి రఘు రామచంద్రరావుతో కలిసి సర్వే విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో 11 రకాలైన ధ్రువపత్రాలు పొందే అవకాశం ఉందని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. ఆయన వెంట ఈఓపిఆర్ డి.రఘురాం, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## సైకో రెడ్డి జగన్ పరిపాలనలో రాష్ట్రం సర్వనాశనం : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, జూన్24, ప్రభాతవార్త



సైకో రెడ్డి జగన్ పరిపాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. భవిష్యత్ గ్యారంటీ చైతన్య యాత్రలో భాగంగా శనివారం సాయంత్రం నర్సీపట్నంలో అయ్యన్న అధ్యక్షతన బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సభకు అధ్యక్షత వహించిన అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈ భవిష్యత్ గ్యారంటి చైతన్య యాత్రను కార్యక్రమం చేపడుతున్నామన్నారు. జగన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ ముద్దులు పెడుతూ, తలనురుముతు మాయమాటలు చెప్పారని, తీరా ఓట్లేసి గెలిపిస్తే గెలిచిన తర్వాత ముద్దులు పోయి గుద్దులు మాత్రమే మిగిలిపోయారన్నారు. రాష్ట్రం నాలుగు సంవత్సరాల్లో 10లక్షల కోట్ల అప్పులు పాలైందన్నారు. ప్రతీ నెలా లక్ష కోట్లు వడ్డీలు కట్టుకుంటూ రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలో నెట్టివేశారన్నారు. రాష్ట్రానికి రాజధాని కట్టకుండా, పొలవరం పూర్తి చేయకుండా, రైల్వే జోన్ తీసుకురాకుండా 98 శాతం హామీలు నెరవేర్చా మని చెప్పడానికి సిగ్గు ఉండాలని ఎద్దేవా చేశారు. అనాడు ఎన్టీఆర్ మొదట పింఛన్ ఇచ్చారని, ఆ రోజుల్లో రూ.30లు ఇచ్చేవారని, అలా పెంచుతూ చంద్రబాబు వచ్చిన తర్వాత 2వేలు చేశారన్నారు. గత ఎన్నికల్లో 3వేలు పింఛన్ చేస్తామని చంద్రబాబు చెబితే ఈ తుగ్లక్ రెడ్డి కూడా 3వేలు ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతీ ఏడాది 250 మాత్రమే ఇచ్చి మోసం చేశారన్నారు. వృద్ధులను, మహిళలను తీవ్రంగా మోసం చేశారన్నారు. చంద్రబాబు కరెంట్ రేట్లు పెంచుతున్నారని ఆరోపణలు చేశారని, తాను వస్తే 200 యూనిట్లు ఉచితంగా ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పటికీ ఎనిమిది సార్లు కరెంట్ బిల్లులు పెంచారన్నారు. 300 యూనిట్లు దాటిన 5 లక్షల 80వేల మంది పింఛన్లు తీసేశారన్నారు. సన్న బియ్యం ఇస్తామని మోసం చేశారన్నారు. నాలుగు సంవత్సరాల్లో కేజీ సన్నం బియ్యం అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. అమ్మఒడి ఇంట్లో ఉన్న అందరి పిల్లలకు ఇస్తామని చెప్పా రని, ఇప్పుడు మాట తప్పి మడం తిప్పి ఒకరికే ఇస్తున్నారని, అది 2వేలు తగ్గించి ఇస్తూ మోసం చేశారని విమర్శించారు. 25 లక్షల మందికి ఇళ్లు ఇచ్చానని చెబుతున్నారని, ఎక్కడ ఇచ్చారో చూపించాలని సవాల్ విసిరారు. ఒక్కొక్క ఇంటికి రూ.1.80లక్షలు దాంట్లో రూ.1.50 కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. అందులో 30వేలు కూడా ఉపాధి హామీ పథకం డబ్బులు కలిపి ఇస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో అప్పట్లో కేంద్ర మంత్రిగా ఉన్న వెంకన్ననాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో 7 లక్షల 59వేల ఇళ్లు మంజూరు చేశారని, టీడీపీ హయాంలోనే 70 శాతం పూర్తయిన టిడ్కో ఇళ్లు వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల కాలంలో పేదలకు అందించలేని దుర్మార్గులన్నారు. తాను ఆరు సార్లు ఎమ్మెల్యేగా, ఐదు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపిగా చేశానని, రాజకీయాల్లో పదవి ఉన్నా లేకపోయినా ఒకేలా ఉంటానన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఈ వైసిపి ప్రభుత్వాన్ని తరిమికొట్టి సీఎం.. చంద్రబాబు నాయుడును గెలిపిం చాలన్నారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ ప్రతిభాభారతి, మాజీ మంత్రి, పాలిటీబ్యూరో సభ్యులు కళావెంకట్రావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, చోడవరం, మాడుగుల మాజీ ఎమ్మెల్యేలు గవిరెడ్డి రామానాయుడు, కెఎస్ఎన్ఎస్.రాజు, చోడవరం నియోజకవర్గ ఇన్ చార్జ్ తాతయ్యబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయ్ కుమార్, మాడుగుల ఇన్ చార్జ్ పి విజి.కుమార్, జిల్లా కార్యదర్శి లాలం కాశీనాయుడు, నర్సీపట్నం జెడ్పీటీసీ సుకల రమణమ్మ, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపిపిలు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేటరైట్‌పై ఉన్న శ్రద్ధ గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పనలో లేదు

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం(నాతవరం), జూన్24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వానికి లేటరైట్ పై ఉన్న శ్రద్ధ గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో లేదని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగా వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం నాతవరం మండలం గిరిజన మారుమూల గ్రామాలైన సరుగుడు, సుందరకోట పంచాయతీల్లో జనం కోసం. జనసేన కార్యక్రమం నిర్వహించారు. సూర్యచంద్ర ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ గిరిజనులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గిరిజనులను ఉద్దేశించి సూర్యచంద్ర మాట్లాడుతూ సుందరకోట, సరుగుడు పంచాయతీలో అంగన్వాడీ భవనాలు నేటికి నిర్మాణాలు జరగలేదన్నారు. అలాగే సరైన పాఠశాల భవనాలు లేవన్నారు. తాగునీరు సదుపాయం. అంతంత మాత్రంగా ఉందన్నారు. సరైన రోడ్డు మార్గం లేక సుందరికోట నుంచి 15 కిలో మీటర్లు దూరంలో ఉన్న పాఠశాలకు విద్యార్థులు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. గుమ్మడుగొండ నుంచి సరుగుడు వరకు వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా ఉందని, 2004 నుండి నేటి వరకు మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్ల ఆర్టీసీ బస్సులు కూడా రాని పరిస్థితి ఉందన్నారు. లేటరైట్‌పై ఉన్న దృష్టి గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో లేదన్నారు. తక్షణమే ఈ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మినీ ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ బైన మురళి పి.నూకరాజు, చీడిపాలెం చిన్న పాల్గొన్నారు.

25-06Pg5:Layout 1 6/25/23 12:44 AM Page 1



# పుతిన్‌కు గుదిబండగా మారిన ప్రిగోజిన్



**మాస్కో, జూన్ 24:** ఉక్రెయిన్‌పై సైనిక చర్యల్లో రష్యాకు కొండంత అండగా నిలిచిన వాగ్నార్ సైన్యం ఇపుడు రష్యా పైనే తిరుగుబాటును ప్రకటించింది. మాస్కో సైనిక నాయకత్వాన్ని కూలదోసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వాగ్నార్ కిరాయిసైన్యం ప్రకటించింది. ఆసంస్థ చీఫ్ యెవెజెనీ ప్రిగోజిన్ ఇప్పటికే తాము దక్షిణ రష్యాలోని మిలిటరీ స్థావరాలున్న నగరం రోస్‌డాన్‌కు చేరామని, మాస్కోనగరానికి సైతం వెళుతున్నట్లు ప్రకటించారు. రష్యా రక్షణ శాఖపై గత కొంతకాలంగా భారీ అసంతృప్తిని వ్యక్తంచేస్తున్న ప్రిగోజిన్ ఇపుడు ఏకంగా రష్యా అధ్యక్షుడిపైనే తిరుగుబాటుకు తెరలేపారు. మాస్కోను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసిన ఈ ప్రిగోజిన్, ఆతడు స్థాపించిన వాగ్నార్ సైన్యానికి ఎంతో చరిత్ర ఉంది. రష్యాపాలనలో ఒలిగార్క్‌ల శక్తి వేరుగా ఉంటుంది. వారే రష్యాకు ఖనిజాలు, ఇంధనం వంటి వాటిని నియంత్రిస్తారు. దేశాన్ని శాసిస్తారు. వీరితోపాటే ప్రైవేటు మిలిటరీ కంపెనీ కూడా ఒకటి ఉంది. అదికూడా ఒక ఒలిగార్క్ చేతిలోనే ఉంది. ఆతడే యెవిజెనీ ప్రిగోజిన్. ఆసైన్యంపేరు వాగ్నార్ మొత్తం కిరాయిసైనికులే ఉంటారు. రష్యాకు, పుతిన్‌కు అవసరమైన లక్ష్యాలుసాధించేందుకు రహస్యంగా పనిచేస్తారు. ఉక్రెయిన్ సైనికచర్యల్లో భఖుమత్ నగరం స్వాధీనంలో వీరిదే కీలకపాత్ర. ఇక రష్యా అధ్యక్షుడు పతిన్ పొలిటిక్ సర్కిల్‌లో ప్రిగోజిన్ ముఖ్యుడు. పుతిన్ చెఫ్‌గా కూడా పేర్కొంటారు. ఆంతరంగికుల్లో ఒకడిగా పేరున్న ప్రిగోజిన్ 1980ల్లో దొంగతనందోపిడీ కేసుల్లో సుమారు 9 ఏళ్ల జైలుశిక్ష అనుభవించాడు. 1990ల్లో పుతిన్‌కు, ప్రిగోజిన్‌కు పరిచయం అయ్యింది. 2000లో పుతిన్ రష్యా అధ్యక్షుడు అయ్యాడు. ప్రిగోజిన్ రెస్టారెంట్లు ఇతర వ్యాపారాలు విస్తరించాడు. 2001నుంచి పుతిన్‌కు అత్యంత సన్నిహితంగా ప్రిగోజిన్ మసలుతున్నాడు. ఆతడి ఆధ్వర్యంలోనే వాగ్నార్ పిఎంసిని ఏర్పాటు చేసారు. గతంలో క్రిమియాను స్వాధీనం చేసుకోవడంలో లిటిల్‌గ్రీన్ మాన్ రూపంలో వాగ్నార్ జోక్యంచేసుకుంది. బ్యాటిల్ ఆఫ్ డెబాల్ట్సెవ్‌లో కూడా వీరి హస్తం ఉంది. అమెరికా ఎఫ్‌బిఐ ఆతడిపై 2.50 లక్షల డాలర్ల రివార్డు ప్రకటించింది. రష్యా సైన్యంలోని మాజీ లెఫ్టినెంట్ కల్నల్ డిమిత్రి ఉత్కిన్ ఈ వాగ్నార్‌ను ప్రారంభించాడు. జర్మనీ నియంతకు ఇష్టమైన ఒపేరా కంపోజర్ వాగ్నార్‌పేరిట ప్రారంభించాడు. చెచెన్‌లో జరిగిన రెండుయుద్ధాల్లో వాగ్నార్ సైన్యం ప్రమేయం ఉంది. ఉత్కిన్‌ప్రిగోజిన్‌ల మధ్య సన్నిహిత సంబంధాలు న్నాయి. వాగ్నార్ బృందంలో ఉత్కిన్ తర్వాత ప్రిగోజిన్‌కు సారథ్యం వచ్చిన తర్వాత ఇక ఎదురేలేకుండాపోయింది. వాగ్నార్‌లో మాజీ సైనికులే ఎక్కువ. సాధారణ సైనికుల కంటే ఎక్కువ చెల్లింపులు ఉంటాయి. మరణిస్తే కుటుం బానికి 50వేల డాలర్లు అందుతాయి. 2017లో ఈగ్రూప్‌లో ఆరువేలమంది మాత్రమే ఉన్నారు. రష్యామిలిటరీ, ఇంటెలిజెన్స్ నియంత్రణలో వీరుంటారు. కేవలం రష్యాకు మాత్రమే పరిమితం కాకుండా లిబియా అంతర్యుద్ధం, మొజాంబిక్, మాలి, సూడాన్, దిసెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, వెనిజులా దేశాల్లో కూడా కీలకంగాపని చేసింది. సిరియాలో రష్యా అనుకూల బషర్ అల్ అసద్ ప్రభుత్వానికి అండగా వాగ్నార్ రష్యా సైన్యంతో పని చేసింది. ఉక్రెయిన్‌లను ఇపుడు రష్యాకు అండగా పోరాడు తోంది. వాగ్నార్‌వల్ల రష్యా రక్షణశాఖకు ఎంతో లాభం. శిక్షణపొందిన కిరాయి సైనికులు ఉంటారు. విదేశాల్లో లక్ష్యాలుసాధించేందుకు రష్యా యూనిఫామ్‌లో మనుషులను పంపించాల్సిన పనిలేదు. తమకు సంబంధం లేదని తప్పించుకని విదేశీ సంబంధాలు కాపాడుకోవచ్చు. ఎప్పుడైనా సరే వాగ్నార్‌గ్రూప్‌ను రష్యాదళాలు అణిచివేయవచ్చు. ఈగ్రూప్‌నేరాలను రష్యాపై రుద్దకుండా ముందు జాగ్రత్తగా ఒప్పందాలున్నట్లు ఆరోపణలున్నాయి. రష్యాసేనలు ఉక్రెయిన్ చేతిలో దారుణంగా దెబ్బతింటున్న తరుణంలో వాగ్నార్ కిరాయిసైన్యంరంగంలోకి దిగింది. రష్యాజైళ్లను చుట్టేస్తూ క్షమాభిక్ష ప్రసాదిస్తామని చెపుతూ ఖైదీలతో అవసరమైన సిబ్బందిని ప్రిగోజిన్‌భర్తీచేసాడు. ఇలా 50వేలమందిని తయారుచేసాడు. బఖుమత్‌లో ఉక్రెయిన్ సేనల నుంచి ప్రతిఘటన ఎదురయిన తరుణంలో రష్యా రక్షణశాఖ తమకు ఆయుధాలు ఇతర వనరులు ఇవ్వలేదని ప్రిగోజిన్ ఆరోపించాడు. అప్పటినుంచి రక్షణమంత్రి సెర్గెయి షోయిగు, మిలిటరీచీఫ్‌పై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నాడు. ఒకదశలో తాము వెనక్కివచ్చేస్తామని కూడా ప్రకటించాడు. తాజాగా రష్యా సైనిక నాయకత్వంపైనే తిరుగుబాటు చేసాడు.

## బాలికను హింసిస్తున్న కేసులో మాజీ మంత్రి, భార్య అరెస్టు



**అసోం, జూన్ 24:** అసోం గణపరిషత్‌కు చెందిన మాజీ మంత్రి హాజీ రౌఫ్ చౌదరి, భార్య ఫర్హానా ఒక మైనర్ బాలికను కాలితో తన్నుతూ కొడుతున్న విడియో ఒకటి వైరల్‌గా మారింది. వెంటనే బాలల హక్కుల సంరక్షణ సంస్థ ప్రతినిధి చంద్రధర్ భుయాన్ ఫిర్యాదు మేరకు అసోం పోలీసులు రంగంలోకి దిగి మాజీ మంత్రిని, అతని భార్యను అరెస్టు చేశారు. బాలల సహాయక సంస్థ ప్రతినిధి చంద్రధర్ భుయాన్ తెలిపిన వివరాల ప్రకారం మాజీ మంత్రి చౌదరి ఫర్హానా దంపతులు ఈ 12యేళ్ల బాలికను తీసుకొచ్చి పెంచుకుంటున్నామని చెబుతున్నారు. దానికి సంబంధించిన ఆధారాలేవైనా ఉన్నాయా అంటే లేవంటున్నారు. విడియోలో ఆ బాలికను ఎందుకలా చావగొడుతున్నావని అడిగితే స్కూల్ చదువుల్లో బాగా వెనకబడిపోయినందునే కోపంతో కొట్టానని చెబుతోంది మాజీ మంత్రి భార్య, అంతేకాకుండా ఈ విడియో స్వయంగా నేనే తీశానని నా భర్తకు ఈ విషయం గురించి ఏమీ తెలియదని చెబుతోంది. ఏది ఏమైనా ఆ బాలిక పట్ల ఆమె ప్రవర్తన అమానుషమన్నారు చంద్రధర్. కేసు నమోదు చేసిన హోజాయ్ పోలీసులు బాలిక తల్లితో పాటు మిగతా వారిని కూడా సంప్రదించి ఇందులో వీరిద్దరే కాకుండా మూడో వ్యక్తి ఏవరైనా ఉన్నారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హాజీ రౌఫ్ చౌదరిపైనా అతని భార్య ఫర్హానా పైనా ఐపిసి 324, 25 సెక్షన్లతో పాటు బాల కార్మికుల చట్టం కింద కూడా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## భారత్‌లో చాలా మంది హుస్సేన్ ఒబామాలున్నారు

### అసోం సిఎం వ్యాఖ్యలపై రగడ



**గువాహాటి, జూన్24:** అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాను ఉద్దేశించి అసోం సిఎం హిమంత బిశ్వశర్మ సంచల వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో అనేక మంది హుస్సేన్ ఒబామాలు ఉన్నారని వ్యంగ్యంగా ట్విటర్ వేదికగా అన్నారు. అలాంటి వారిని ఎదుర్కోవడమే మొదటి ప్రాధాన్యత అని చెప్పారు. భారత్‌లో మైనారిటీల దుస్థితిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేసిన ఒబామాను అరెస్టు చేసేందుకు రాష్ట్ర పోలీసులు వాషింగ్టన్ వెళ్తారా అంటూ ట్విటర్‌లో వచ్చిన ఓ ప్రశ్నకు ఆయన ఈ మేరకు స్పందించారు. అసోం పోలీసులు స్వీయ ప్రాధామ్యాల ప్రకారం నడుచుకుంటారని బిశ్వశర్మ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విపక్షనేతపై పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లు దాఖలు చేయడాన్ని ప్రస్తావిస్తూ ఒక పాత్రికే యుడు ట్విటర్‌లో ప్రశ్న అడిగాడు. ఒబామాపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారా?అని ఆయన అడిగాడు. దీనిపై అసోం సిఎం వివాదాస్పదంగా బదులివ్వడం రాజకీయంగా రగడకు దారి తీసింది. సిఎం వ్యాఖ్యలపై నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధి కార ప్రతినిధి క్లైడ్ క్రాస్టో ఫైరయ్యారు. భారత్‌లో మతం ఆధారంగా వివక్ష లేదం టూ అమెరికా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగానికి పూర్తి వ్యతి రేకంగా అసోం సిఎం వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. దీనిపై హిమంత బిశ్వశర్మ క్షమాపణ చెప్పాలన్నారు. సిఎం ఈ అంశంలో క్షమాపణలు చెప్పకపోతే మోడీని ప్రపంచం ఎలా విశ్వసిస్తుందని ప్రశ్నించారు.

## రష్యా తన నాశనం తనే కొనితెచ్చుకుంది


### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్,(ఉక్రెయిన్),జూన్ 24:** చెడుమార్గాలను అనుసరించే ప్రతి ఒక్కరూ తమ నాశనాన్ని తామే కొనితెచ్చుకుంటారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. రష్యా మిలిటరీపై ఆదేశంపుప్రైవేటు సైనికసంస్థ వాగ్నార్ నిర్వహిస్తున్న తిరుగుబాటుపై జెలెన్‌స్కీ స్పందించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై మరోసారి ఆయన ధ్వజమెత్తారు. చాలాక ఆలంగా రష్యా తన బలహీనతను ప్రభుత్వ మూర్ఖత్వాన్ని కప్పిపుచ్చింది. ఇపుడు ఏమీ దాచిపెట్టలేనివిధంగా అల్లకల్లోలపరిస్థితులు ఏర్పడ్డాయి. దీనంతటికీ ఒకే ఒక్క వ్యక్తి కారణమని అన్నాడు. పూర్తిస్థాయిలో రష్యా బలహీనత స్పష్టంగా కనిపిస్తోందని, మాస్కో తన బలగాలను కిరాయి సైన్యాలను ఉక్రెయిన్‌లో ఎంత ఎక్కువ కాలం ఉంచుతుందో అంత ఎక్కువనష్టాలు సమస్యలు ఎదుర్కొంటుందని జెలెన్‌స్కీ ట్వీట్‌చేసారు. తాము పూర్తి సామర్థ్యంతో ఐక్యంగాముందుకు సాగుతామని ముున్ముందు ఏంచేయాలో తమ బలగాలకు తెలుసన్నారు. రష్యా చాలా బలమైన దేశం అంటూ చెప్పినవారు ఇపుడు ఏం జరిగిందో చూడాలని ఉక్రె యిన్ విదేశాంగ మంత్రి దిమిత్రో కులేబా పేర్కొ న్నారు. రష్యా పరంగా తటస్థ వైఖరి భయాం దోళనలు వీడాల్సిన సమయం వచ్చిందని పేర్కొంటూ ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు అందచేయాలని ప్రపం చదేశాలకు ఈ సం దర్భంగా విజ్ఞప్తి చేసారు. మరోవైపు మాస్కోవైపు దూసు కువస్తున్న వాగ్నార్ దళాలు వొరొనెజ్ నగరం దాటిపోయాయి. వారిని నిలువరించేం దుకు రష్యాదాడులకు దిగుతోంది. మార్గమధ్యంలో ఉన్న లిప్‌స్టెక్ ప్రాం తవాసులు ఇళ్లకే పరిమితం కావాలని ఆదేశాలు జారీచేసింది.

## దేశాన్ని రక్షించుకోవడానికి ఏమైనా చేస్తా

### వాగ్నర్ తిరుగుబాటు నేపథ్యంలో పుతిన్ వ్యాఖ్య



**మాస్కో, జూన్ 24:** వ్యక్తిగత లబ్ధి కోసం వాగ్నర్ గ్రూప్ అధిపతి రష్యాకు ద్రోహం చేస్తున్నాడని అధ్యక్షుడు పుతిన్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సమయంలో దేశ ప్రజలను రక్షించుకునేందుకు తాను ఏమైనా చేస్తానని హెచ్చరించారు. వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటు నేపథ్యంలో దేశ ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. సొంతలాభం కోసం వాగ్నర్ గ్రూప్ అధిపతి ద్రోహం చేస్తున్నారు. ఇది రష్యాకు వెన్నుపోటు. ఇది దేశ ద్రోహచర్య. దీనికోసం ఆయుధాలు చేతపట్టినవారిపై కఠిన చర్యలు తప్పవు. దేశ ప్రజలు రక్షించుకునేందుకు ఎలాంటి చర్యలైనా తీసుకుంటాను' అని తీవ్ర హెచ్చరికలు పంపారు. పుతిన్ ప్రసంగానికి ముందు రక్షణ మంత్రి వాగ్నర్ సైన్యంతో మాట్లాడారు. మీరంతా మోసానికి గురయ్యారు. మిమ్మల్ని ఒక నేరంలోకి నెట్టేశారు అని అన్నారు. వారంతా స్థానిక అధికారులను సంప్రదించాలని సూచించారు. దానికి బదులుగా వారి భద్రతకు ఎలాంటి ప్రమాదం ఉండదని అన్నారు. వాగ్నర్ గ్రూప్ అధిపతి ప్రిగోజిన్‌కు స్టోమ్ జెడ్ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఒక విడియో సందేశం ఇచ్చింది. ఆయన వెంట రావడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. రష్యన్ జైళ్ల నుంచి బలవంతంగా నిర్బంధిం చిన ఖైదీల సమూహంఇది. రష్యా రక్షణ శాఖ దీనిని ఏర్పాటు చేసింది. మరోపక్క పుతిన్ నియమించిన క్రిమియా గవర్నర్, పుతిన్‌కు మద్దతు పలికారు. లుహాన్స్క్, డొనెట్స్క్, నేతలు కూడా అధ్యక్షుడి వెంటే ఉన్నారు. ఈ పరిణామంతో వాగ్నర్ గ్రూప్‌లో ఎలాంటినియామకాలు జరగవని తెలుస్తోంది. నియామకాలకు సంబంధించిన ప్రకటనలతో మాస్కోలో ఉన్న బిల్‌బోర్డులను తీసివేసిన దృశ్యాలు చక్కర్లు కొడుతున్నాయి.

## ఇకపై పాస్‌పోర్ట్‌సేవా 2.0 వెర్షన్ షురూ

### విదేశాంగమంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, జూన్ 24:** పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక ప్రకటన చేశారు. త్వరలో రెండోదశ పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇందులో కొత్త పాస్‌పోర్ట్‌లకు దరఖాస్తు చేసుకో వడంతో పాటు ఈ పాస్‌పోర్ట్‌లను అప్‌గ్రేడ్ చేసుకునేందుకు కూడా వీలు కల్పిస్తు న్నామన్నారు. ఈ మేరకు ప్రజలకు పాస్‌పోర్ట్, సంబంధిత సేవలను సకాలంలో విశ్వసనీయంగా, పారదర్శకంగా, సమర్థంగా అందిస్తామని ప్రతిన బూనిన కేంద్రంతో కలిసి రావాలని భారత్‌తో పాటు,విదేశాల్లో పాస్‌పోర్ట్‌లు జారీ చేస్తున్న అధికారులకు జైశంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మనం త్వరలో పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ వెర్షన్ 2.0ను ప్రారంభించబోతున్నాం. ప్రజలకు ఈజ్ ఆఫ్ లింగ్‌ను పెంపొందించాలన్న ప్రధాని మోడీ ఆలోచనకు అను గుణంగా మేం ఈ కార్యక్రమాన్ని తలపెడుతున్నాం. ఇ అంటే డిజటల్ విధానంలో పౌరులకు మెరుగైన పాస్‌పోర్ట్ సేవలు అందించడం. ఎ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సేవలను అందించడం. ఎస్ అంటే ఈ పాస్‌పోర్ట్‌లను ఉపయోగించి సులభతరమైన విదేశీ ప్రయాణాన్ని అందించడం. ఇ ంటే మెరుగైన డేటా భద్రత అని జైశంకర్ వివరించారు. జైశంకర్ ప్రకటనను కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఆరిందమ్ బాగ్చి ట్విటర్‌లో పోస్టు చేశారు. జైశంకర్ మాటలను తూచ తప్పకుండా పాటిస్తామని, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని రాసుకొచ్చారు. కొవిడ్ వ్యాప్తి తరువాత భారత్‌లో పాస్ పోర్ట్‌లకు డిమాండ్ ఏర్పడిందని జైశంకర్ అన్నారు. రోజువారీ అపాయింట్‌మెంట్లు అమాంతం పెరిగిపోవడంతో వారాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. 2022లో దాదాపు 13.32 మిలియన్ల పాస్‌పోర్ట్‌లను జారీ చేసినట్లు చెప్పిన ఆయన 2021తో పోల్చుకుంటే వీటి సంఖ 63 శాతం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న డిజిటల్ ఇండియాను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం దోహదం చేసిందని జైశంకర్ తన సందేశంలో పేర్కొన్నారు. ఎంపాస్‌పోర్ట్ సేవా మొబైల్ యాప్. డిజిలాకర్‌తో పిఎస్‌పిని అనుసంధానం చేయడంతో పాటు ఎక్కడి నుంచైనా పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోండి లాంటి పథకాలతో డిజిటల్ ఇండియా దిశగా అడుగులు వేయడంలో పిఎస్‌పి తన పాత్ర పోషించింది అని జైశంకర్ పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 2014 నాటికి దేశంలో 77 పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 523 ఉన్నట్లు ఆయన గుర్తుచేశారు.


## న్యూయార్క్ గగనతలంలో మోడీ, జో బైడెన్‌ల భారీ బ్యానర్



**న్యూయార్క్, జూన్ 24:** అమెరికాలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా ఒక విమానం భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ ఫోటోలతో ఉన్న భారీ బ్యానర్‌తో న్యూయార్క్ గగనతలంలో విహరించింది. మోడీ అమెరికాలో పర్యటించినందుకు గుర్తుగా ఇరుదేశాల నేతల చిత్రాలు ఆకాశంలో మెరిశాయి. దీనికి సంబంధించిన విడియోను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ట్విట్టర్‌లో పోస్టు చేశారు. అయితే ఈ విడియోను ఎప్పుడు రికార్డు చేశారో తెలియలేదు. ఈ పర్యటనలో భాగంగా రెండుదేశాల మధ్య అనేక ఒప్పందాలు జరిగాయి. ఇదిలా ఉండగా అమెరికా పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ ఈజిప్టు పర్యటన కోసం కైరోకు బయలుదేరి వెళ్లారు. ఆ దేశాధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్‌సిసి ఆహ్వానం మేరకు రెండురోజుల పాటు మోడీ అక్కడ పర్యటించనున్నారు.


## ఎన్ఎస్‌జీలో సభ్యత్వంపై భారత్‌కు అమెరికా సంపూర్ణమద్దతు

**వాషింగ్టన్, జూన్ 24:** అణుసరఫరాదారుల సమూహం (న్యూక్లియర్ సప్లయిగ్రూప్)లో భారత్‌చేరేందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని అమెరికా స్పష్టంచేసింది. భావసారూప్యతకలిగిన భాగస్వాములతో కలిసి వెళ్లేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. ప్రధాని మోడీ అమెరిక అపర్యటన తర్వాత అమెరికా తన నిర్ణయాన్ని వెల్లడించడం గమనార్హం. ప్రధానిమోడీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సమావేశాల అనంతరం ఇరుదేశాలు సంయుక్తంగా ప్రకటన విడుదలచేసాయి. భూవాతావరణాన్ని ప్రభావితంచేసే కర్బన ఉద్గారాలను తగ్గించేప్రయత్నాల్లో అణుశక్తిపోషించే ముఖ్యపాత్రను నొక్కిచెప్పారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఇంధన అవసరాలుపరిష్కరించడం, అనువైన వాతావరణం పరిరక్షించేందుకు అణుశక్తిని ఒక వనరుగా ఇరువురునేతలు వెల్లడించారు. అణుప్రాజెక్టుకోసం ఆంధ్రప్రదేశ్‌లోని టెక్నో కమర్షియల్ ఆఫర్ వృద్ధిచేసేందుకు అమెరికాకు చెందిన వెస్టింగ్‌హౌస్ ఎలక్ట్రిక్‌కంపెనీకి ఛాన్స్‌సులభంచేసేందుకు ఇరుదేశాలు ఆమోదం తెలిపాయి. ఈ విషయంలో భారత అణుశక్తి విభాగం, అమెరికా ఇంధన విభాగం మధ్య సంప్రదింపులను ఇరుదేశాలనేతలు అహాభినందించారు. రానున్న కాలంలో దేశీయ వినియోగం, ఎగుమతికోసం సహకార పద్దతిలో చిన్న తరహా అణురియాక్టర్ టెక్నాలజీ వృద్ధి అంశాన్ని కూడా గుర్తించినట్లు మోడీ బైడెన్ తమ సంయుక్తప్రకటనలో వివరించారు. ఈ నేపథ్యంలోనే అణుసరఫరాదారుల సమూహంలో భారత్‌కు తన మద్దతు ప్రకటించింది. అణుఇంధనాన్ని సరఫరాచేసే దేశాల సమూహాన్ని ఎన్నెస్‌జీగా పేర్కొంటారు. అణుసంబంధిత ఎగుమతులకోసం మార్గదర్శకాలు నిర్దేశిస్తుంది. అణ్వాయుధాల వ్యాప్తిని నిరోధించేందుకు దోహదంచేస్తుంది. 1974లో దీనిని ఏర్పాటుచేసారు. ఎన్ఎస్‌జి మార్గదర్శకాలు వివిధ అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉంటాయి. ప్రస్తుతం ఎన్ఎస్‌జీలో అమెరికా, చైనా, రష్యా, ఉక్రె



యిన్,మెక్సికో, అర్జంటీనా,సైప్రస్, ఐర్లాండ్‌న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇటలీ, నార్వే తదితర 48 దేశాలు సభ్యత్వంతో ఉన్నాయి. గతంలో బరాక్ ఒబామా హయాంలో ఒకసారి భారత్‌చేసిన ప్రయత్నాలకు చైనా అడ్డుపడింది. మరోవైపు భారత్ సభ్యత్వాన్ని న్యూజిలాండ్, ఐర్లాండ్, ఆస్ట్రియా దేశాలుకూడా వ్యతిరేకిస్తున్నాయి.

## ఈ స్థాయికి వచ్చానంటే చిన్న తనంలో వారు నేర్పిన పాఠాలవల్లే: కమలా హారిస్



**వాషింగ్టన్, జూన్ 24:** భారత ప్రధాని నరేంద్ర మోడీ గౌరవార్థం అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్, విదేశాంగ కార్యదర్శి ఆంటోని బ్లింకెన్ శుక్రవారం విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కమలా హారిస్ భారతదేశం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అమెరికాలో భారత అమెరికన్లు చూపిస్తున్న ప్రభావాన్ని కొనియాడారు. 'నా చిన్నతనంలో నన్ను, సోదరిని మా అమ్మ యుఎస్ నుంచి భారత్‌కు తీసుకెళ్లేది. మద్రాస్‌లో మా అమ్మమ్మ, తాతయ్యలను చూడడానికి మేము వెళ్లేవాళ్లం. నా జీవితంలో నాకెంతో ఇష్టమైన వ్యక్తి మా అమ్మమ్మ. మేమిద్దరం మంచి స్నేహితులుగా ఉండేవాళ్లం. నాకు ఊహ తెలిసినప్పుడు మా తాతయ్య సివిల్ సర్వెంట్‌గా తన వృత్తి నుంచి రిటైర్ అయ్యారు. ఆయన ప్రతిరోజు ఉదయం తన స్నేహితులతో బీచ్‌లో నడిచేవారు. దేశంలో ఉన్న ఆనాటి సమస్యలపై చర్చించేవారు. నేను ఆయన చేయి పట్టుకుని నడుస్తూ వారి మాటలు ఆసక్తిగా వినేదాన్ని. ఒకరి విశ్వాసం, కులంతో సంబంధం లేకుండా అవినీతికి వ్యతిరేకంగా పోరాడడం, సమానత్వం కోసం పాటుపడడం గురించి వారు మాట్లాడడం నాకింకా గుర్తుంది. ఆ సంభాషణలు నా ఆలోచనలను ప్రభావితం చేశారు. ఈ రోజు నేను ఈ స్థానంలో ఉండడానికి ప్రధాన కారణం మా తాత పి.వి.గోపాలన్, ఆయన కుమార్తె మా అమ్మ శ్యామల నుంచి నేర్చుకున్న పాఠాలే. మా తాత నాకు పాఠాలు బోధించడమే కాదు, ప్రజాస్వామ్యం అర్థం తెలిపి దానికి కట్టుబడి ఉండడం నేర్పారు. చిన్న వయసులో నేను నేర్చుకున్న పాఠాలే నన్ను ప్రజాసేవ వైపు నడిపించాయి. ఈ రోజు మీ ముందు అమెరికా ఉపాధ్యక్షురాలిగా నిలబడేలా చేశాయి అని ఆమె తెలిపారు. మన దేశంలో భారత అమెరికన్లు అసాధారణమైన ప్రభావాన్ని కనబరుస్తున్నారు. ఉదాహరణకు భారతీయ వారసత్వం కలిగిన యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ సభ్యుల చారిత్రక సంఖ్యను తీసుకోండి. భారత అమెరికన్ల ప్రభావం, అమెరికన్ కంపెనీల నుంచి పౌరుగు వ్యాపారాల వరకు, హాలీవుడ్ స్టూడియోస్ నుంచి దేశవ్యాప్తంగా యూనివర్సిటీ రీసెర్చ్ ల్యాబ్‌ల వరకూ వ్యాపించింది. అమెరికా ఉపాధ్యక్షురాలిగా నేను ప్రపంచమంతటా తిరిగాను. భారతదేశ చరిత్ర, బోధనలు నన్ను మాత్రమే కాదు, మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. తత్వశాస్త్రం, వేదాంతశాస్త్రం, ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత ద్వారా భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రేరేపించింది అని కొనియాడారు.

## బీహార్‌లో పిల్లర్ కుంగిపోయి కూలిన మరో వంతెన



**పాట్నా,జూన్ 24:** బీహార్‌లోని ఖగారియా జిల్లాలో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయిన దృశ్యం జరిగి మూడు వారాలు కాకముందే మరో బ్రిడ్జి కూలిపోయింది. కృష్ణగంజ్ జిల్లాలో నిర్మించిన ఈబ్రిడ్జి కూలిపోయిందని అధికారులు తెలిపారు. పాట్నాకు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణగంజ్‌జిల్లాలో మేచి నదిపై నిర్మాణంలో ఉన్న ఈ బ్రిడ్జికి చెందిన ఒక పిల్లర్ కృంగిపోవడంతో వంతెన ఒరిగిపో యిందని హైవే అథారిటీ డైరెక్టర్ అరవింద్‌కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జినిర్మాణం ఇప్పటికీ కొనసాగుతోంది. కృష్ణగంజ్ జిల్లాను కటిహార్‌తో ఈ వంతెన కలుపుతుందని హైవే అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఏఒక్కరికీ గాయాలు కూడా కాలేదని కూలిపోవడానికి కల కారణంపై ఐదుగురు నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటుచేసి విచారణకు ఆదేశించినట్లు హైవే డైరెక్టర్ తెలిపారు. వంతెన పైలింగ్‌ప్రక్రియలో నెలకొన్న లోపం వల్లనే ఇలా పిల్లర్ కూలిందని చెపుతున్నారు. అయితే ఈ బ్రిడ్జి కేంద్ర ప్రాజెక్టు అని చర్యలు తీసుకోవడం అనేది హైవే అధారిటీపైనే ఉంటుందని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. డిప్యూటి ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఈ మంత్రిత్వశాఖను నిర్వహిస్తున్నారు. ఈ వంతెనను భారత్‌మాలాప్రాజెక్టు పరిధిలో నిర్మిస్తున్నారు. బీహార్‌ప్రభుత్వం నిధులు లేవని, ఎన్‌హెచ్ఎఐ బాధ్యత వహించాల్సి ఉంటుందని తేజస్వి చెప్పారు. బీహార్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఈ సంఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. అన్ని వంతెనలపైనా నిర్మాణప్రక్రియపరంగా ఆడిట్ నిర్వహించాలని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవాటిని కూడా ఆడిట్ చేయాలని కోరింది.


## మణిపూర్‌లో మంత్రి ప్రైవేటు గోదాము దగ్ధం

### మంత్రి నివాసంవైపు వెళుతున్న దుండగులను అడ్డగించిన దళాలు



**ఇంఫాల్,జూన్ 24:** మణిపూర్‌లో కొనసాగుతున్న జాతుల వైరం రానురాను తీవ్రస్థాయికి చేరుతోంది. మణిపూర్ మంత్రి ఎల్ సుసీంద్రోకు చెందిన ప్రైవేటు గోదామును ఆందోళన కారులు దగ్ధంచేసారు. అంతే కాకుండా మరో మంత్రి ఆహారభద్రత, వినియోగదారుల వ్యవహారాలశాఖమంత్రి నివాసాన్ని దగ్ధం చేసేందుకు విఫలయత్నం చేసారు. అయితే సకాలంలో భద్రతా బలగాలు రంగంలోకి దిగడంతో ఈ చర్యకు అడ్డుకట్ట వేయగలిగారు. అసోం రైఫిల్స్ దళాలు అనేకపర్యాయాలు టియర్‌గ్యాస్ ప్రయోగించారు. ఖురాయిలో మంత్రికి చెందిన నివాసాన్ని దగ్ధంచేయకుండా బలగాలు అనేకపర్యాయాలు కాల్పులుజరిపాయి. అయితే ఈసంఘటనల్లో ఎలాంటిప్రాణహాని జరగలేదు. అంతకుముందు రాష్ట్ర మహిళా మంత్రి నెంచా కిప్‌జెన్‌కు లాంఫెల్ ప్రాంతంలో ఉన్న అధికార నివాసానికి ఆందోలన కారులు నిప్పుపెట్టారు. ఈ సంఘటన ఈనెల 14వ తేదీజరిగిందని, కేంద్ర మంత్రి ఆర్‌కె రంజన్‌సింగ్ నివాసాన్ని కూడా ఆ తర్వాతరోజునే మిలిటెంట్లు దగ్ధంచేసారు. ఇప్పటివరకూ ఈఘర్షణల్లో వందమందికిపైగా ప్రాణాలు కోల్పోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. మైతీ, కుకీ తెగలమధ్య నడుస్తున్న ఎస్టీ వివాదమే ఈ కల్లోలానికి కారణంగా మారింది. గతనెల 3వ తేదీ నుంచి ఈ అల్లర్లు నిరాఘాటంగా కొనసాగుతూనే ఉన్నాయి. మైతీకులస్తుల ఎస్‌టి డిమాండ్‌కు వ్యతిరేకంగా గిరిజన జిల్లాల్లో గిరిజన సానుభూతి మార్చ్ నిర్వహించారు. మణిపూర్‌జనాభాలో 53శాతానికిపైగా మైతీ తెగ ప్రజలే ఉన్నారు. వీరంతా ఎక్కువశాతం ఇంఫాల్ లోయలోనే ఉంటున్నారు. గిరిజనుల పరంగా నాగాలు, కుకీలు మరో 40శాతం జనాభా కొండప్రాంత జిల్లాల్లో నివస్తున్నారు. మైతీలకు ఎస్టీహోదా కల్పిస్తే తమకు నష్టం వాటిల్లుతుందని ఎంతమాత్రం వీలుకాదని నిరసన తెలుపుతున్న ఈ కుకీ మిలిటెంట్లే దాడులకు తెగబడుతున్నట్లు మణిపూర్‌ప్రభుత్వం సైతం ఆరోపిస్తోంది. ఇప్పటివరకూ 40 మందికిపైగా మిలిటెంట్లను హతమార్చినట్లు కూడా వెల్లడించింది.

## మణిపూర్‌లో తాజా పరిస్థితులపై చర్చకు అఖిలపక్ష సమావేశం



**న్యూఢిల్లీ, జూన్ 24:** జాతుల హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో తాజా పరిస్థితులపై చర్చించడానికి శనివారం ఇక్కడ కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. గత నెల 3న ఆ రాష్ట్రంలో జాతి హింస చెలరేగినప్పటి నుంచి దాదాపు 120 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, మూడువేల మందికిపైగా గాయపడ్డారు. ఈ సమావేశంలో బిజెపితోపాటు కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, వామపక్ష పార్టీలు తదితర పార్టీలకు చెందిన నేతలు భాగస్వాములయ్యారు. గత నెల మూడో తేదీన కొండ ప్రాంతాల జిల్లాలకు చెందిన కుకీలు నిర్వహించిన గిరిజన సంఘీభావ మార్చ్ సందర్భంగా మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. మైటీ జాతుల వారు తమకు ఎస్టీ హోదా కల్పించాలంటూ చేస్తున్న డిమాండ్‌ను వ్యతిరేకిస్తూ కుకీ జాతి వారు నిర్వ హించిన గిరిజన సంఘీభావ యాత్ర సందర్భంగా ఈ ఘర్షణలు జరిగాయి. ఇక అప్పటి నుంచి హింస, అల్లర్లు చెలరేగుతునే ఉన్నాయి. ఈ కల్లోలిత రాష్ట్రంలో గత నెలలో కేంద్ర హోమ్‌మంత్రి అమి త్‌షా నాలుగు రోజులు పర్యటించారు. కాగా శాంతి పునరుద్ధరించడానికి అన్నివర్గాల ప్రజలతో మమేక మయ్యారు. ఇదిలా ఉండగా ఈశాన్య రాష్ట్రంలో గత 50 రోజులుగా హింస కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దాన్ని అదుపు చేయలేకపోయిందని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి.

## దేశంలో కరోనా తాజా కేసులు -55, మృతి ఇద్దరు

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 55 కసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,872కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,316 మంది కోలుకోగా 1653 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,903కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారి నపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మంణాల రేటు 1.18శాతంగాఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,69,736కి చేరగా,80,21,081మంది వరకు కోలుకున్నారు. 1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,06,933కి చేరింది.అందులో 68,33,909మంది కోలుకున్నారు.71,940మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,597కి చేరింది. అందులో 40,48,217 మంది కోలుకున్నారు. 40,357 మంది మరణించారు.

## కర్ణాటక బిజెపి అధ్యక్షుడి రాజీనామాపై పుకార్లు

### తన రాజీనామా అంశం హైకమాండ్‌చూస్తుందని నళినీకుమార్ కతీల్ వెల్లడి



**బెంగళూరు, జూన్ 24:** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బిజెపి ఎంపి నళినీకుమార్ కతీల్ రాజీనామా చేస్తున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘోర ఓటమికి నైతిక బాద్యత వహిస్తూ రాజీనామాచేసారని బిజెపినేతలే వ్యాఖ్యలుచేసారు. అయితే బళ్లారిలో మీడియాతో మాట్లాడిన నలిన్ కతీల్ కర్ణాటక ఎన్నికల్లో బిజెపి ఓటమికి నైతిక బాద్యత వహిస్తున్నట్లు తెలిపారు. ఇపుడు పార్టీలో తన హోదా పదవిపై మా జాతీయస్థాయి టీమ్ ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అసెంబీన లెన్నికల్లో 66 స్థానాలు గెలిచి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. అయితే శాసనభ విపక్ష నేతను ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఇపుడు నళినీ కుమార్ రాజీనామాచేస్తే ఆయన స్థానం ఎవరితో భర్తీచేస్తారన్నది తేలాల్సి ఉంది. దక్షిణ కన్నడ నియోజకవర్గం నుంచి ఎంపిగా ఎన్నికైన నళిన్ కతీల్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా 2019లో నియ మితులయ్యారు. మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యెడి యూరప్ప స్థానంలో ఆయన్ను బిజెపి హైకమాండ్ నియమించింది. అయితే తన రాజీనామా వార్త కేవ లం ప్రచారం మాత్రమేనని, తాను తన రాష్ట్ర అధ్య క్షపదవికి రాజీనామా చేయలేదని శనివారం స్పష్టం చేసారు. తన అధ్యక్షపదవిపై నిర్ణయం అనేది హైక మాండ్ నిర్ణయిస్తుందని ఆయన మీడియా ప్రతిని ధులకు స్పష్టం చేసారు. రాజీనామా వార్తలు కేవలం కల్పితమేనని ఆయన అన్నారు.

## గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా అరెస్ట్

### పట్టుబడిన వారిలో తమిళనాడుకు చెందిన మైనర్ బాలిక : జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక



ఇచ్ఛాపురం, జూన్ 24, ప్రభాతవార్త

గత కొద్ది రోజులుగా ఆంధ్రా ఒడిశా సరిహద్దు పురుషోత్తపురం సమీపంలో గంజాయి అక్రమ రవాణా పెద్దఎత్తున సాగుతున్న సంగతి తెల్సిందే. గంజాయి అక్రమ రవాణా కేసులో తమిళనాడుకు చెందిన ఆరుగురు వ్యక్తులతో పాటు పురుషోత్తపురంనకు చెందిన ముగ్గురిని పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణ పోలీసులు టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఒడిశా నుంచి తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్న 23 ప్యాకెట్లలో 46 కిలోల గంజాయిని స్వాధీనపర్చుకున్నట్లు చెప్పారు. వీరిలో ఆరుగురు తమిళనాడుకు చెందిన వారు కాగా ముగ్గురు పురుషోత్తపురం గ్రామానికి చెందిన వారు. తమిళనాడుకు చెందిన వారిలో మైనర్ బాలిక కూడా ఉండడంతో జువైనాల్ కోర్టుకు తరలించినట్లు చెప్పారు. తమిళనాడుకు చెందిన తంజావూరు జిల్లా నందకుమార్ పొడుకొట్టై జిల్లాకుచెందిన అరుల్ విన్నరథన్, మాణి క్యం, విశ్వ రూబన్ విశ్వనాధన్, తిరువల్లూరు జిల్లాకు చెందిన అయ్యప్ప మురుగన్, రామన్‌లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. పురుషోత్తపురంనకుచెందిన బర్రి పాపమ్మ, దంత పూర్ణ, దనపాన మోహనరావులను కూడా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరిలో దనపాన మోహనరావు రౌడీ షీటర్‌గా, తంజావూరుకు శ్రవణన్, మీనస్‌లు పరారీలో ఉండడంతో వీరిని అరెస్ట్ చేయాల్సి ఉందని అన్నారు. వీరి వద్ద నుంచి గంజాయితో పాటు తొమ్మిది మొబైల్ ఫోన్లు, స్కూటీని సీజ్ చేసినట్లు చెప్పారు. వీరంతా ఒడిశా గజపతి జిల్లా మోహన బ్లాక్, గంజాం జిల్లా దిగపూండి గ్రామాల నుంచి గంజాయిని తీసుకువచ్చి రవాణా చేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజుల క్రితం పురుషోత్తపురం వద్ద 113 కిలోల గంజాయి, కిలో నల్లమందు సీజ్‌చేసిన విషయం చెప్పారు. ఈ నేపథ్యంలో పురుషోత్తపురంతో పాటు పర్లాఖిమిడి, పాతపట్నం వద్ద నిఘా పెంచుతున్నట్లు చెప్పారు. ఎపిఎస్‌పి ప్లాటూన్ బలగాలను కూడా మోహరించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే గంజాయి, ఇతర మత్తు పదార్థాల విషయమై ప్రజలను చైతన్యం పరిచేందుకు విద్యాసంస్థలు, కళాశాలలు, యూనివర్శిటీల వద్ద కౌంసిలింగ్‌లను ఏర్పాటు చేశామని, ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉన్నా గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడిన 14500 నెంబరుకు సంప్రదించాలని కోరారు. ప్రైవేటుబస్సులు,కొరియర్లలో తరలించే అవకాశం ఉన్నందున 66 మందికి నోటీసులు అందజేసినట్లు చెప్పారు. లాడ్జీలకు కూడా నోటీసులిచ్చామని, అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని చెప్పారు. పాత గంజాయి నేరస్తులు, రౌడీ షీటర్లపై కూడా నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. పదేపదే ఇటువంటి కేసుల్లో పట్టుబడితే పీడీ చట్టం ప్రయోగిస్తామని అవసమైతే జిల్లా బహిష్కరణ చేస్తామని చెప్పారు. ఇప్పటికే గంజాం జిల్లా అధికారులతో జూమ్ సమావేశం ఏర్పాటు చేసి పరస్పర సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు. 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న 35 సరిహద్దు గ్రామాల్లో సారా రవాణాపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఎస్ఇబి సహకారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాగృతి బృందాలు, సచివాలయం మహిళా పోలీసులతో కూడా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. గతంలో నాటుసారా తయారు చేసే 150 గ్రామాలు రెడ్‌జోన్‌లో ఉండేవని, నవోదయం ద్వారా ఆ గ్రామాలన్నీ గ్రీన్‌జోన్‌కి మార్చినట్లు చెప్పారు. దాడుల్లో పాల్గొన్న సిఐ ఆర్.ఈశ్వర్ ప్రసాద్, టౌన్ ఎస్సై గోవిందరావులను, ఇతర పోలీస్ సిబ్బందిని అభినందించారు. కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జగనన్న సురక్షపై అవగాహన కల్పించండి



ఇచ్ఛాపురం, జూన్ 24, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య కోరారు. ఈ మేరకు 16, 17 లాలాపేట సచివాలయం పరిధిలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో 17వ వార్డు ప్రతినిధి టెంక లోకేష్, ఎంఎల్ఓ సందీప్, గృహసారథులు పాల్గొన్నారు.

## బెల్లుపడ బహుదా రక్షణ గోడ నిర్మించండి



ఇచ్ఛాపురం, జూన్ 24, ప్రభాతవార్త

తిత్లీ తుఫాన్‌కు దెబ్బతిన్న బెల్లుపడ రక్షణ గోడ నిర్మించాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు జిల్లాకలెక్టర్ శ్రీకేష్‌బి లాఠకర్‌కు జెడ్పీ సమావేశంలో వినతిపత్రం అందజేశారు. సుమారు వెయ్యి ఎకరాల పంట భూములను రక్షించేందుకు 45లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. అలాగే గ్రోయిన్ నిర్మాణానికి 9.50లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. తులసిగాం కల్వర్టు నిర్మాణం కోసం 8.5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు.

## 13మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు పంపిణీ



ఇచ్ఛాపురం, జూన్ 24, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 14, 15 వార్డుల్లో 13 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి పంపిణీ చేశారు. నవరత్నాలు పథకంలో భాగంగా 90 రోజుల్లో ఇళ్ల పట్టాలను రత్నాల లేఅవుట్‌లో కొళిగాం రోడ్డు వద్ద స్థలాలుకేటాయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నీలాపు లక్ష్మి కౌన్సిలర్ ప్రతినిధులు పిలక విజయభాస్కర్‌రెడ్డి, నీలాపు ఢిల్లీ, వైస్సార్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాంజీ, సచివాలయం టౌన్‌ప్లానింగ్ లలిత్ పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి రివార్డులు

ఇచ్ఛాపురం, జూన్ 24, ప్రభాతవార్త

గంజాయి కేసులో కృషి చేసిన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక, సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్, టౌన్ ఎస్సై కె.గోవిందరావు, హెచ్‌సి ఎం.అప్పారావు, క్రైమ్ కానిస్టేబుళ్లు బుడుమూరు బాలరాజు, ఢిల్లీరావు, కృష్ణమూర్తి, సంపతిరావు శ్రీనివాసరావు, జగ్గారావు, సతీష్‌లకు రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వరరావు రెడ్డి కూడా పాల్గొన్నారు.

## కౌలురైతులకు అవగాహన కల్పించండి



నరసన్నపేట, జూన్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌలు రైతులకు గుర్తింపు కార్డులపై అవగాహన కల్పించాలని పోతయ్యవలస పంచాయతీ సర్పంచ్ కనపల శేఖరరావు కోరారు. శనివారం నరసన్నపేట మండలం పోతయ్యవలస సచివాలయ కేంద్రంలో కౌలు రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఆర్వో దామోదర్ మాట్లాడుతూ కౌలు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. కౌలు రైతు గుర్తింపు కార్డు పొందిన రైతులు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారం చెల్లించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి కౌలు రైతు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

## మండల న్యాయసేవా సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు



కొత్తూరు, జూన్ 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, అమరావతి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శ్రీకాకుళం వారి ఆదేశాలు మేరకు జూనియర్ సివిల్ జడ్జి ఇన్‌ఛార్జ్, ఛైర్మన్, ఎస్.మణి మండల న్యాయసేవా సంఘం, కొత్తూరు వారి ఆదేశాల మేరకు అంతర్జాతీయ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం మండల న్యాయసేవా సంఘం కొత్తూరు నేతృత్వంలో న్యాయవిజ్ఞాన సదస్సును భామినిమండలం చిన్నదిమిలి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.అప్పారావు మాట్లాడుతూ బాల కార్మికుల నిరోధక చట్టం, నిర్బంధ గురించి ఆయన పలువురికి వివరించారు. బత్తిలి ఎస్సై పి.అమ్మునరావు మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి అవగాహన కల్పిస్తూ ఆరు సంవత్సరాలు, 12 సంవత్సరాలు, 18 సంవత్సరాల్లోపు పిల్లలపై జరిగే సెక్సువల్ నేరాలు, చిన్నపిల్లలను బాలకార్మికులుగా ఇటుకల తయారీ, మిల్లులు, హోటళ్లు, లాడ్జీలలో ఉపయోగించుకుంటున్న తదితర అంశాలపై వివరణ ఇచ్చారు. ఇటువంటి విషయమై మాకు గాని, కోర్టుకు గాని, మహిళా పోలీసులకు గాని తెలియజేస్తే వారికుటుంబానికి జీవనోపాధి జరిగేటట్లు మేము ఏర్పాటు చేస్తామని తెలుపుతూ అలా చేయని యెడల ఎవరైనా బాలకార్మికులుగా నియమించుకుంటే వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేస్తామని తెలిపారు. వీటితో పాటు బాల్య వివాహాల చట్టం, ఇతర చట్టాల కోసం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాదరాజు, ధర్మారావు, కృష్ణారావు, ప్రసాద్, న్యాయమిత్ర గ్రామ సర్పంచ్ లోతుగెడ్డ రవికుమార్, మహిళా పోలీసులు బత్తిలి, వడ్డంగి బురుజోల, కాట్రగడ, బాలేరు 1, 2, బొడ్డుగూడ, ఘనసర, లివిరి, భామిని, కోసలి గ్రామాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

## స్త్రీశక్తి భవనంకు నిధులు మంజూరు చేయాలి



కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త

కంచిలి మండల కార్యాలయాల వద్ద అసంపూర్తిగా నిలిచి పోయిన స్త్రీశక్తి భవనంకు నిధులు మంజూరు చేయాలని కంచిలి ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి కోరారు. శనివారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా ఛైర్ పర్సన్ పిరియా విజయ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కంచిలి మండల సమస్యల కోసం అధికారులను కోరారు. రాజీవ్ విద్యామిషన్, ఎస్ఎస్ఏ నిధులతో పాఠశాలల మరమ్మతు బిల్లులు చాలా రోజులుగా నిలిచి పోయినవని మంజూరు చేయాలని జాడుపూడి కేజీబీవి స్కూల్ ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బంది వచ్చు, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని తాను స్వయంగా ఆ పాఠశాల ను మూడు సార్లు పరిశీలించగా కొంత మంది ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేకదృష్టి సారించి ఆ పాఠశాలపై దర్యాప్తు జరపాలని, మండలంలో పది కమ్యూనిటీ భవనాలకు 2020-21 ఉపాధిహామీ నిధులు పది లక్షల మంజూరైనప్పటికి కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని దీని పై నిధులు మంజూరు కాలేదని పూర్తిచేసేందుకు నిధులు మంజూరు చేయాలని, గతంలో ఇసుక స్టాక్ పాయింట్ మంజూరు చేశారని, కాని ఆదరణలోకి తేలేపోవడంతో ఈ ప్రాంత వాసులు ఇసుక కోసం ఇబ్బంది పడుతున్నారని వెంటనే 100 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉండేలా మంజూరు చేయాలని ఇసుక నిల్వ కోసం స్థల పరిశీలన చేయాలని మకరాంపురం, జలంత్రకోటకు ఆర్టీసీ కొత్తరూట్లులో బస్సులు తిరిగేలా చేయాలని, డీజీపురం ఉన్నత పాఠశాల ప్రహరీగోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.

## కొత్తూరులో ఉరి వేసుకుని వివాహితుడు బలవన్మరణం

కొత్తూరు, జూన్ 24, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరు రెల్లివీధికి చెందిన శ్రీరాం రాము (32) అనే వివాహితుడు శనివారం బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం మృతుడు శ్రీరాం రాముకు భార్య, కుమార్తె ఉన్నారు. కుమార్తె రజస్వల ఫంక్షన్ కోసం ఇరువురూ చర్చించి ఎలా చేయాలో ఆలోచించి మృతుడు రుణం కోసం తనకు తెలిసిన కొంత మంది వ్యక్తుల వద్ద అప్పు పొందేందుకు ప్రయత్నం జరిగినప్పటికి రుణం సర్దుబాటు కాకపోవడంతో కుమార్తె రజస్వల ఫంక్షన్ చేయలేనేమో అని తీవ్ర మనస్తాపానికి గురై కంగారు పడి జీవితంపై కలత చెంది ఎవరూ లేని సమయం చూసుకుని తన ఇంటిలోని దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని భార్య శ్రీరాం నవీనా కొత్తూరు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు కొత్తూరు ఎస్సై మురపాక గోవింద స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలిపారు. మృతుని భార్య నవీనా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై గోవింద తన సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శవపంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఎస్సై మురపాక గోవింద వెంట కానిస్టేబుల్ ప్రసన్నకుమార్ ఉన్నారు.

## కల్వర్టుకు చీరలే రక్షణ గోడలు ... పట్టించుకోని ఆర్ అండ్ బి జేఈ

ఆముదాలవలస, జూన్ 24, ప్రభాతవార్త

పురుషోత్తపురం గ్రామం సమీపంలో అవధానుల చెరువు వద్ద ఇటీవల జరిగిన ప్రైవేటు స్కూల్ బస్సు ప్రమాదంలో పెద్ద ప్రమాదమే తప్పింది. ఈ ప్రమాదానికి గల ప్రధాన కారణం మలుపు వద్ద ఉన్న శిధిలమైన రక్షణ గోడలు అని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. పురుషోత్తపురం నుంచి రొట్టవలస గ్రామం వరకు ఉన్న 5 కిలోమీటర్ల ఆర అండ్‌బి రోడ్డను ఇటీవలే కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించారు. ఈ రహదారి నిర్మాణం జరిగిన సమయంలో సంబంధిత జేఈ అందుబాటులో లేకపోవడం వలన ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టారు. రహదారి మధ్యలో నిర్మించాల్సిన కల్వర్టును అలాగే వదిలేసి నిర్మాణాలను పూర్తి చేసి బిల్లులు చేసుకున్నారు. నాలుగు మండలాలకు ఆర్‌అండ్‌బి శాఖకు ఒక్క జేఈ మాత్రమే ఉన్నందున ఇలాంటి లోపాలు బయట పడుతున్నాయి. కల్వర్టు నిర్మించాలని పురుషోత్తపురం గ్రామస్తులు తెలియజేసినా కనీసం పట్టించుకోకుండా వర్క్ ఇన్‌స్పెక్టర్‌తో పనులు నాణ్యత లేకుండా చేపట్టారు. దీనివలన మందలమ్మతల్లి ఆలయం వద్ద పెను ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మలుపు వద్ద కల్వర్టు కూలిపోయి నేటికి పది రోజులు గడిచినా ఆర్‌అండ్‌బి అధికారులు ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రక్షణ గోడ లేకపోవడంతో రాత్రివేళ ప్రయాణించే సమయంలో ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. స్కూల్ బస్సు ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోయినా కల్వర్టు నిర్మాణం లేకపోవడం వలన భవిష్యత్తులో పెను ప్రమాదం తప్పదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మలుపు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డు, స్పీడు బ్రేకర్లు లేకపోవడంతో గ్రామానికి చెందిన యువత ముందుకు వచ్చి కల్వర్టు ప్రదేశం వద్ద రక్షణ కోసం చీరలు పరదాలుగా కట్టారు. మలుపు వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేశారు. అధికారులు చేయాల్సిన పనిని గ్రామస్తులే చేసుకున్నారు. రక్షణ గోడలు తక్షణమే నిర్మించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకుంటే ఆర్‌అండ్‌బి నిర్లక్ష్యంపై కేసులు వేస్తామని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి కల్వర్టుకు రక్షణగోడలు నిర్మించి ప్రమాదాలు నివారించాలని కోరుతున్నారు.

## ఉపాధిహామీ వేతనాలు సక్రమంగా అందించాలి

ఆముదాలవలస, జూన్ 24, ప్రభాతవార్త

ఉపాధిహామీ పథక సిబ్బంది మస్టర్లు సరిగ్గా చేయకపోవడంతో పాటు వ్యత్యాసాలు చూపడం, గత నాలుగు వారాలుగా కూలీలకు చెల్లింపులు జరపలేదని, దీనివల్ల కూలీలు నష్టపోతున్నామని పొం దూరు మండలం బాణం, బురిడి కంచరాం వేతనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా కూలీలకు పని రోజులు కల్పించాలని ఎపిఓ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. మస్టర్లు సక్రమంగా వేసి వినతిపత్రం అందిచారు. మస్టర్లు సక్రమంగా వేసి వేతనదారులకు సకాలంలో వేత నం ఇవ్వాలని మండల జనసేన పార్టీ నాయకులు బాణం సురేష్, కొంచాడ చిన్నంనాయుడు, బాబూరావు, శివ తదితరులు సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## జగనన్న సురక్షపై సమావేశం



నందిగాం, జూన్ 24, ప్రభాతవార్త

నందిగాం మండలం దేవుపురం సచివాలయం పరిధిలో దేవుపురం పంచాయతీ వలంటీర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బందితో కలిసి సర్పంచ్ ఎర్ర చక్రవర్తి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు.

## కేంద్ర, రాష్ట్ర విధానాల వల్లే ప్రజలపై భారం

నందిగాం, జూన్ 24, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్లే ప్రజలపై అదనపు భారం పడుతుందని సీపీఎం జిల్లా నాయకుడు నంబూరు షన్ముఖరావు అన్నారు. శుక్రవారం టెక్కలి, నందిగాంలలో విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపు వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని ప్రతిఘటించాలని అన్నారు. విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ఈనెల 30న నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సర్దుబాటు చార్జీల విధానం రద్దుచేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, సిపిఐ నాయకులు ఈశ్వరరావు, యుగంధర్, ప్రగతిశీల కార్మిక సంఘ నాయకుడు కోళ్ల పాపారావు, కెవిన్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బెలమర ప్రభాకరరావు, పి.సాంబమూర్తి, ఎం.దాలయ్య, దమయంతి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

నందిగాం, జూన్ 24, ప్రభాతవార్త

రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని డివిజనల్ పంచాయతీ అధికారి ఐవి రమణ అన్నారు. శుక్రవారం నందిగాం గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. కార్యక్రమాల అమలుపై ఆరా తీశారు. సచివాలయ సేవలను విస్తృత పరచాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండి ఇంటింటికి అవసరమైన ధ్రువపత్రాల జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. చెత్తసేకరణ కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్టు తయారీని పరిశీలించారు.



## మానవసేవే మాధవ సేవ

సోంపేట, జూన్ 24, ప్రభాతవార్త

విధి వంచితులైన మానసిక రోగులను గుర్తించి, వారికి సంపూర్ణ మానసిక పరిపక్వం కల్పించడమే మనోబంధు సంస్థ ఉద్దేశమని ఆ సంస్థ జిల్లా కన్వీనర్ బీన ఢిల్లీరావు అన్నారు. శనివారం విశాఖపట్నం మానసిక చికిత్స ఆసుపత్రి నుంచి 8 మంది మానసిక రోగులను సంపూర్ణ మతిస్థిమితం గల వారిగా తీర్చిదిద్ది వారి కుటుంబాలకు అప్పగించినట్లు తెలిపారు. వీరిలో దుర్గమ్మ (40) పాలకొల్లు, లక్ష్మి(50) విజయనగరం, శ్రీదేవి (45) గుంటూరు, లక్ష్మి (38) అనకాపల్లి, చంటి (40) అనకాపల్లి, నీలకంఠ (38) మండపల్లి, మల్లిబాబు (30) భోగాపురం, ప్రసాద్ (45) అడ్డుబంగి ఉన్నట్లు ఢిల్లీరావు తెలిపారు. పైన పేర్కొనబడిన మహిళలకు సోంపేట సీతయ్య ఫౌండేషన్‌లో ఆశ్రయం కల్పించారు. పురుషులను వారి వారి కుటుంబాలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి చెందిన షెల్టర్ మేనేజర్ మురళి, మనోబంధు సూపర్‌వైజర్ పాల సురేష్ (భీమవరం) పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సర్వే కార్యక్రమం



మెళియాపుట్టు, జూన్ 24, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సర్వేలో జిఎస్‌డబ్ల్యుఎస్ జిల్లా నోడల్ అధికారి పి.వాసుదేవరావు, టెక్కలి డిఎల్‌డిఓ ఎల్.అలివేలు మంగమ్మ పట్టుపురం, శేఖరాపురం, దబ్బగూడ గ్రామాల్లో హాజరయ్యారు. సర్వే కొరకు అవగాహన కల్పించారు. షెడ్యూల్ తేదీ ముందు రోజుకి సర్వే చేయమని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ



పాతపట్నం, జూన్ 24, ప్రభాతవార్త


పాతపట్నం సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్‌లో వాతావరణ మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్కూల్ విద్యార్థులతో ప్రిన్సిపాల్ ప్రిన్స్‌పాల్, సిస్టర్ రోవేన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు పర్యావరణంపై నినాదాలు చేస్తూ కాలుష్యాన్ని నిర్మూలించండి. పర్యావరణాన్ని కాపాడండి. పచ్చని చెట్టు కాలుష్య నివారణకు మెట్టు, ప్లాస్టిక్ వస్తువులను నిషేదించండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ వాతావరణ మార్పుల వల్ల సంభవించే కాలుష్య నివారణ కు తీసుకోవల్సిన చర్యలు గూర్చి వివరించారు. ఈ ర్యాలీ 100 మంది విద్యార్థులతో పాటు పిటి మాస్టారు ఎమ్మెస్సార్ ఎన్.వి.ఆర్.శర్మ, వి.వి.ఎన్.మూర్తి, శివప్రసాద్ పట్నాయక్, తెలుగు ఉపాధ్యాయులు పి.శ్రీని వాసరావు, 150 మంది విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో పాతపట్నం ఎఎస్ఐ బి.సింహాచలం మరియు కానిస్టేబుల్ కె.కాంతారావు పాల్గొన్నారు.

## 11 రకాల సేవలకు సర్వీసు రుసుం ఉచితం



కోటబొమ్మాళి, జూన్ 24, ప్రభాతవార్త

జగనన్నసురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు 11 రకాల సేవలకు సర్వీసు రుసుం లేకుండా ఉచితంగా అందివ్వనున్నట్లు వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో వలంటీర్లు, గృహసారథులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నిర్వహణ నాలుగు వారాల పాటు ఉంటుందని అలాగే క్యాంపులలో అన్ని రకాల వినతులు పరిష్కారానికి తీసుకునేలా ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయన్నారు. ఈ అవగాహన సదస్సులు ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్, జెఎసి కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, చిట్టివలస సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తి, తదితరులు ఉన్నారు.



# శ్రీకాకుళం వార్త

## శ్రీకాకుళం కీర్తిని ఢిల్లీ వరకు తీసుకువెళ్లిన వ్యక్తి బొడ్డేపల్లి



కోటబొమ్మాళి, జూన్ 24, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా కీర్తిని ఢిల్లీ వరకు తీసుకు వెళ్లిన వ్యక్తి స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు అని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. బొడ్డేపల్లి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కోటబొమ్మాళి మండల కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ శత జయంతి ఉత్సవాలు జరిపి సంస్కారవంతమైన పని చేశారని ముందుగా నిర్వాహకులకు ఆయన అభినందించారు. ఈ శతజయంతి ఉత్సవాలకు కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ప్రతిపాదనలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు రాగా అందుకు ముఖ్యమంత్రి కూడా అంగీకరించి ప్రభుత్వమే కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. బొడ్డేపల్లితో తనకు కొద్దికాలం పని చేసిన అనుభవం ఉందని ఈసందర్భంగా ఆయన గుర్తు చేశారు. వంశధార ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించి జిల్లాకే ఆదర్శంగా నిలిచారన్నారు. రానున్న తరం వారు కూడా ఇలాంటి మహావ్యక్తులను ఆదర్శంగా తీసుకుని నైతిక విలువలు, మంచితనం చూసి నేర్చుకోవాలన్నారు. కాంగ్రెస్‌పాలనలో తాను మంత్రిగా ఉన్నప్పుడు నేరుగా నా వద్దకు వచ్చి నన్ను అభినందించిన గొప్ప వ్యక్తిత్వం గల మనిషి ఆయన అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హత గల ప్రతి వ్యక్తి లబ్ధి చేకూరుతుందన్నారు. పశు సంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ బొడ్డేపల్లి దూరదృష్టే వంశధార ప్రాజెక్టు అన్నారు. దివంగత రాజశేఖర్‌రెడ్డి హయాంలో మంత్రి ధర్మాన ప్రసాద రావు వంశధార 2వ దశ తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన కింజరాపు కుటుంబీకులు శాశ్వతంగా ఉండే ఏ అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు. రెండు పర్యాయాలు ఎంపీగా చేసిన వ్యక్తి ఎలాంటి అభివృద్ధి పని చేయలేదన్నారు. నరసన్నపేట శాసనసభ్యుడు, వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు, పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి, ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామా రావు, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, టెక్కలి జెడ్పీటీసీ సభ్యు రాలు దువ్వాడ వాణి, స్థానిక ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు నూకసత్యరాజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ కాళ్ల సంజీవరావు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

కోటబొమ్మాళి, జూన్ 24, ప్రభాతవార్త

కోటబొమ్మాళిలో వేంచేసియున్న శ్రీకొత్తమ్మతల్లి ఆలయంలో శనివారం జిల్లా అదనపు జడ్జి (ఫ్యామిలీ కోర్టు) శ్రీకాకుళం టి.భాస్కరరావు, జూనియర్ సివిల్ జడ్జి కోటబొమ్మాళి భరిణిలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఆలయ మర్యాదలతో మంగళవాయిద్యాలు, పురోహితుల మంత్రోచ్చరణల మధ్య అమ్మవారి గర్భగుడి వరకు తోడ్కొని వచ్చారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ కార్యక్రమాన్ని సజావుగా నడిపించారు.

## వాటర్ ట్యాంక్‌ల ద్వారా మంచినీటి పంపిణీ

కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త

కంచిలి మండలంలో నీటిఎద్దడి నెలకొనడంతో స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు మాదిన రామారావు, బంగారు కురయ్యకు స్థానికులు తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు విషయాన్ని తెలియజేసారు. ఎమ్మెల్యే నీటి ఎద్దడి గ్రామాలు రాగుపురం, కంచిలి, బల్యాపుట్టుగ కాలనీలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు నాయకులకు, ఎమ్మెల్యేలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసాల రమేష్‌రెడ్డి, వూనా రవికుమార్, పైల పురుషోత్తం పాల్గొన్నారు.

## బీపీ కాలనీ వాసులకు ఎంపీపీ నిధులతో మంచినీరు



కంచిలి, జూన్ 24, ప్రభాతవార్త

కంచిలి బల్యాపుట్టుగ కాలనీలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి నిధులతో గృహస్తులకు మంచినీరు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష : మంత్రి డా.సీదిరి



పలాస, జూన్ 24, ప్రభాతవార్త

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాలులో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తున్నాం. ప్రభుత్వపథకాలు, ప్రభుత్వ సేవలు అర్హులందరికీ అందాలి. వివిధ కారణాలతో మిగిలిన లబ్ధిదారులకు మంచి చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని, అర్హత ఉండి కూడా చిన్నచిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్లకు లబ్ధి చేకూరుస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అప్పలరాజుతో పాటు వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మున్సిపల్ వైస్‌చైర్మన్ బోర కృష్ణారావు, ఎఎంసీ చైర్మన్ పివిసతీష్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, వార్డు ప్రెసిడెంట్లు, ముఖ్యనాయకులు, గృహసారథులు, బూత్ కన్వీనర్లు, యూత్ కన్వీనర్లు, శక్తి కన్వీనర్లు, కార్యకర్తలు సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

పలాస, జూన్ 24, ప్రభాతవార్త

రమదారులు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాల ని రక్తపు మరకలతో కాదు అని రహదారి భద్ర తపై శనివారం పలాస మండలంలోని బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ మరియు లక్ష్మీపురం టోల్‌ప్లాజా వారు పాఠశాలలోని జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్, జాతీయ హరిత దళ క్లబ్‌లు ఆధ్వర్యంలో సడక్ సురక్ష-జీవన రక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రహదారి భద్రతపై తీసుకోవల్సిన జాగ్రత్తలు విద్యార్థులకు వివరించారు. ఇందులో భాగంగా హెల్మెట్, సీటబెల్ట్ ధరించడం, సిగ్నల్స్‌ని అనుసరించడం, జీబ్రా క్రాసింగ్‌లో నడవడం, ఎడమవైపు వెళ్లడం, మత్తు పదార్థాలు, పరిమిత వేగంతో వెళ్లడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడమే కాకుండా జంతువులు రోడ్ క్రాస్ చేస్తే వాటికి ఇబ్బంది ఉండదు. రహదారికి ఇరువైపులా మొక్కలు పెంచడం ద్వారా పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలి తప్ప ఎర్రని రక్తపు మరకలతో కాదు అని తెలిపారు. అనంతరం రమదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు ఆధ్వర్యంలో జరగ్గా టోల్‌ప్లాజా మేనేజర్లు అనీష్, కిరణ్‌కు మార్, మోహనరావు, జూనియర్ రెడ్‌క్రాస్ నోడల్ అధికారి, ఎన్‌జిసి క్లస్టర్ కోఆర్డినేటర్ కొయ్యల శ్రీని వాసరావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఎస్‌వి.రమణారావు, పద్మలోచనం, జనార్ధనరావు, ఈశ్వరరావు, మధుబాబు, పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోండి : అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్

పలాస, జూన్ 24, ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాలు రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే అందివ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు డిమాండ్ చేశారు. పలాసలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. విత్తనాలు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా చర్యలు తీసుకోవాలని బ్యాంకుల్లో రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. వర్షాలు సకాలంలో పడనప్పుడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులకు మళ్లీ విత్తనాలు ఇచ్చేందుకు గాను అగ్రికల్చర్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. చివరి భూముల వరకు నీరు అందేలా చూసేందుకు వంశధార కాలువ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## జీడిపిక్కల మద్ధతు ధరపై హామీ ఏమైంది?.. మంత్రి సీదిరికి ఎంపీ కింజరాపు సూటి ప్రశ్న

పలాస, జూన్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలను సిఎం జగన్ మోసం చేస్తుంటే పలాసలో మంత్రి అప్పలరాజు భయపెట్టాలని చూస్తున్నారని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. వారు భయపెడితే భయపడబోమని ఆయన వ్యాఖ్యానించారు. పలాస కాశీబుగ్గ పురపాలకసంఘ పరిధి ఐదో వార్డు తాళభద్రలో శుక్రవారం రాత్రి తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పోలీస్ పహారాలో సాగింది. ఎంపీ మాట్లాడుతూ తాళభద్రలో తెదేపా సమావేశం కోసం నాలుగు రోజుల ముందుగా ఏర్పాట్లు చేసుకుంటే మంత్రి అప్పలరాజుకు భయం పట్టుకుంది. మా పార్టీలో చేరికలు ఎలాగైనా ఆపాలని మేం సమావేశం పెట్టడం చూస్తుంటే అర్థమవుతుంది. గౌతు కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు. జీడిపిక్కల మద్ధతు ధరపై మంత్రి అప్పల రాజు మాట్లాడాలి. గౌతు శిరీష మాట్లాడుతూ మంత్రి అప్పలరాజు వారి అనుచరులు బెదిరించినా ఒక్కరూ భయపడకుండా తెదేపాలో చేరేందుకు ముందుకొచ్చారు. పార్టీలో చేరిన వారందరికీ నాయకులు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్.కామేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్జ బాబూరావు, నాయకులు గాలి కృష్ణారావు, పి.విఠల్, బి.నాగరాజు ఎస్.నవీన్, జి.వసంతస్వామి, జి.సూర్యనారాయణ, ఎల్.రుద్రయ్య, దుర్యోధన, ఎస్.మోహనరావు, తిరుమలరావు, సూర్యనారాయణ, శంకరరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

# ఆరెంజ్ ఆర్మీలోకి పృథ్వీషా



**న్యూఢిల్లీ:** ఈఏడాది ఐపిఎల్‌లో దారుణంగా విఫలం అయిన సన్‌రైజర్స్ వచ్చే ఐపిఎల్‌కోసం ఇప్పటి నుంచే ఫోకస్ పెంచింది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే విజయం సాధించిన ఆరెంజ్ ఆర్మీ టేబుల్‌లో చివరిస్థానిలో నిలిచింది. టీమ్ హెడ్‌కోచ్ బ్రియాన్ లారా తీరుపైనా యజమాని కావ్యమారన్ అసంతృప్తితో ఉన్నారు. జట్టుతోపాటు సపోర్టింగ్ సిబ్బందినికూడా మార్చేందుకు నిర్ణయించుకున్నారు. మినీవేలంకోసం ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధంచేస్తున్నారు. ప్రతిభ కలిగిన యువ ఆటగాళ్లను అన్వేషించేందుకు టాలెంట్ స్కౌట్స్ కూడా నియమించారు. శుభమన్‌గిల్‌తో పాటు పృథ్వీషాను ట్రేడింగ్ విండోద్వారా తీసుకొచ్చే ప్రయత్నాలుచేస్తున్నారు. ఇప్పటికే ఆఫ్రాంచైజీలతో చర్చలుకూడా జరిపారు. వారికోసం స్టార్ పేసర్లను కూడా వదులుకుంటామనే ఆఫర్ ఇచ్చారని టీమ్ మేనేజ్‌మెంట్‌ప్రతినిధులు చెపుతున్నారు. ఢిల్లీ కేపిటల్స్ వదులుకోవాలనిచూస్తున్న పృథ్వీషాను రాబట్టుకోవాలనిచూస్తోంది. మిని వేలంలో నైనా ఆతడిని తీసుకోవాలనిచూస్తోంది. టాప్‌ప్లేయర్లను తీసుకుని చేతులు కాల్చుకున్న సన్‌రైజర్స్ యువ ఆటగాళ్లను ఎంపికచేసేపనిలోపడింది.







# టీమిండియాకు లెఫ్ట్‌హ్యాండర్స్ ఎంతో అవసరం: రవిశాస్త్రి

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌లో టీమిండియా ఎలా ఉండాలనేదానిపై మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి తన అంచనాలు చెప్పాడు. టాప్‌సిక్స్‌లో కనీసం ఇద్దరు లెఫ్ట్‌హ్యాండర్లను చూడాలని ఉందన్నాడు. టీమిండియాలో సీనియర్లను రీప్లేస్ చేసేంత లెఫ్ట్‌హ్యాండ్ ట్యాలెంట్ మనవద్ద ఉందని, ఇప్పటినుంచే వారిలో కొందరని సానపెడితే ప్రపంచ కప్ సమయానికంతా మెరికలుగా మారతారన్నాడు. వన్డే వరల్డ్‌కప్‌లో భారత జట్టు బ్యాటింగ్ టాపార్డర్‌లోకనీసం ఇద్దరు లెఫ్ట్ బ్యాటర్లను చూడాలనుకుంటానన్న రవిశాస్త్రి ఈ ఇద్దరూ ఓపెనర్లే కానవసరంలేదన్నాడు. టాప్‌ఫోర్‌లో ఒకరు, టాప్ సిక్స్‌లో ఇద్దరు అయితే జట్టు సమతూకంగా మారుతుందన్నాడు. లెఫ్ట్ బ్యాటర్లలో యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, సాయిసుదర్శన్‌లకు మంచి ట్యాలెంట్ ఉందని, సీనియర్లను భర్తీచేసే సామర్థ్యం ఉందన్నాడు. నేహాల్ వధేరా, రికూసింగ్ వంటివారుకూడా లైన్‌లో ఉన్నారన్నాడు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వీరికి ఇప్పటినుంచే శిక్షణ ఇస్తే మెరికల్లా తయారవుతారన్నాడు. ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీలో ఈ సమతూకం ఫాలోకాకపోతే టీమిండియాకు చాలా నష్టం జరుగుతుందన్నాడు.

## టీమిండియా జట్టులోకి ట్యాక్సీవాలా కొడుకు!



**పాట్నా:** టీమిండియాకు వెస్టిండీస్ పర్యటనలో ఒక ట్యాక్సీవాలా కుమారుడు ఎంపికయ్యాడు. మహ్మద్‌షమీకి రెస్ట్ ఇచ్చిన సెలక్టర్లు ఆతనిస్థానంలో ముకేష్ కుమార్‌కు ఛాన్స్ ఇచ్చారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ముకేష్ ఎంతో కష్టపడి టీమిండియాలో స్థానం సాధించాడు. గత ఏడాది దక్షిణాఫ్రికాతో వన్డేల సిరీస్‌కు ఎంపికయినా తుది జట్టులో చోటు సాధించలేదు. తర్వాత ఐపిఎల్‌లోభారీ ధర పలికి ఆర్థికంగా బలపడిన ముకేష్ కుమార్ తన బౌలింగ్‌లో జోరు చూపిస్తూ వచ్చాడు. దేశవాళీ క్రికెట్‌లో బెంగాల్‌కు ఆడుతున్నా ముకేష్‌కుమార్ బీహార్‌లోని గోపాల్‌గంజ్‌కు చెందినవాడు. క్రికెట్‌పై ఆసక్తితో ఆర్మీ పరీక్షలకు వెళ్లినా ఉద్యోగం సాధించలేకపోవడంతో క్రికెట్‌పైనే ఎక్కువ ఫోకస్‌పెట్టాడు.

2008లో ప్రారంభం అయిన ముకేష్ క్రికెట్ జర్నీ పాట్నావేదికగా జరిగిన 25 ఓవర్ల టోర్నీలో ఏడు మ్యాచ్‌లు ఆడాడు. ముకేష్ 34 వికెట్లతో సత్తా చాటి బీహార్ అండర్19 టీమ్‌కు ఎంపికయ్యాడు. 2012లో డిగ్రీపూర్తిచేసిన ముకేష్‌కు క్రికెట్‌పై మక్కు ఉందని తెలిసిన తండ్రి ఆతడిని కోల్‌కత్తాకు పంపించాడు. కోల్‌కత్తాలో ట్యాక్సీనడుపుతు జీవనం కొనసాగించాడు. కోల్‌కత్తాకు వచ్చాక కాళీఘాట్‌క్లబ్‌లో ముకేష్‌చేరాడు. ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న తండ్రికి సాయంగా డివిజన్‌లీగ్‌క్రికెట్ ఆడుతూ రోజుకు 500 సంపాదించేవాడు. బెంగాల్‌క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ట్రయల్స్ ముఖేష్ టర్నింగ్‌పాయింట్‌గా నిలిచింది. ఐపిఎల్‌లో ఐదు కోట్ల భారీ ధర పలికాడు. ఢిల్లీకేపిటల్స్ తరపున మంచి ప్రదర్శన చూపించాడు. ఇపుడు వెస్టిండీస్ పర్యటనకు ఎంపికయ్యాడు. బిసిసిఐ మాజీ అద్యక్షుడు గంగూలీకి ఎంతో రుణపడి ఉంటానని ముకేష్ చెప్పాడు.



## విండీస్‌టూర్‌కు ఎంపికపై సైనీ ఆశ్చర్యం!

**ముంబయి:** కౌంటీ క్రికెట్‌లు ఆడుతున్న తనకు ఒక్కసారిగా విండీస్‌టూర్‌కు అవకాశం రావడంతో ఎంతో ఆశ్చర్యం కలిగిందని సీనియర్‌క్రికెటర్ నవదీప్‌సైనీ పేర్కొన్నాడు. ఉమేశ్ యాదవ్ స్థానంలో నవ్‌దీప్‌సైనీని ఎంపికచేసారు. 2021 నుంచి టెస్టులే ఆడని సైనీ వెస్టిండీస్ టూర్‌కు ఎంపికకావడం ఆతనికే ఆశ్చర్యం వేస్తోంది. కౌంటీ క్రికెట్‌కోసం యుకెకు వచ్చానని, ఎయిర్‌పోర్టునుంచి బయటకు వస్తుంటేనే వెస్టిండీస్‌టూర్‌కు ఎంపికయ్యానని తెలిసిందన్నాడు. విండీస్ పర్యటనకు రెండోసారి వెళుతున్నానని, మొదటిసారి నాకు ఆడే అవకాశం రాలేదని, పిచ్‌లు చాలా స్లోగా నెమ్మదిగా ఉండే విండీస్‌లో తప్పక రాణిస్తానని ధీమా వ్యక్తంచేసాడు. కౌంటీల్లో వర్సెస్టర్‌షైర్ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడేందుకు సైనీ ఒప్పందం చేసుకున్నాడు. ఆదివారం డెర్బీషైర్‌తో మ్యాచ్ ఆడిన తర్వాత సైనీ విండీస్‌కు బయలుదేరే ఛాన్స్ ఉంది.

## స్వగ్రామంలో నటరాజన్ సొంత క్రికెట్ స్టేడియం



**చెన్నై:** టీమిండియాపేసర్ సన్‌రైజర్స్ జట్టు యార్కర్ల కింగ్ టి నటరాజన్ తన స్వగ్రామంలో సొంతంగా క్రికెట్ స్టేడియం నిర్మించాడు. తన లాంటి పేద క్రికెటర్లకోసం మైదానం నిర్మించి ఉచితంగా కోచింగ్ ఇస్తానని ఐపిఎల్‌లోకి వచ్చిన కొత్తలో చెప్పిన నటరాజన్ అన్నమాట నిలబెట్టుకున్నాడు. తమిళనాడు సేలంజిల్లాలోని తన స్వగ్రామం చిన్నప్పంపట్టిలో క్రికెట్‌స్టేడియం ప్రారంభించాడు. అంతర్జాతీయ స్థాయిలోనిర్మించిన స్టేడియంను టీమిండియా వెటరన్ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్ ప్రారంభించాడు.

తమిళనాడుక్రికెట్ అసోసియేషన్ పెద్దలతో పాటు తమిళనాడు క్రికెటర్లు అభిమానులు హాజారయ్యారు. దినేశ్ కార్తీక్‌తోపాటు నటరాజన్ తల్లితండ్రులు రిబ్బన్‌కట్‌చేసి ఈస్టేడియం ప్రారంభించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఫ్రాంచైజీ నటరాజన్‌కృషిని ప్రశంసించింది. బ్యాటింగ్‌కోచ్ హేమాంగ్ బదోని కూడా స్టేడియం సందర్శించాడు. ఐపిఎల్‌లో భారీ ధరపలికిన నటరాజన్ సొంత గ్రామంలో స్టేడియం నిర్మిస్తానని చెప్పాడు. మైదానంకోసం భూమిని కొనుగోలుచేసి నిర్మించాడు.

2019-20లో ఆస్ట్రేలియా పర్యటనకు నెట్ బాలర్‌గా వెళ్లిన నటరాజన్ అనూహ్య పరిస్థితుల్లో జట్టులోకి వచ్చి మూడు ఫార్మాట్లలో అరంగేట్రం చేసాడు. ఆ తర్వాత మోకాలి గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. ఐపిఎల్ 2023లోనూ రాణించలేకపోయాడు.

---

# వాణిజ్యం


## అమెరికాను దాటేస్తున్న భారత్ ఆర్థిక వ్యవస్థ!

**న్యూఢిల్లీ, జూన్ 24:** భారత్ ఆర్థికవ్యవస్థ 2025 నాటికి ప్రపంచ దేశాలతో పోలిస్తే మూడో స్థానానికి చేరుకుంటుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. అలాగే ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగి 2075 నాటికి భారత్ అమెరికాను కూడా దాటి ప్రపంచవ్యాప్తంగా రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని 'ది పాత్ టు 2075 కేపిటల్ మార్కెట్ సైజ్ అండ్ ఆపర్చునిటీ' అనే పేరుతో గోల్డ్‌మన్ శాక్స్ ఇటీవల విడుదల చేసిన ఒక నివేదికలో పేర్కొంది. ప్రస్తుతం ప్రపంచంలో టాప్ 10 ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న దేశాల స్థానాల్లో రాబోయే సంవత్సరాల్లో మార్పులు రానున్నాయి. 2050 నాటికి ప్రపంచంలో ఐదు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలుగా చైనా, యుఎస్, ఇండియా ఇండోనేషియా, జర్మనీ అవుతాయని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. నివేదిక ప్రకారం 2035 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అమెరికాను చైనా అధిగమిస్తుంది. అలాగే 2075 నాటికి చైనా, ఇండియా, యుఎస్ మూడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా మిగిలిపోయే అవకాశం ఉందని నివేదిక అంచనా వేసింది. గ్లోబల్ ఈక్విటీ మార్కెట్ కేపిటలైజేషన్‌లో, ఎమర్జింగ్ మార్కెట్‌ల వాటా ప్రస్తుతం ఉన్న 27 శాతం నుంచి 2030లో 35శాతానికి, 2050లో 47శాతానికి, 2075లో 55శాతానికి పెరుగుతుందని చీఫ్ ఎకనామిస్ట్, హెడ్ జాన్ హాట్జియస్ అన్నారు.




## ఇన్ఫోసిస్ ఉచిత ఎఐ శిక్షణ

**ముంబై, జూన్ 24:** భారత ఐటి దిగ్గజాల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ భవిష్యత్ జాబ్ మార్కెట్ అవసరాలకు కావాల్సిన స్కిల్స్ అందించే పనిలో ఉంది. టెక్నాలజీ వినియోగంలో మార్పులను అందిపుచ్చుకోవాలనుకునే వారికి ఉచిత శిక్షణను అందిస్తోంది. తమను తాము అప్ స్కిల్లింగ్ చేసుకోవాలనుకునే వారికి ఇన్ఫిస్స్ స్ప్రింగ్‌బోర్డ్ ద్వారా ఉచితంగా ఎఐ కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనికింద వివిధ రకాల ఎఐ కోర్సులను అందిస్తోంది. డీప్ లెర్నింగ్, న్యాచురల్ లాంగ్వేజ్ ప్రోగ్రామింగ్, జనరేటివ్ ఎఐ ఉన్నాయి. అలాగే పైథాన్, డేటా సైన్స్, డేటా ఎనాలసిస్, ప్రాబబిలిటీ లాంటి మరిన్ని కోర్సులను అందుబాటులో ఉంచింది. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ అనేది ఏ పరికరంలోనైనా యాక్సెస్ చేయగల డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్. దీనిని ఆరవ తరగతి నుంచి ఏ వయస్సు వారైనా ఉపయోగించుకోవచ్చు. ఇప్పటి వరకు 55 లక్షలకుపైగా వినియోగదారులను ఇది కలిగి ఉంది. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ ప్రపంచ విద్య, కెరీర్ అభివృద్ధిపై ప్రభావం చూపాలని లక్ష్యంగా పెట్టుకుంది. సమీప భవిష్యత్తులో జనరేటివ్ ఎఐ మరిన్ని అవకాశాలను సృష్టిస్తుందని సిఇఒ సలీల్ పరేఖ్ తెలిపారు. 2015లో ఏఐ పాపులర్ కానప్పుడే ఇన్ఫోసిస్ ఎలాన్ మస్క్, అమెజాన్‌లతో కలిసి ఓపెన్‌ఎఐకి ఒక బిలియన్ డాలర్లను విరాళం అందించింది. ప్రస్తుతం చాట్‌జిపిటి ఎలాంటి మార్పులను తీసుకొచ్చిందో మనందరం చూస్తూనే ఉన్నాం. కోడింగ్ మరింత ఆటోమేటిక్‌గా మారడంతో కంపెనీ తన దృష్టిని కోడింగ్ నుంచి అల్గారిథమ్‌లకు మారుస్తోంది. ఇదే క్రమంలో ఇందుకు అనుగుణగా ఉద్యోగుల మ్యాథమెటికల్ ఎబిలిటీస్ మెరుగుపరచడం, సంక్లిష్ట క్వాంట్ నమూనాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇది టెక్కీలకు ఎంతగానో ఉపయోగపడనుందని ఐటి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




## బైజూస్ సంక్షోభంపై రంగంలోకి కేంద్రం!

**ముంబై, జూన్ 24:** విదేశీ డైరెక్టర్లు ముగ్గురు బైజూస్ కంపెనీ బోర్డు నుంచి రాజీనామాలు చేయడం పెద్ద ప్రమాదాన్ని సూచిస్తోంది. అయితే ఈ రాజీనామాల తర్వాత ప్రభుత్వం రంగంలోకి దిగడంతో అందరి చూపు ఎడ్‌టెక్ స్టార్టప్‌పై పడింది. బైజూస్‌లో ఇప్పుడు సిఇఒ వ్యవస్థాపకుడు బైజు రవీంద్రన్, అతని భార్య దివ్య గోకుల్‌నాథ్, సోదరుడు రిజు రవీంద్రన్ మాత్రమే డైరెక్టర్ల బోర్డులో ఉన్నారు. అయితే రాజీనామా చేసిన బోర్డు సభ్యు లను వాటిని వెనక్కి తీసుకునేలా చేసేందుకు కంపెనీ చర్చలు కూడా జరుపుతోందని వెల్లడైంది. అలాగే ఆడిటింగ్ సంస్థ కూడా రాజీనామా చేయడంతో పరిస్థితులు చేజారుతున్నట్లు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బైజూస్ నిర్వహణలో అనేక పెద్ద రాజీనామాలు రావడంతో, తాజాగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కంపెనీ కార్పొరేట్ పాలనలో లోపాల గురించి తెలుసుకునేందుకు విచారణకు ఆదేశించినట్లు ఒక నివేదిక తెలిపింది. అలాగే ప్రభుత్వంవైపు నుంచి దర్యాప్తు గురించి అధికారికంగా ఎలాంటి విషయాలు ప్రస్తుతానికి బయటకు రాలేదు. అయితే కంపెనీ మాత్రం రాజీనామాలు చేసిన వారిని పునఃపరిశీలించమని ఒప్పించే ప్రయత్నంలో నిమగ్నమై ఉంది. బైజూస్ కంపెనీ అకౌంట్లను, ఆర్థిక వ్యవహారాలను ఆడిట్ చేసేందుకు 2025 వరకు ఎంచుకున్న డెలాయిట్ హాస్కిన్స్ అండ్ సెల్స్, ఆర్థిక నివేదికల్లో జాప్యం కారణంగా తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. బైజూస్ ప్రమోటర్ కంపెనీ అయిన థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డుకు రాసిన లేఖలో డెలాయిట్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌ల స్వీకరణలో జాప్యం కారణంగా ఆడిట్‌ను చేపట్టలేకపోయామని, దీని ఫలితంగా సకాలంలో ఆడిటింగ్ పూర్తి చేయడంలో విఫలమైనట్లు పేర్కొంది.

BYJU'S The Learning App

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, జూన్ 24:** వారం ప్రారంభం నుంచి క్రమంగా తగ్గుతూ వస్తున్న పసిడి ధరలు తిరిగి మళ్లీ పరుగులు తీస్తున్నాయి. రానున్న స్వల్పకాలంలో 3-4శాతం మేర తగ్గే అవకాశం ఉందని విక్రయదారులు అంచనా వేస్తున్నారు. శనివారం 22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములకు రూ.150 మేర పెరిగి రూ.54,250కి చేరుకుంది. ఇదే క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో రేట్లను పరిశీలిస్తే, చెన్నైలో 22 క్యారెట్లు రూ.54,550, రూ.54,400, ముంబైలో రూ.54,250, కోల్‌కతాలో రూ.54,250, బెంగళూరులో రూ.54,250, కేరళలో రూ.54,250, వడోదలో రూ.54,300, జైపూర్‌లో రూ.54,400, కోయం బత్తూరులో రూ.54,550, లక్నోలో రూ.54,400, నాగపూర్‌లో రూ.54,250, పుణెలో రూ.54,300, నాసిక్‌లో రూ.54,280గా కొనసాగుతున్నాయి.

ఇదే క్రమంలో 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.160 మేర పెరిగింది. ఇదే క్రమంలో చెన్నైలో రూ.59,510గా ఉండగా, ఢిల్లీలో రూ.59,300, ముంబైలో రూ.59,180, కోల్‌కతాలో రూ.59,180, బెంగళూరులో రూ.59,180, కేరళలో రూ.59,180, వడోదరలో రూ.59,230, జైపూర్‌లో రూ.59,330, కోయంబత్తూరులో రూ.59,510, లక్నోలో రూ.59,330, నాగపూర్‌లో రూ.59,180, పుణెలో రూ.59,230, నాసిక్‌లో రూ.59,210గా కొనసాగుతున్నాయి. హైదరాబాద్ లో 22 క్యారెట్లు రూ.54,250గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,180గా ఉన్నాయి. విజయవాడలో 22క్యారెట్లు రూ.54,250, అలాగే 24 క్యారెట్లు రూ.59,180గా ఉంది.



## హెచ్‌డిఎఫ్‌సి-ఆపిల్ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు!

**న్యూఢిల్లీ, జూన్ 24:** ఐఫోన్ తయారీ సంస్థ ఆపిల్ భారత్‌లోకో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును విడుదల చేయాలని భావిస్తోంది. అందుకోసం దేశీయ బ్యాంకులు, నియంత్రణా సంస్థలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. 'ఆపిల్ కార్డ్' పేరుతో తీసుకురానున్న కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును తీసుకొచ్చేందుకు దేశంలోని అతి పెద్ద ప్రైవేట్ రంగ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో కంపెనీ భాగస్వామ్యం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఇఒ శశిధర్ జగదీశన్‌తో భేటీఅయ్యారు. ఆ సమయంలోనే దీనిపై చర్చించినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో ఇప్పటికే మాస్టర్ కార్డు, గోల్డ్‌మన్ శాక్స్‌లతో కలిసి విడుదల చేసిన ఆపిల్ కార్డు యూజర్ల నుంచి లేట్ ఫీజు వంటి ఎలాంటి ఛార్జీలను వసూలు చేయడంలేదు. కానీ బకాయిలచెల్లింపులకు సంబంధించి యూజర్ల నుంచి వడ్డీ వసూలు చేస్తోంది. అయితే భారత్‌లో తీసుకురాబోయే కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డు గురించి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు గానీ, ఆపిల్ సంస్థ గానీ అధికారికంగా స్పందించాల్సి ఉంది. ఒకవేళ తెస్తే అమెరికాలోఉన్న తరహా నిబంధనలు ఉంటాయా లేదా అనేది తెలియాల్సి ఉంది. అలాగే దేశంలో ఆపిల్ పే సేవలందించేందుకు ఎన్‌పిసిఐతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## బిజోటిక్ ఐపిఒ డీలా

**ముంబై, జూన్ 24:** మార్కెట్ల ట్రేడింగ్ చివరి రోజున మార్కెట్లో లిస్టయింది బిజోటిక్ కమర్షియల్ ఐపిఒ. అయితే ఇది ఇన్వెస్టర్ల అంచనాలను తారుమారు చేసి నిరాశకు గురిచేసింది. ఏదో నాలుగు రూపాయలు వస్తాయనుకుంటే మొదటి రోజునే లోయర్ సర్క్యూట్ కొట్టింది. శుక్రవారం మార్కెట్లోకి అడుగుపెట్టిన బిజోటిక్ కమర్షియల్ లిమి టెడ్ మ్యూట్ లిస్టింగ్ ఇన్వెస్టర్ల మూడ్ చెడగొట్టింది. దీంతో అనేక మంది తొలిరోజే షేర్లను విక్రయించడం ప్రారంభించారు. ఆ తర్వాత కంపెనీ షేర్లు తొలిరోజే లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. ఈ కంపెనీ బిఎస్‌ఇలో రూ.180 ధరకు లిస్టింగ్ చేయబడింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.